RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

బుధవారం 03.04.2024 | సంపుటి : 10 సంచిక : 264 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

రైతులు ఆత్మహత్య చేసుకున్నారా?

వివరాలు ఇవ్వండి.. నష్టపరిహారం అందిస్తాం

కేసీఆర్ పాలంబాట పట్టడం సంతోషకరం • సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలు

- ఆయనకు కరువు ఎప్పుడు వస్తుందో తెలియదా?
- వేల పుస్తకాలు చదివినా తెలియకపోవడం ఆశ్చర్యమే
- పదేళ్ల తరవాత రైతులు గుర్తుకు వచ్చారా !
- పదేళ్ల కెసిఆర్ పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగింది
- ఫ్రస్టేషన్‌లో ఏమి మాట్లాడుతున్నాడో ఆయనకే తెలియడం లేదు
- తుక్కుగూడ సభలో జాతీయ మేనిఫెస్టో విడుదల
- ఏర్పాట్లను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రంగారెడ్డి(జనంసాక్షి): వేలాది పుస్తకాలు చదివిన పెద్దమనిషి కెసిఆర్‌కు కరువు ఎలా వస్తుందో పుస్తకాల్లో చదవలేదా అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అయితే కరువు పేరుతో రైతుల వద్దకు వెళ్లడం ఆహ్వానించదగ్గ విషయమని అన్నారు. పదేళ్ల తరువాత కేసీఆర్‌కు రైతులు గుర్తుకు వచ్చారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ కరువు తెచ్చిందని అంటున్నారని, కరువు ఎలా వస్తుందో తెలియదా అని అన్నారు. అధికారం కోల్పోయిన ఫ్రస్టేషన్ లో కేసీఆర్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ పరిస్థితి చూసి సానుభూతి తెలియజేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ తెచ్చిన కరువు అని కేసీఆర్ అంటున్నారని .. వర్షాలు ఎప్పుడు పడ్డాయో చెప్పాలన్నారు. వేల పుస్తకాలు చదివిన కేసీఆర్‌కు కరువు ఎప్పుడు వస్తుందో తెలియదా అని సీఎం ప్రశ్నించారు. తుక్కుగూడలో ఈనెల 6వ తేదీన ఏఐసీసీ భారీ బహిరంగ సభకు ప్లాన్ చేసిందని.. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ హాజరుకానున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మంగళవారం తుక్కుగూడ సభా ప్రాంగణాన్ని సీఎం

మిగతా 2లో..

కాలేజీలు,వర్సిటీల్లో విద్యార్థి సంఘాల ఎన్నికలు జరపాలి

అ వినీతి, బంధుప్రీతి, వారసత్వం, కుల మత జాఢ్యాలు పట్టిపీడిస్తున్న తరుణంలో రాజకీయాల్లో నిస్వార్థ నాయకులు కరువయ్యారు. ప్రజల తరపున ప్రశ్నించే గొంతుకలు మూగబోయి ఆర్థిక, సామాజిక, రాజకీయ అసమానతలు తాండవిస్తున్నా యి. ఈ పరిస్థితుల్లో యువ రక్తాన్ని రాజకీయాల్లోకి అనుమతించాలనే అభిప్రాయాలు బలపడుతున్న దరిమిలా అన్ని కాలేజీలు, యూనివర్సిటీల్లో విద్యార్థి సంఘాల ఎన్నికలు జరపాల్సిన అవసరమేర్పడుతోంది. రాజకీయాల్లో కొత్త తరం నాయకత్వం వస్తే తప్ప స్వచ్ఛత కనిపించదని, నూతన నేతలతోనే ప్రజా వ్యతిరేకత విధానాలపై పోరాట పటిమ పెరుగుతుందని ఎన్నో ఉదంతాలు గుర్తుచేస్తున్నాయి. ఇప్పటివరకు దేశ రాజకీయాల్లో అత్యుతన్న పదవులు అనుభవించిన ఎంతోమంది నేతలూ విద్యార్థి సంఘాల నుంచి ఎదిగినవారే కావడం విశేషం.

సుందరయ్య, పీవీ, వెంకయ్య, ఏచూరి, రేవంత్‌రెడ్డి కూడా విద్యార్థి నేతలే..

యువ రక్తంతోనే రాజకీయాలకు స్వచ్ఛత

- నూతన నాయకత్వం లేని పార్టీల్లో రాజకీయ క్షీణత
- కేంద్రవర్సిటీల్లో ఉన్నట్టే రాష్ట్ర విద్యాలయాల్లో ఎలక్షన్స్ ఉండాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ఆ దిశగా చర్యలు చేపట్టాలి

హైదరాబాద్,ఏప్రిల్2(జనంసాక్షి) : అత్యధిక యువ సంపత్తి కలిగిన భారత్‌లో నానాటికీ విద్యార్థి నాయకత్వం తగ్గిపోతోంది. వారసత్వం మినహా విద్యార్థి దశ నుంచి ఎదుగుతున్నవారు వేళ్లమీద కూడా లెక్కబెట్టలేనంతగా మారింది. సామాజిక చైతన్యం, స్పృహ కొరవడటం దీనికో కారణం కాగా, విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించకపోవడం ప్రధాన ప్రతిబంధకంగా స్పష్టమవుతోంది. మూడున్నర దశాబ్దాల క్రితం జరిగిన కొన్ని ఘటన దృష్ట్యా పలు రాష్ట్రాలు సహా ఆనాటి ఆంధ్రప్రదేశ్‌లో కూడా విద్యార్థి సంఘాల ఎన్నికలు నిషేధించారు. నాటి ఎన్టీ రామారావు సర్కారు తమ విద్యార్థి సంఘాన్ని రద్దు చేసి విద్యాలయాల్లో ఎన్నికలు నిర్వహించకుండా ఆదేశాలు జారీచేశారు. అప్పటి

నుంచి విద్యార్థి సంఘాల ఎన్నికలకు బ్రేక్ పడటం రాజకీయాల్లో కొత్త నాయకత్వానికి విఘాతంగా మారింది. పలు సందర్భాల్లో సుప్రీం కోర్టు న్యాయమూర్తులు, రాజకీయ అగ్రనేతలు విద్యార్థి నాయకత్వంతోనే దృఢమైన భారత్ నిర్మితమవుతుందని ఉద్ఘాటించినా దానికి సంబంధించిన కార్యచరణ మాత్రం ముందుకు సాగకపోవడం శోచనీయం. దీని పర్యవసానం జవాబుదారీతనం మృగతృష్ణలా మారి పాలకుల వైఫల్యాలను ఎండగట్టే స్వరాలు లేకుండా పోతున్నాయి.

విద్యార్థి దశ నుంచి విజేతలెందరో..

ఒకవైపు విద్యాభ్యాసం కొనసాగిస్తూ సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలపై పోరాటం చేసేది విద్యార్థి ఒక్కడే. ఉరకలు వేసే ఉత్సాహంతో సమాజ సేవ కోసం కదంతొక్కి నిలబడేది విద్యార్థి నాయకత్వమే. ఈ దశ నుంచి అనేకమంది దేశ నిర్మాణంలో కీలక భూమిక పోషించారు. అత్యున్నత పదవులు అధిరోహించి ప్రజలకు సేవలందించారు. అలహాబాద్ వర్సిటీ నుంచి మాజీ రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ, మాజీ ప్రధాన మంత్రులు చంద్రశేఖర్, వీపీ సింగ్ వచ్చారు.

మిగతా 2లో..

త్వరలో మమ్మల్నీ అరెస్టు చేస్తారు

ఢిల్లీ మంత్రి ఆతిశీ సంచలన వ్యాఖ్యలు

తిహాడ్ జైల్లో నీరసించిన కేజ్రీవాల్

పడిపోయిన షుగర్ లెవల్స్

న్యూఢిల్లీ(జనంసాక్షి): కొద్దిరోజుల్లో మరికొందరు ఆప్ నేతలు అరెస్టు కావొచ్చని ఢిల్లీ మంత్రి ఆతిశీ వెల్లడించారు. ఆ పేర్లను కూడా ఆమె బయటపెట్టారు. త్వరలో మేం నలుగురం జైలుకు.. ఆతిశీ సంచలన వ్యాఖ్యలు లోక్‌సభ ఎన్నికలకు ముందు మరో నలుగురు ఆప్ నేతలు అరెస్టవుతారని ఢిల్లీ మంత్రి ఆతి శీ ఆరోపించారు. వారిలో తాను

మిగతా 2లో..

హార్డ్‌డిస్క్‌లు ధ్వంసం చేసి

మూసీలో పడేశారు

ఫోన్‌ట్యాపింగ్ కేసులో వెలుగులోకి పలు కీలక విషయాలు

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రవ్యాప్తంగా ఫోన్ ట్యాపింగ్ కేసు సంచలనంగా మారితోంది. నిందితుల రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు బయటపడుతున్నాయి. హార్డ్‌డిస్క్‌లను ధ్వంసం చేసి మూసీ నదిలో పడేసినట్లు పోలీసులు వెల్లడించా రు. అలాగే రాధాకిషన్‌రావు కస్టడీ పిటిషన్‌పై బుధవారం నాంపల్లి కోర్టు తీర్పును వెలువరించనుంది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు రోజుకో కొత్త మలుపు తిరుగుతోంది. ప్రధాన నిందితుడు ప్రణీత్‌రావును విచారిస్తున్న పోలీసులకు కీలక వివరాలు లభ్యమయ్యాయి. హార్డ్‌డిస్క్‌లను డిసెంబరు 4న మూసీలో పడేసినట్లు ప్రణీత్‌రావు వెల్లడించారు. అలాగే భుజంగరావు, తిరుపతన్న రిమాండ్ నివేదికలో నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. ఇంకా రిమాండ్ రిపోర్టులో అనేక విషయాలను పోలీసులు పొందుపరి చారు. డిసెంబరు 4వ తేదీన మూసీ నదిలో హార్డ్ డిస్కులను పడేసినట్లు ప్రణీత్ రావు ఇచ్చిన సమాచారంతో నాగోలు వద్ద మూసీలో హార్డ్ డిస్క్ శకలాలను పోలీసులు సేకరించారు. మూసీ వద్ద 5 హార్డ్ డిస్క్ కేసులు, 9 హార్డ్‌డిస్క్‌ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే మూసీలోనే 6 మెటల్ హార్డ్ డిస్క్ ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

మిగతా 2లో..

ఆధునిక వైద్యంపై తప్పుడు ప్రచారం చేయడం

మాది తప్పే

సుప్రీం కోర్టుకు రాందేవ్‌బాబా బేషరతు క్షమాపణలు

దిల్లీ(జనంసాక్షి): తప్పుదోవ పట్టించే ప్రకటనల కేసు విచారణలో భాగంగా యోగా గురువు రామ్‌దేవ్ బాబా పతంజలి ఆయుర్వేద సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆచార్య బాలక్రిష్ణ మంగళవారం సుప్రీంకోర్టు ఎదుట హాజరయ్యారు. తమ ఆదేశాలను పాటించడంలో విఫలమైనందుకు తీవ్ర అసహనం వ్యక్తం చేసిన కోర్టు.. చర్యలకు సిద్ధంగా ఉండాలని వారిని హెచ్చరించింది. అలాగే క్షమాపణలు తెలియజేస్తూ గత నెల పతంజలి సంస్థ దాఖలు చేసిన అఫిడవిట్‌పై స్పందిస్తూ.. "మీ క్షమాపణల పట్ల మేం సంతృప్తి చెందలేదు" అని వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా రామ్‌దేవ్ బాబా కోర్టుకు బేషరతుగా క్షమాపణలు చెప్పారు. అయితే, అఫిడవిట్‌లో వీరు ఇచ్చిన వివరణపై అసంతృప్తి వ్యక్తం చేసిన కోర్టు.. వారం రోజుల్లోగా మళ్లీ కొత్త అఫిడవిట్లు దాఖలు చేయాలని సూచించింది. ఏప్రిల్ 10న మరోసారి న్యాయస్థానం ఎదుట వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను వాయిదా వేసింది. ఆధునిక వైద్యవిధానాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ పతంజలి ఆయుర్వేద సంస్థపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం గతేడాది నవంబర్‌లో ఆ సంస్థను మందలించింది. తమ ఉత్పత్తులు వివిధ రకాల వ్యాధులను నయం చేస్తాయంటూ 'అసత్య', 'తప్పుదోవ' పట్టించే ప్రకటనలు ఇవ్వొద్దని తేల్చిచెప్పింది. లేదంటే కోర్టు తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుందని హెచ్చరించింది.

మిగతా 2లో..

రుణమాఫీ హామీ ఏమైంది?

రైతుదీక్షలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎంపీ బండి సంజయ్

కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి): కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ఓట్లేసిన రైతులను నట్టేట ముంచారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ విమర్శించారు. కరీంనగర్ లో ఆయన రైతు దీక్ష చేపట్టారు. వంద రోజుల్లో రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు ఎకరాకు రూ.15 వేలు ఇస్తానన్న హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు అమలు చేయలేదని, పంట నష్టపోయిన రైతులకు పరిహారంలో జాప్యమెందుకని నిలదీశారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ఎండగట్టడంతో రైతులకు భరోసా ఇచ్చేందుకే

'రైతు దీక్ష' చేపట్టినట్లు చెప్పారు. కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో రైతులతో కలిసి బండి సంజయ్ 'రైతుదీక్ష'

మిగతా 9లో..

కరువుపై గల్లీలో కాదు.. దమ్ముంటే

ఢిల్లీలో ధర్నా చెయ్..

బండికి పొన్నం సవాల్ • మోడీని అడిగితే పరిహారం దక్కుతుందని వ్యాఖ్య

హుస్నాబాద్(జనంసాక్షి): రాష్ట్రంలో కరువు వచ్చిందని, వర్షాలు లేవని రైతులను ఆదుకోవాలని కేసీఆర్, బండి సంజయ్ లు ఇక్కడ దీక్ష చేసే బదులు మోదీ దగ్గర దీక్ష చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో మార్నింగ్ వాక్ నిర్వహించారు. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా ఆయన ఫోటోకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రైతుల సమస్య మీద దీక్ష చేస్తున్న బండిపై ఆయన

మిగతా 2లో..

ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

ఎదురుకాల్పుల్లో 8 మంది మావోయిస్టుల మృతి

రాయ్‌పుర్(జనంసాక్షి): లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భీకర ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. బీజాపుర్ జిల్లాలోని దండకారణ్యంలో భద్రతా సిబ్బంది, మావోయిస్టుల మధ్య మంగళవారం ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఎనిమిది మంది మావోయిస్టులను మట్టుబెట్టినట్లు భద్రతా దళాలు వెల్లడించాయి. బీజాపుర్ జిల్లా లెంద్రా గ్రామానికి సమీపంలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు దాగి ఉన్నట్లు సమాచారం రావడంతో యాంటీ-నక్సల్స్ ఆపరేషన్ చేపట్టారు. డీఆర్‌జీ, స్పెషల్ టాస్క్ ఫోర్స్, సీఆర్పీఎఫ్, కోబ్రా కమాండ్ యూనిట్ బలగాలు ఇందులో పాల్గొన్నాయి. అటవీ ప్రాంతంలో భద్రతా సిబ్బంది

మిగతా 2లో..

మళ్లీ గెలిపించండి

అవినీతిని అంతమొందిస్తాం: మోదీ

న్యూఢిల్లీ(జనంసాక్షి): కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టాక అవినీతిపై మరింత కఠినంగా వ్యవహరించనున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. పేదలు, మధ్యతరగతి వర్గాల హక్కులను అవినీతి హరిస్తోందన్నారు. ఉత్తరాఖండ్, రాజస్థాన్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీల్లో పాల్గొన్న ప్రధాని మోదీ, కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పదేళ్లు అధికారానికి దూరమై నిరాశతో ఉన్న హస్తం పార్టీ, దేశ విభజనకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. అవినీతి పరులు తోటి అవినీతిపరులను రక్షించేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు.: లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో రాజకీయ పార్టీల నేతల మాటలు మంటలు రేపుతున్నాయి. అధికార ఎన్?డీఏ ప్రభుత్వంపై విపక్ష ఇండియా కూటమి నేతలు చేస్తున్న ఆరోపణలను ప్రధాని మోదీ దీటుగా తిప్పికొట్టారు.

మిగతా 2లో..

రాజకీయాలకు సిద్ధరామయ్య

గుడ్ బై

వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని కర్ణాటక సీఎం ప్రకటన

వార్త 2లో

రైతాంగ సమస్యలపై కలెక్టర్లకు భారాస వినతిపత్రం

- నీరందక ఎండుతున్న పంటలు
- ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం ఇవ్వాలని వినతి

జోగులాంబా గద్వాల(జనంసాక్షి): జిల్లాలో అనేక గ్రామాల్లో పంటలకు నీరందక ఎండిపోతున్నాయని వారిని ఆదుకోవాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి , ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. చేతికొచ్చే దశలో పంటలు నష్టపోవడం రైతాంగానికి ఆందోళన కలిగిస్తున్నదని ఎమ్మెల్యేలు

మిగతా 2లో..

మళ్లీ చిక్కుల్లో

మహువా

మొయిత్రాపై మనీలాండరింగ్ కేసు నమోదు చేసిన ఈడీ

వార్త 2లో

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
03.04.2024

కాంటాక్ట్ కార్మికుల సమస్యలపై జనక్ ప్రసాద్‌తో సమావేశం

(ప్రత్యేక ప్రతినిధి, జనంసాక్షి): శ్రీరాంపూర్ ఏరియా కాంట్రాక్టు కార్మికుల సమావేశం సోమవారం ఐ ఎన్ టి యు సి ,సింగరేణి కాంట్రాక్టు ఎంప్లాయ్స్ యూనియన్ ఇంచార్జి పేరం రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఐ ఎన్ టి యుసి సెక్రెటరీ జనరల్ కనీస వేజెస్ కార్పొరేషన్ బోర్డ్ చైర్మన్ బి జనక్ ప్రసాద్ హాజరుకావడం జరిగింది ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ నేడు కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల గూర్చి దశలవారీగా పోరాటాలు చేస్తున్నప్పటికీ కూడా అప్పుడున్న బిఆర్ ఎస్ ప్రభుత్వం కానీ కాంట్రాక్టర్లు గాని పట్టించుకున్న పాపాన పోలేదని గత ప్రభుత్వం అనేక ప్రగల్భాలు పలికి కాంటాక్ట్ కార్మికులు అనే పదం లేకుండా చేస్తా అని ఎన్నో మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన తర్వాత పది సంవత్సరాల కాలంలో కాంటాక్ట్ కార్మికుల ఉసెత్తని ఊసరవెల్లి టిఆర్ఎస్ ప్రభుత్వం మా జీవితాలతో చెలగాటం ఆడుకుందని మినిమం వేజెస్ కార్పొరేషన్ బోర్డు చైర్మన్ బి జనక్ ప్రసాద్ వద్ద వారి ఆవేదనను వెళ్లబుచ్చుకున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భరోసా వచ్చిందని మిమ్మల్ని మినిమం వేజెస్ కార్పొరేషన్ బోర్డు చైర్మన్ గా నియమించిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం పైన పూర్తిగా నమ్మకం కలిగిందని కాబట్టే మా యొక్క సమస్యలను మీ ముందు మెమోరాండం ద్వారా విన్నవించుకుంటున్నాము మా యొక్క సమస్యలను పరిష్కరించి మాకు న్యాయం చేయగలరని వారు ఈ సందర్భంగా కోరడమైనది. ముఖ్య అతిథిగా హాజరైన బి జనక్ ప్రసాద్ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులు సంఘాల నాయకులు ఇచ్చిన వినతి పత్రాలలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని భవిష్యత్ లో కాంట్రాక్టు కార్మికులకు విద్య వైద్యం క్వాటర్స్ సింగరేణి యాజమాన్యం అందించే విధంగా చర్యలు చేపడతామని అందుకు ప్రభుత్వ పెద్దలతోటి సింగరేణి యాజమాన్యంతో చర్చిస్తున్నాము అని కాంటాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచే విధంగా చర్యలు చేపడతానని కాంటాక్ట్ కార్మికులకు ఈ సందర్భంగా వారు హామీ ఇవ్వడం జరిగింది అనంతరంమినిమం వేజెస్ కార్పొరేషన్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ గా నియమితులు అయినా బి జనక్ ప్రసాద్ ని పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు కాంట్రాక్టు కార్మికులు తోగరి క్రిష్ణ. సదానందంశంకర్శ్రీనివాస్మల్లారెడ్డి రాజేం దర్ భాస్కర్ సాయి సుధాకర్ పద్మ ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు ఐ ఎన్ టి యు సి జాతీయ సమితి సభ్యులు భీమ్ రావు కేంద్ర కమిటీ నాయకులు గరిగే స్వామి, కలవెన శ్యామ్,,, ఐఎన్ టియుసి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

కరువుపై గల్లీలో కాదు.. ఢిల్లీలో ధర్నా చేయాలి

తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఐదేళ్లు కరీంనగర్ ఎంపీగా ప్రజా సమస్యలు పట్టించుకోని బండి సంజయ్ ఇప్పుడు రైతుసమస్యల మీద దీక్ష చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రైతుల దగ్గర మొసలి కన్నీరు కారుస్తున్నాడని ఆరోపించారు. విభజన హామీలు అమలు చేయని, తెలంగాణ విభజనను వ్యతిరేకించిన మోడీ దగ్గర ధర్నా చేసి కేంద్రం దగ్గర నిధులు తీసుకురావాలని బండికి సవాల్ విసిరారు. ఓట్ల కోసం మొన్నటి దాకా రాముడి ఫొటో పెట్టుకున్నారని ఆరోపించారు. కల్లాల దగ్గర రైతులు కన్నీరు పెట్టుకున్నప్పుడు ఎక్కడ పోయావని బండిని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయినప్పుడు ఎక్కడికి వెళ్లావని కేసీఆర్‌ను నిలదీశారు. రైతుల పేరుతో దీక్ష చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ వల్లే కరువు వచ్చిందన్న వ్యక్తులు కనీసం జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని తీవ్రంగా మండిపడ్డారు. కాళేశ్వరం మునిగినప్పుడు, అధికారం పోయిన తరువాత ఈ నాలుగు నెలలు ఎక్కడకు పోయారని కేసీఆర్‌ను ప్రశ్నించారు. పొలం బాట పేరుతో కరువును రాజకీయాల కోసమే వాడుకుంటూ పొలాల దగ్గర రాజకీయం చేస్తున్నారన్నారు. ధర్నాల ,దీక్షల పేరుతో డ్రామాలు చేయడంలో ఆస్కార్ అవార్డు గ్రహీతవని కేసీఆర్‌ను ఎద్దేవా చేశారు. ఎన్నికలు వచ్చినప్పుడు గ్రామ ఆర్టిస్ట్ లా డ్రామాలు స్టార్ట్ చేస్తావని కేసీఆర్‌పై ధ్వజమెత్తారు.

భూకబ్జా కేసులో కేసీఆర్ అన్న కుమారుడు అరెస్టు

కన్నారావును అదుపులోకి తీసుకున్న పోలీసులు

హైదరాబాద్(జనంసాక్షి): అవినీతి, అక్రమాల కేసులు కల్వకుంట్ల కుటుంబంలో అరెస్టులకు దారితీస్తున్నాయి. ఇటీవల ఎమ్మెల్సీ కవిత లిక్కర కేసులు అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరొకరు అరెస్ట్ అయ్యారు. మాజీ సీఎం కేసీఆర్ సోదరుడి కుమారుడు కల్వకుంట్ల తేజేశ్వర్ రావు అలియాస్ కన్న రావును ఆదిభట్ల పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయనను పోలీసులు రిమాండ్ చేయనున్నారు. హై కోర్టులో కన్నారావు బెయిల్ తిరస్కరణకు గురయ్యింది. రెండుసార్లు ముందస్తు బెయిల్ కోసం కన్నా రావు ప్రయత్నం చేశాడు. మన్నెగూడలో 2 ఎకరాల భూమి కబ్జాకు కన్నారావు అండ్ గ్యాంగ్ యత్నించింది. కన్నారావుతో పాటు 38 మందిపై కేసులు నమోదయ్యారు. కన్నారావు కోసం పోలీసులు లుక్ ఔట్ నోటీసులు జారీ చేశారు. కన్నారావుపై వివిధ సెక్షన్ల సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు.ఓ భూఆక్రమణ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కన్నారావు సింగపూర్ పరారైనట్టు కొద్ది రోజుల క్రితం వార్తలొచ్చాయి. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం మన్నెగూడ పరిధి సర్వే నంబర్ 32లో ఉన్న 2.15ఎకరాలకు సంబంధించిన భూవివాదంపై ఓఎస్ఆర్ ప్రాజెక్ట్స్ డైరక్టర్ శ్రీనివాస్ ఈ నెల 3న ఆదిభట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కల్వకుంట్ల కన్నారావు సహా 38 మందిపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కన్నారావు ప్రధాన అనుచరుడు డేనియల్ సహా ఎనిమిది మందిని ఇప్పటిదాకా రిమాండ్‌కు తర లించారు. ఈ కేసులో జక్కిడి సురేందర్‌రెడ్డి, జక్కిడి హరినాథ్, కల్వకుంట్ల తేజేశ్వర్‌రావు అలియాస్ కన్నారావు, శివ, డేనియెల్ ప్రధాన నిందితులుగా ఉన్నారు. వీళ్లలో నలుగురిని ఇప్పటికే రిమాండ్ చేశారు. అయితే, తనపై ఆదిభట్ల పోలీసుస్టేషన్‌లో నమోదైన కేసును కొట్టివేసేలా ఆదేశాలివ్వాలని కోరుతూ కన్నారావు ఇటీవల హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు ఆ పిటిషన్‌ను కొట్టేసింది. ఆ సమయంలో కన్నారావు పరారీలో ఉన్నారు. పోలీసుల అదుపులో ఉన్న డేనియల్ ఇచ్చిన సమాచారం ప్రకారం కన్నారావు సింగపూర్ పారిపోయినట్టు పోలీసులు గుర్తించారు.

డీఎస్సీ దరఖాస్తుల స్వీకరణ గడువు పెంపు

హైదరాబాద్(జనంసాక్షి):ఉపాధ్యాయ నిరుద్యోగ అభ్యర్థులకు పాఠశాల విద్యాశాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. డీఎస్సీ దరఖాస్తులకు గడువు పొడిగిస్తున్నట్లు స్కూల్‌బోర్డు స్పష్టం చేసింది. జూన్ 20 వరకు ఆన్‌లైన్‌లో డీఎస్సీ దరఖాస్తులను స్వీకరించనున్నట్లు వెల్లడించింది. ఇక జులై 17 నుంచి 31 వరకు ఆన్‌లైన్‌లో డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఈ ఏడాది ఫిబ్రవరి 29న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే.తొలుత నోటిఫికేషన్ విడుదల చేసినప్పుడు, మార్చి 4 నుంచి ఏప్రిల్ 2 వరకు ఆన్‌లైన్‌లో డీఎస్సీ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు విద్యాశాఖ ప్రకటించింది. నేటితో దరఖాస్తు గడువు ముగిసింది. ఈ నేపథ్యంలో ఇటీవల టెట్ నోటిఫికేషన్ విడుదల చేసిన విద్యాశాఖ, అందులో అర్హత సాధించిన వారికి సైతం డీఎస్సీకి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించే ఉదేశంతో, దరఖాస్తు గడువును పొడిగించింది.టెట్‌లో అర్హత సాధించని విద్యార్థులు, నూతనంగా డీఎడ్, బీఎడ్ చేసిన విద్యార్థులకు డీఎస్సీలో అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్రప్రభుత్వం టెట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. గత నెల మార్చి 14న విడుదల చేసిన ఈ నోటిఫికేషన్‌లో, మార్చి 27 నుంచి ఏప్రిల్ 10 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొంది. మే 23 నుంచి జూన్ 3 వరకు కంప్యూటర్ బేస్డ్(ఆన్‌లైన్) విధానంలో టెట్ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది.మెగా డీఎస్సీ ద్వారా రాష్ట్ర సర్కారు మొత్తం 11,062 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనుంది. అందులో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 2,629 కాగా, 727 భాషా పండితులు, 182 పీఈటీ, 6,508 ఎస్జీటీ, ప్రత్యేక కేటగిరి కింద స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 220, ఎస్జీటీ 796 పోస్టులను భర్తీ చేయనుంది. జులై 1వ తేదీ 2023నాటికి 18 ఏళ్లు పూర్తి అయి 46 ఏళ్లు లోపు ఉన్నవారు డీఎస్సీ రాసేందుకు అర్హులని నోటిఫికేషన్?లో పేర్కొంది. అభ్యర్థులు మార్చి 4వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని విద్యాశాఖ పేర్కొంది.

కాలేజీలు, వర్సిటీల్లో విద్యార్థి సంఘాల ఎన్నికలు జరపాలి

అస్సాం రాష్ట్రంలోని గౌహతి యూనివర్సిటీ 'ఆల్ అస్సాం స్టూడెంట్స్ యూనియన్' నుంచి ప్రఫుల్ల కుమార్ మొహంత రాజకీయాల్లోకి వచ్చారు. ప్రఫుల్ల కుమార్ ఏకంగా యూనివర్సిటీ హాస్టల్ నుంచి అస్సాం రాష్ట్రానికి సీఎం అయ్యారు. స్వాతంత్ర్యం తర్వాత సాధారణ ఎన్నికలతో పాటు విద్యార్థి యూనియన్ ఎన్నికలు జరిగేవి. ఇక్కడినుంచి దేశానికి ప్రతిభాపాటవలున్న నేతలెందరో వచ్చారు. పుచ్చలపల్లి సుందరయ్య, పీవీ నరసింహారావు, వెంకయ్య నాయుడు, దామోదర సంజీవయ్య, జైపాల్‌రెడ్డి, సీతారం ఏచూరి, ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి తదితరులు రాజకీయాల్లో విశేష సేవలందించారు. ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించారు. ప్రస్తుత తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కూడా విద్యార్థి నాయకుడి నుంచి ఎదిగిన నేత. దేశానికి, రాష్ట్రానికి కీలక నేతలను అందించిన ఓయూ నుంచే తెలంగాణ ఉద్యమం పురుడు పోసుకుంది. తమ హక్కులు, ప్రత్యేక రాష్ట్రంకోసం విద్యార్థులు, విద్యార్థి నేతలు తెగించి కొట్లాడటం, ఎంతోమంది ప్రాణాలు త్యాగం చేసుకోవడం సమాజం పట్ల వారి నిస్వార్థతను చాటింది. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు పోరాటంలోనూ విద్యార్థుల పాత్ర స్ఫూర్తిదాయకంగా నిలిచింది. వివిధ రాష్ట్రాల్లో జరిగిన సామాజిక, ఆర్థిక ఉద్యమాల్లోనూ స్టూడెంట్ లీడర్ల చొరవ భవిష్యత్ తరాలకు దిక్సూచిగా నిలిచాయి.

కొత్త రక్తం రాకనే పార్టీలు దివాళా

విద్యార్థి నాయకులుగా ఎదిగి రాజకీయాల్లోకి వచ్చిన నేతల్లో ఎక్కువ మందికి రాజకీయ కుటుంబ నేపథ్యం లేదు. వారిలోని ప్రతిభా పాటవాలు, పోరాట పటిమ, సమాజం పట్ల బాధ్యత వారిని నేతలుగా మార్చింది. పార్టీలు వారి వారసులనే పరిచయం చేస్తున్న ఫలితంగా నిస్వార్థంగా ప్రజల తరపున నిలిచే నాయకులు రాజకీయాల్లోకి రాలేకపోతున్నారు. ప్రాంతీయ పార్టీల్లో ఈ తరహా పోకడలు ఎక్కువగా కనిపిస్తుండగా కొన్ని జాతీయ పార్టీల్లో ఇప్పటికీ వారసత్వ భూతం వెంటాడుతోంది. కొత్త రక్తం చేరకనే అనేక పార్టీల్లో కుదుపులుంటున్నాయి. డీఎంకే, శివసేన, కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీ, బీఆర్ఎస్ పార్టీలు కుటుంబ పాలనను ప్రోత్సహించి ఇప్పుడు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. యువ నాయకత్వాన్ని ప్రోత్సహించని పార్టీలు ప్రజల చేతుల్లో చావుదెబ్బలు తిన్నాయి. మూడున్నర దశాబ్దాలు ఆధిపత్యం చెలాయించిన సీపీఎం పార్టీ పశ్చిమబెంగాల్‌లో కొత్త నాయకత్వం లేక చతికిలపడిన మాట అక్షర సత్యం.

పాఠశాల స్థాయి నుంచే ప్రోత్సహించాలి

సుప్రీం కోర్టు సూచనల మేరకు విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నా ఇప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కిస్తున్నాయి. దేశ ప్రగతికి విద్యార్థి నాయకత్వం అవసరమని ఊకదదంపుడు ఉపన్యాసాలిచ్చేవారు.. కచ్చితంగా అమలు చేయకపోవడంలో మతలబేంటో..? జేఎం లింగ్డో కమిటీ నివేదికలు కూడా ఎన్నికలు జరపాలని సూచించినా ఫలితం శూన్యం. గత దశాబ్దంన్నర కాలంగా దేశంలోని విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి యూనియన్ ఎన్నికలు జరపకపోవడం దేశ పురోగతికి గొడ్డలి పెట్టు. హెచ్‌సీయూ, జెఎన్‌యూ వంటి కేంద్ర విద్యాలయాలతో పాటు పంజాబ్, అస్సాం, కేరళ తదితర కొన్ని రాష్ట్ర స్థాయిలో ఎన్నికలు నిర్వహిస్తుండగా.. మిగతా రాష్ట్రాల్లో ఎలాంటి చర్యలూ లేవు. సామాజిక, రాజకీయ, ఆర్థిక అసమానతలపై తెగించి కొట్లాడే నేతృత్వం ఉండాలంటే పాఠశాల స్థాయినుంచే విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలి. అప్పుడే ప్రశ్నించేతత్వం పెరిగి దేశ రాజకీయాల్లో స్వచ్ఛత కనబడుతుంది. కేంద్ర వర్సిటీల్లో ఉన్నట్టే రాష్ట్ర విద్యాలయాల్లోనూ విద్యార్థి సంఘాల ఎన్నికలు జరపాలి. తెలంగాణలో ఆ దిశగా సీఎం రేవంత్ రెడ్డి సర్కారు చర్యలు చేపట్టాలని మేధావులు సూచిస్తున్నారు.

త్వరలో మమ్మల్నీ అరెస్టు చేస్తారు

కూడా ఉంటానని పేర్కొన్న ఆమె.. మిగతా ముగ్గురు సౌరభ్ భరద్వాజ్, దుర్గేశ్ పాథక్, రాఘవ్ చద్దా అని వెల్లడించారు.దిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టైన సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఈడీ విచారణలో కీలక విషయాలను వెల్లడించిన సంగతి తెలిసిందే. నిందితుడైన విజయ్ నాయర్ తన మంత్రి వర్గంలోని ఆతిశీ, సౌరభ్‌కు రిపోర్టు చేసేవాడని సీఎం పేర్కొన్నట్లు ఏఎస్‌జీ ఎస్‌వీ రాజు కోర్టుకు వెల్లడించారు. తమ పేర్లు బయటకు వచ్చిన నేపథ్యంలో ఆమె తాజాగా మీడి యా సమావేశంలో సంచలన ఆరోపణలు చేశా రు."నిన్న కోర్టులో ఈడీ.. సౌరభ్, నా పేరు ప్రస్తావిం చింది. ఈ స్టేట్‌మెంట్ సీబీఐ, ఈడీ వద్ద ఎప్పటి నుంచో ఉంది. కానీ, దానిని ఇప్పుడు బయట పెట్టడానికి కారణం.. కేజ్రీవాల్, మనీశ్ సిసోదియా, సంజయ్ సింగ్, సత్యేంద్ర జైన్ అరెస్టు తర్వాత కూడా ఆప్ ఐక్యంగా ఉందని భాజపా భావించడమే. దాంతో వారి తర్వాత వరుసలో ఉన్న నేతలను జైలులో పెట్టేందుకు యత్నిస్తోంది. నా రాజకీయ జీవితాన్ని కాపాడుకోవడానికి తమ పార్టీలో చేరాలని ఒక వ్యక్తి ద్వారా భాజపా నన్ను సంప్రదించింది. లేకపోతే ఈడీ అరెస్టు చేస్తుందని ఆ వ్యక్తి ద్వారా చెప్పించింది" అని ఆరోపించారు. మద్యం కేసు విచారణలో భాగంగా కేజ్రీవాల్‌కు కోర్టు జ్యుడిషియల్ కస్టడీ విధించింది. దీంతో ఆయనను తిహాడ్ జైలుకు తరలించారు. ఈ క్రమంలో ఆయన సీఎం పదవికి రాజీనామా చేస్తారా.. ? అంటూ అడిగిన ప్రశ్నకు ఆతిశీ బదులిచ్చారు. అం దుకు ఎలాంటి కారణం లేదన్నారు. "ఈ అంశానికి సంబంధించి రెండు ప్రొవిజన్స్ ఉన్నాయి. ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం.. రెండేళ్లకు పైగా శిక్ష పడితే.. ప్రజా ప్రతినిధిగా ఉండేందుకు వీలు ఉండదు. కానీ కేజ్రీవాల్ దోషిగా తేలలేదు. ఆయనకు దిల్లీ అసెంబ్లీలో భారీ మెజార్టీ ఉంది. అందుకే ఆయన రాజీనామా చేయడానికి ఎలాంటి కారణం లేదు" అని తెలిపారు. ఒకవేళ ఆయన రాజీనామా చేస్తే.. ప్రతిపక్ష ప్రభుత్వాలను కూల్చడం భాజపాకు మరింత సులభం అవుతుందని విమర్శించారు.

తిహాడ్ జైల్లో నీరసించిన కేజ్రీవాల్

మనీ లాండరింగ్ కేసులో అరెస్టైన దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా తిహాడ్ జైలులో (రిమాండ్ ఖైదీగా) ఉన్న సంగతి తెలిసిందే. ఆయన్ను విస్తీర్ణం కలిగిన సెల్‌లో ఉంచారు. మొదటిరోజు రాత్రి కేవలం కొద్దిసేపు మాత్రమే నిద్రపోయినట్లు జైలు వర్గాలు వెల్లడించాయి.'కేజ్రీవాల్‌ను తిహాడ్ జైలుకు సోమవారం సాయంత్రం 4 గంటలకు తీసుకువచ్చారు. సెల్‌లోకి పంపించే ముందు ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అప్పుడు ఆయన రక్తంలో చక్కెర స్థాయి 50 కంటే తక్కువ ఉంది. వైద్యుల సూచన మేరకు ఔషధాలు అందించాం' అని జైలు అధికారులు వెల్లడించారు. జైల్లో ఆయనకు ఓ పరుపు, దుప్పట్లు, రెండు దిండ్లు సమకూర్చినట్లు సమాచారం. మధ్యాహ్నం చాయ్, రాత్రి భోజనంగా ఇంటి నుంచి తెచ్చిన ఆహారాన్ని అందించారు. రాత్రి కొద్దిసేపు కటిక నేలపైనే పడుకున్నారని, అర్ధరాత్రి వరకూ సెల్‌లో అటు, ఇటు తిరుగుతూ కనిపించారని జైలు వర్గాలు వెల్లడించాయి.

రైతాంగ సమస్యలకు కలెక్టర్లకు భారాస వినతిపత్రం

అన్నారు. రాష్ట్రంలో ఎండిన పంటలకు ఎకరాకు 25 వేలు నష్టపరిహారం పంటలకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్‌లో కలెక్టర్ కు వినతిపత్రం ఇచారు. వారు మాట్లాడుతూ.. వెంటనే గ్రామాల వారీగా పంటల నష్టాన్ని అంచనా వేయడానికి అధికారులను నియమించి యుద్ధ ప్రాతిపదికన నివేదికలు తెప్పించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల వారీగా వచ్చిన పంట నష్టం వివరాలను ప్రభుత్వానికి పంపి ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం ఇప్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఆధునిక వైద్యంపై తప్పుడు ప్రచారం చేయడం మాది తప్పే

ఇకపై ఎలాంటి ఉల్లంఘనలూ జరగవంటూ అప్పట్లో ఆ సంస్థ న్యాయవాది కోర్టుకు వెల్లడించారు.అయితే, ఆ హామీని ఉల్లంఘించడంపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వారిపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో తెలియజేయాలని రామ్‌దేవ్ బాబా ఆచార్య బాలకృష్ణకు నోటీసులు జారీ చేసింది. ప్రకటనల విషయంలోనూ సూచనలు చేసింది. ఇతర వైద్య విధానాలపై ప్రభావం చూపేలా ప్రింట్ లేదా ఎలక్ట్రానిక్ మాధ్యమాల్లో ఎలాంటి ప్రచారం చేయవద్దని మరోసారి హెచ్చరించింది. ఆ నోటీసులకు పతంజలి స్పందించలేదు. 'మీ ప్రతిస్పందన ఎందుకు దాఖలు చేయలేదు..?' అని జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ అమానుల్లాతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. తదుపరి విచారణ సమయంలో వారిద్దరు న్యాయస్థానం ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. దానిలో భాగంగా ఇటీవల పతంజలి సంస్థ కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. న్యాయవ్యవస్థ పట్ల అత్యంత గౌరవం ఉందని వ్యాఖ్యానిస్తూ.. క్షమాపణలు తెలియజేసింది. తాజాగా వారు కోర్టు ముందుకు వచ్చారు.

ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

గాలింపు చేపట్టగా.. మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో బలగాలు ఎదురుకాల్పులు చేపట్టాయి.కాల్పులు ముగిసిన అనంతరం ఘటనాస్థలంలో ఎనిమిది మృతదేహాలను భద్రతా సిబ్బంది గుర్తించారు. లైట్ మెషిన్ గన్, ఇతర ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ వెల్లడించారు.సాధారణంగా ఏటా మార్చి-జూన్ మధ్య మావోయిస్టులు ఈ ప్రాంతంలో వ్యూహాత్మక ఎదురుదాడి శిక్షణ కార్యకలాపాలు నిర్వహిస్తుంటారు. ఆ సమయంలోనే బస్తర్ ప్రాంతంలో భద్రతా బలగాలపై పెద్ద ఎత్తున దాడులు జరుగుతాయని పోలీసులు వెల్లడించారు. ఈసారి లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో దాడులు పెరిగే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యగా ఈ ఆపరేషన్ చేపట్టినట్లు పేర్కొన్నారు.మార్చి 27న కూడా బీజాపుర్ జిల్లాలో ఎన్‌కౌంటర్ జరిగింది. అందులో ఆరుగురు మావోయిస్టులను బలగాలు మట్టుబెట్టాయి. తాజా ఘటనతో కలిపి బస్తర్ ప్రాంతంలో ఇప్పటివరకు జరిగిన పలు ఎదురుకాల్పుల్లో మొత్తం 41 మంది మావోయిస్టులు హతమైనట్లు పోలీసులు వెల్లడించారు. బీజాపుర్ జిల్లా బస్తర్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఉంది. ఈ స్థానానికి ఏప్రిల్ 19న తొలి విడతలోనే పోలింగ్ జరగనుంది.

మళ్లీ చిక్కుల్లో మహువా

మొయిత్రాపై ఈడీ మనీలాండరింగ్ కేసు

కలకత్తా(జనంసాక్షి): పార్లమెంటులో డబ్బులు తీసుకొని ప్రశ్నలడిగిన వ్యవహారంలో తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ మహువా మొయిత్రాపై దర్యాప్తు ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది.

రాజకీయాలకు సిద్ధరామయ్య గుడ్ బై

వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని కర్ణాటక సీఎం ప్రకటన

బెంగుళూరు(జనంసాక్షి): రాజకీయాల నుంచి విరామం తీసుకోవాలని నిర్ణయించుకున్నట్లు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో ఇక పోటీ చేయనని తేల్చి చెప్పారు. ప్రస్తుత సీఎం పదవికాలం ముగిశాక రిటైర్మెంట్ చేస్తున్నట్లు ప్రకటించారు.: కర్ణాటక సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత సిద్ధరామయ్య తన రాజకీయ భవితవ్యంపై కీలక ప్రకటన చేశారు. ప్రస్తుత సీఎం పదవీకాలం ముగిశాక రాజకీయాల నుంచి విరామం తీసుకోవాలని నిర్ణయించుకున్నట్లు ఆయన వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో ఇక పోటీ చేయనని తేల్చి చెప్పారు. 'వచ్చే నాలుగేళ్లలో నాకు 83 ఏళ్లు పూర్తవుతాయి. ఆ సంగతి నాకు తెలుసు. ఆ తర్వాత అంత నిబద్ధతతో పనిచేయలేను. నా శరీర పరిస్థితి ఏంటో నాకు మాత్రమే తెలుసు. అందుకే ఇకపై ఎన్నికల్లో పోటీ చేయొద్దని నిర్ణయించుకున్నాను' అని సీఎం సిద్ధరామయ్య స్పష్టం చేశారు.'ప్రజలు నన్ను ప్రేమతో మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయమని అడిగారు. వాళ్ల కోరిక మేరకు నేను పోటీ చేశాను. ఇకపై మాత్రం పోటీ చేయను. నా ఆరోగ్యం గురించి నాకు మాత్రమే తెలుసు. అందుకే ఇక ఎన్నికల రాజకీయాలు చాలు అని నిర్ణయించుకున్నాను. నా కుమారుడు డాక్టర్ యతీంద్రకు ఎన్నికల సంఘం నుంచి నోటీసులు అందాయి. దానికి వివరణ కూడా ఇచ్చాం. ఆ నోటీసులో ఏముందో నా కుమారుడుకి తెలుసు. దానిపై నేను వ్యాఖ్యానించను. బెంగుళూరులో నీటీ సమస్య లేదు. అప్పుడప్పుడు కొన్ని ఊహజనిత నివేదికలు రాస్తుంటారు. ఓ రెండు చోట్ల నీటీ సమస్యలు వచ్చాయి. వాటిని పరిష్కరించాం.' అని సీఎం సిద్ధరామయ్య తెలిపారు.గతనెల 28న కర్ణాటకలోని హనూరులో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో యతీంద్ర మాట్లాడుతూ అమిత్ షాపై వివాదాస్పద వ్యాఖ్యలు అని విమర్శించారు. "గుజరాత్?లో మారణహోమానికి పాల్పడిన అమిత్ షా లాంటి వ్యక్తిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ అత్యున్నత స్థానంలో కూర్చోబెట్టారు" అని యతీంద్ర కామెంట్ చేశారు. దీనిపై స్పందించిన బీజేపీ శ్రేణులు చామరాజనగర్ జిల్లా ఎన్నికల అధికారి సీటీ శిల్పానాగ్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో కాంగ్రెస్ నేత యతీంద్రకు జిల్లా ఎన్నికల అధికారి షోకాజ్ నోటీసు జారీ చేశారు.

రైతులు ఆత్మహత్య చేసుకున్నారా?

రేవంత్‌రెడ్డితో పాటు చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి, మంత్రులు పరిశీలించారు. సభ ఏర్పాట్లు, ఇతర అంశాలపై నిర్వాహకులకు సీఎం రేవంత్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ... కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడిగా వందశాతం పనిచేయాలని, ఆయన చేసిన సూచనలను ప్రభుత్వం స్వీకరిస్తుందని తెలిపారు. 200 మంది రైతులు చనిపోయారని కేసీఆర్ అంటున్నారని.. నిజంగా చనిపోతే వివరాలు ఇస్తే నష్టపరిహార ఇచ్చి రైతులను అదుకుంటామని రేవంత్ ప్రకటించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ విధ్వంసానికి గురైందని ఆరోపిం చారు. కాంగ్రెస్ కు తెలంగాణ ప్రత్యేక స్థానం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తుక్కుగూడ జన జాతర సభకు ఖర్గే, రాహుల్, ప్రియాంక, ముఖ్య నేతలంతా వస్తున్నారని చెప్పారు. ఈ సభలో జాతీయ ఎన్నికల మేనిఫెస్టో రిలీజ్ చేస్తామని తెలిపారు. అదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు అందరూ హాజరై సభను విజయవంతం చేయాలని సీఎం కోరారు. గతంలో ఆరు గ్యారంటీలను తుక్కుగూడ సభలోనే ఇచ్చామని.. అందులో 5 గ్యారెంటీలను అమలు చేశామన్నారు. తెలంగాణ నుంచి నేషనల్ మేనిఫెస్టో రిలీజ్ చేయడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ కు తెలంగాణ కంచుకోట అని నిరూపిస్తామన్నారు. కేంద్రంలో కాంగ్

ఎకరాకు రూ. 25 వేల నష్టపరిహారం అందించాలి

- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్
- ఎండిన పంటల పరిశీలన

మంథని, ఏప్రిల్ 2 (జనంసాక్షి) : తొమ్మిన్నరేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో ఎక్కడా ఒక్క ఎకరం ఎండలేదని మాజీ మంత్రి, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని పోచమ్మవాడ సమీపంలో ఎండిన పంటపొలాలను మంగళవారం జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఎండిన పంటలను చూపిస్తూ కన్నీరు పెట్టుకున్న రైతులను వారు ఓదార్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో పాలకులు నీళ్లిస్తామని భరోసా ఇవ్వడం మూలంగానే రైతులు వరి పంట సాగు చేసుకున్నారని, పంటలు సాగుచేసుకున్న తర్వాత నీళ్లివ్వక పోవడంతో నష్టపోయారని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం అదికారంలో ఉన్నప్పుడు వర్షాభావంఏర్పడి నీళ్లు పరిస్థితుల్లో నీళ్లు ఇవ్వలేమని ముందుగానే రైతులకు చెప్పామని, దాంతో రైతులు కూడా పంట సాగుకు ముందుకు రాలేదన్నారు. రైతుల పట్ల ముందుచూపు లేని కాంగ్రెస్ ప్రభుత్వం మూడు మాసాల్లో రైతులకు కన్నీరు మిగిల్చిందని ఆయన అన్నారు. సాగునీరు అందక పంటలు ఎండిపోయి రైతులు నష్టపోతే పరామర్శించి ఆదుకుంటామని భరోసా ఇవ్వాల్సింది పోయి గత ప్రభుత్వం, పాలకులపై నిందలు వేయడం, విమర్శలు చేయడం విడ్డూరంగాఉందన్నారు. అకాల వర్షాలతో పంట నష్టం జరిగితే ఆనాడు తమ ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకుందనే విషయాన్ని కాంగ్రస్ పాలకులు గుర్తించాలన్నారు. ఎండిన పంట ఎకరాకు రూ. 25 వేల చొప్పున నష్టపరిహారం అందించి ఆదుకోవాలని, అలాగే పంట మద్దతు ధర రూ.500 బోనస్‌పై వెంటనే ప్రకటన చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉండి ప్రతిపక్ష పాత్ర పోషిస్తే రాజకీయాలు చేస్తున్నారని మాట్లాడటం విడ్డూరంగా ఉందని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మంథని పట్టణంలోని పోచమ్మవాడ సమీపంలో బిరుదు మల్లయ్య, శ్రీనివాస్‌ల ఎండిపోయిన పంట పొలాలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్లయ్య, శ్రీనివాస్‌లు 14 ఎకరాల్లో పంట సాగు చేశారని, నెల రోజులుగా నీళ్లు రాకపోవడంతో పంట పూర్తిగా చేతికి రాకుండా పోయిందని, అప్పులు తెచ్చి, ఆస్తులు అమ్ముకుని పంటలు వేసుకుంటే కాంగ్రెస్ పాలకుల అసమర్థతతో ఆగమై పోయారని ఆయన వాపోయారు. రైతులకు నష్టపరిహరం అందించి ఆదుకునే వరకు పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

భారతదేశ అభివృద్ధికి మోడీ అహర్నిశలు కృషి

- బీజేపీ నల్గొండ ఎంపీ అభ్యర్థి సైదిరెడ్డి

కోదాడ, ఏప్రిల్ 2 (జనం సాక్షి) : భారత దేశ అభివృద్ధికి నరేంద్ర మోడీ అహర్నిశలు పనిచేస్తున్నారని నల్గొండ జిల్లా బిజెపి పార్టీ పార్లమెంటు అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మోడీ నాయకత్వంలోనే భారత్ ఉండాలని ప్రపంచ దేశాలు కోరుకుంటున్నాయన్నారు. సాహసోప నిర్ణయాలకు బీజేపీ మోడీ నాయకత్వం రావాలని, దేశంలో యువతలో మోడీ రావాలని భాలంగా కోరుకుం టున్నారని అన్నారు. ప్రపంచంలో అత్యధిక స్కాంలు జరిగినది కాంగ్రెస్ ప్రభుత్వంలోనేనని, యువత ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. స్థిరమైన నిర్ణయాలు తీసుకోలేని కాంగ్రెస్ దాని మిత్ర కూటములు ఏదో ఒక స్కాంలో ఉన్నవారేనని, వారికి దేశ భవిష్యత్తు అవసరం లేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలనలో రాష్ట్రం తిరోగామి దశలో ఉన్నదని అన్నారు. ఎన్నికల కోసమే ఆరు గ్యారంటీలు ప్రకటనలు కేవలం పేపర్లకే పరిమితం అయ్యాయన్నారు. ప్రజలకు బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. ఆరు గ్యారంటీలు రావని కాంగ్రెస్ నాయకులు ప్రజలను బెదిరిస్తున్నారన్నారు. ముస్లిం, క్రిస్టియన్ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలకు వాడుకుంటుంన్నారని, దేశంలో మౌలిక వసతుల కల్పనలో బీజేపీ ప్రభుత్వం శఫలం కానున్నదని, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల పరిస్థితి ఘారంగా ఉన్నది తవ్వేకొద్దీ వారి స్కాం లు బయటపడుతున్నాయని, అనీ గతంలో 4 సంవత్సరాలు ఎంపీగా ఉన్న ఉత్తమ్ జిల్లాకు చేసింది ఏమీ లేదనీ ఎద్దేవా చేశారు. దేశ భద్రతకు, యువత భద్రతకు, బీజేపీ పార్టీని గెలిపించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి,మల్లె బోయిన అంజి యాదవ్, కనగాల వెంకటరామయ్య, కనగాల నారాయణ, నూనె సులోచన, బొలిశెట్టి కృష్ణయ్య, వంగవీటి మధు, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న రూ.80 కోట్ల పాలబిల్లులు చెల్లించండి

- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

హైదరాబాద్, మార్చి 2 (జనంసాక్షి) : పెండింగ్‌లో ఉన్న రూ.80 కోట్ల పాలబిల్లులు చెల్లించాలని ప్రభుత్వానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు లేఖ రాశారు. రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల మందికి పైగా పాడి రైతులు పాల ఉత్పత్తి సహకార సంఘాలుగా ఏర్పడి, ప్రభుత్వం నడిపే విజయ డెయిరీకి ప్రతీ రోజు పాలు సరఫరా చేస్తున్నారుని, బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతీ 15 రోజులకు ఒకసారి పాడి రైతులకు బిల్లులు చెల్లించేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి బిల్లుల చెల్లింపు సకాలంలో జరగడం లేదు. 45 రోజుల పాల బిల్లులు పెండింగులో ఉన్నాయని, 45 రోజులకు గాను దాదాపు 80 కోట్ల రూపాయలు ప్రభుత్వం పాడి రైతులకు చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. బ్యాంకుల్లో మహిళా సంఘాల్లో, వడ్డీ వ్యాపారుల దగ్గర ఇలా వివిధ మార్గాల ద్వారా అప్పు చేసి పాడి రైతులు పశువులు కొనుగోలు చేశారని, అప్పుల కిస్తీలు క్రమం తప్పకుండా కట్టుకోవాల్సి ఉందని తెలిపారు. పశువులకు దాణా, మీండ్రాల్ మిక్షర్, కాల్షియం, మందులు ఇతరత్రా సామగ్రి కూడా రోజూ కొనుగోలు చేయాల్సి ఉంటుందని, ఏరోజు కష్టంతో ఆరోజు వెళ్లదీసుకునే వారే. ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం వల్ల వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. తీసుకున్న అప్పుకు వడ్డీ కూడా కట్టలేని పరిస్థితి నెలకొందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి బిఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించిన మాదిరిగానే ప్రతీ 15 రోజులకోసారి బిల్లులు చెల్లించాలని, పెండింగులో ఉన్న రూ.80 కోట్ల బిల్లులను మొత్తం ఒకేసారి విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి

- కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 2 (జనం సాక్షి) : ఆరు గ్యారెంటీ లు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని, సుస్థిర పాలన, వికసిత భారత్ బీజేపీ లక్యంమని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యునిగా బీబీ పాటిల్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, మోది నాయకత్వంలో బీజేపీకి 370 పార్లమెంట్ సీట్లు రావటం ఖాయమని, కామారెడ్డి శాసన సభ్యులు, జహీరా బాద్ ఎన్నికల ఇంఛార్జి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రచారంలో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బిబి పాటిల్ ప్రచార రథాలకు మంగళవారం కామారెడ్డిలో శాసన సభ్యులు, బీజేపీ జహీరాబాద్ ఎన్నికల ఇంఛార్జి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం జండా ఊపి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ 6గ్యారంటిలు అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తాం అని చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు దాటినా అమలు చేయలేదని,గ్యారెంటీ లు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో సుస్థిర పాలన, వికసిత భారత్ బీజేపీ లక్యంమని, అందుకే ప్రజలు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యునిగా బీజేపీ అభ్యర్థి బేబీ పాటిల్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. మోది నాయకత్వములో బీజేపీకి 370 పార్లమెంట్ సీట్లు రావటం ఖాయమని జోస్యం చెప్పారు. మూడో సారి మోది ప్రధానిగా కొనసాగుతారని అన్నారు.

ఆకట్టుకునేలా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో

- టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీ గౌడ్



హైదరాబాద్, ఏప్రిల్ 2 (జనంసాక్షి) : దేశ ప్రజలందరిని ఆకట్టుకునేలా జాతీయ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఉండనుందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాస్కిగౌడ్ పేర్కొన్నారు. ఈనెల 6న తుక్కుగూడలో ఫ్యాబ్ సిటీ వద్ద నిర్వహించనున్న జన జాతర బహిరంగ సభ ఏర్పాట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఇతర నాయకులతో కలిసి మధుయాష్కి గౌడ్ మంగళవారం పరిశీలించారు. సభాస్థలిలో వేదిక , విఐపి గ్యాలరీలు, సభకు వచ్చే జనాలకు ఇతర సదుపాయాలకు సంబంధించిన విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా మధు యాస్కి గౌడ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, యువ నేత రాహుల్ గాంధీ హాజరయ్యే ఈ సభకు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిగా కార్యకర్తలు, ప్రజలు హాజరు కానున్నారని పేర్కొన్నారు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఐదే తుక్కుగూడలో విడుదల చేసిన ఆరు గ్యారెంటీల మేనిఫెస్టో ప్రజలను ఆకట్టుకుందని, దీంతో ప్రజలు కాంగ్రెస్ నమ్మి ఓటేసి గెలిపించారన్నారు. వారి నమ్మకాలని గౌరవిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజులలోనే ఐదు గ్యారెంటీలను అమలు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే ప్రభుత్వం అన్నారు. కర్ణాటక, తెలంగాణలలో కాంగ్రెస్ అమలు చేస్తున్న గ్యారెంటీలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కాపీ కొట్టే ప్రయత్నం చేస్తుందని, మోడీ గ్యారెంటీ అంటూ కొత్త పదాలు వాడటం మొదలు పెట్టారన్నారు. మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ విడుదల చేయనున్న మేనిఫెస్టో కూడా దేశ రాజకీయాలను, పార్లమెంట్ ఎన్నికలను మలుపు తిప్పనుందన్నారు. రానున్నది పక్కా ఇండియా కూటమి ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ దుర్మార్గ పాలన, కెసిఆర్ కుటుంబం చేసిన అరాచకాలు తెలంగాణ ప్రజల్లో ఇంకా మెదులుతున్నాయని, తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాల్లో ఒకటి కూడా గెలవలేని దుస్థితికి ఆ పార్టీ దిగజారింది అన్నారు. రాష్ట్రంలో 15 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించినుందన్నారు. బహిరంగ సభను భారీ జన ప్రవాహంతో విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్రారెడ్డి, కేఎల్ఆర్, నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, చల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు అరెస్ట్

బెల్లంపల్లి, ఏప్రిల్ 2, (జనంసాక్షి) : బెల్లంపల్లి పట్టణంలో గత కొద్ది రోజులుగా గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరిని పట్టుకొని అరెస్ట్ చేసినట్లు బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ దేవయ్య తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం. గత కొద్ది కాలంగా బెల్లంపల్లి పరిసర ప్రాంతాల్లో, బెల్లంపల్లి పట్టణానికి చెందిన నలుగురు యువకులు లింగాల యశ్వంత్, తోట మనిదీప్, నవీద్, ముజ్జు అనే వారు చెడు అలవాట్లకి అలవాటు పడి గత కొద్ది రోజులుగా మహారాష్ట్ర లోని చంద్రపూర్, బల్లర్షా పట్టణాలలో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుండి పెద్ద ఎత్తున గంజాయి తక్కువ ధరకి కొని తీసుకు వచ్చి బెల్లంపల్లి లోని యువతకి ఎక్కువ ధరకి అమ్ముకుని లాభాన్ని పొందుతూ జీవితాన్ని విలాసవంతంగా గడపడానికి అలవాటు పడినారని అన్నారు. అదే క్రమంలో గత నెల 24న చంద్రపూర్ మహారాష్ట్ర కి నలుగురు కలసి వెళ్లి గంజాయి కొని తీసుకుని వచ్చి, యశ్వంత్, మనిదీప్ లు 1100 గ్రాముల గంజాయి అమ్మడానికి బెల్లంపల్లి కొత్త బస్ స్టాండ్ చేరువలోకి ఒక కవర్ లో పట్టుకుని రాగ పెట్రోలింగ్ చేసే సిబ్బంది ఎస్సై రమేష్ నిందితులని పట్టుకున్నారన్నారు. పట్టుకున్న నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించినట్లు సీఐ వివరించారు. ఈసందర్భంగా మంచిర్యాల డీసీపీ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకి ఆకర్షితులు కాకుండా, సత్ప్రవర్తన కలిగి బంగారు భవిత కోసం శ్రమించాలని అన్నారు. సంఘవిద్రోహ చర్యలపై, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలిసు వారి నిఘా ఎల్లప్పుడూ ఉంటుందని, చట్ట వ్యతిరేఖ పనులు చేసే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. అలాంటి వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు.

కళాశాలల సమస్యలను పరిష్కరిస్తాం

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, ఏప్రిల్ 2 (జనంసాక్షి) : రాష్ట్రంలోని ప్రైవేట్ జూనియర్,డిగ్రీ కళాశాలల సమస్యలన్నింటినీ మేనిఫెస్టో కమిటీతో చర్చించి ప్రభుత్వ పరంగా పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖా మంత్రి, జాతీయ మానిఫెస్టో కమిటీ చైర్మెన్ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. గాంధీభవన్‌లోని మీటింగ్ హాల్‌లో రాష్ట్ర తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాల ల యాజమాన్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు గౌరి సతీష్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన టిపిజెఎంఎ, టిపిడిఎంఎ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో టిపిసిసి మేధావుల ఫోరం చైర్మెన్ శ్యాంమోహన్, మాజీ ఎమ్మెల్సీ కమలాకర్,రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మెన్ రియాజ్, ప్రొఫెసర్ జానయ్య, తదితరులు పాల్గొన్నారు సమావేశంలో జూనియర్ కళాశాలల సమస్యలను రాష్ట్ర టిపిజెఎంఎ అధ్యక్షులు గౌరి సతీష్, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి,రాష్ట్ర టిపిడిఎంఎ అధ్యక్షులు బాలాక్రిష్ణారెడ్డిలు సవివరంగా వివరించారు. అనంతరం సమస్యలను మంత్రి శ్రీధర్ బాబుకు నివేదించారు. విద్యారంగం తొమ్మిది సంవత్సరాలుగా ఎలాంటి సమీక్షలు లేకుండా విస్మరించ బడిందని, ప్రజాపాలనను అందిస్తున్న ప్రస్తుత ప్రభుత్వం సమస్యలన్నింటినీ కూలంకషంగా పరిశీలించి, మీ అందరి భాగస్వామ్యంతో సమీక్షించి పరిష్కరించేందుకు తన వంతు సహకారం ఉంటుందన్నారు. సమావేశంలో టిపిజెఎంఎ రాష్ట్ర కోశాధికారి పార్థసారథి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస్,రాష్ట్ర బాధ్యులు,జిల్లాల బాధ్యులు,వివిధ కాలాశాలల కరెస్పాండెంట్‌లు, తదితరులు పాల్గొన్నారు.

పాపన్న గుట్టలను పర్యాటక కేంద్రంగా చేస్తా..

- మంత్రి పొన్నం ప్రభాకర్

సైదాపూర్, ఏప్రిల్ 2(జనం సాక్షి) : మండలంలోని సర్వాయిపేట గ్రామంలో సర్వాయి పాపన్న 314 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు పోరాట యోధులను, మహనీయులను సమైక్య ప్రభుత్వం విస్మరించిందని, తెలంగాణ ప్రభుత్వం మహనీయుల ఆశయాలను కొనసాగిస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన చరిత్ర సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ది అని,ఆయన పోరాట పటిమను పౌరుషాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు.ఆయన చరిత్రను బాహ్య ప్రపంచానికి తెలిపే విధంగా కార్యక్రమాలు చేపడతామని పునరుద్ఘాటించారు. 300సంవత్సరాల కంటే ముందే బహుజన రాజ్యం కోసం గోల్కొండ కోటను అధిరోహించి గోల్కొండ సింహాసనాన్ని వశపరుచుకున్న బడుగు, బలహీన వర్గాల నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న అని గుర్తు చేశారు. పాపన్న గౌడ్ ఒక గౌడకులానికే కాకుండా బీసీ సామాజిక వర్గానికి అన్ని కులాలకు సహకరించిన ధీరుడని, పెత్తందారులను ఎదురించి పేద ప్రజలకు అండగా నిలిచి సర్వాయి పాపన్న గుట్టలను పర్యాటక కేంద్రంగా కృషి చేస్తానని,సర్వాయి పాపన్న చరిత్రను వాటికి సంబంధించిన ఆనవాళ్ళను చిత్రపటాల ద్వారా గుర్తు చేస్తూ,సర్దార్ సర్వాయి పాపన్న గుట్టలను ఏ ప్రభుత్వం అయినా ఎలాంటి గ్రానైటు క్వారీలునిర్వహించుకోకుండా చెప్పడం జరిగింది.ఎలాంటి కమర్షియల్ యాక్టివిటీ జరగకుండా చూస్తామని వీలైనంత త్వరగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న గడి కోటను సందర్శించి గ్రామస్తుల అభిప్రాయం మేరకు గడీలను మరమ్మత్తు చేయిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొంత సుధాకర్,సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్, మిట్టపల్లి కిష్టయ్య, ఎంపీటీసీలు చాంద్ పాషా,అరుణ మల్లయ్య,సారా బుడ్ల రాజిరెడ్డి, పంతంగి రవీందర్, వీరగౌని సదానందం,మారుపాక తిరుపతి,దాసరి సందీప్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహానికి ప్రతీకగా నిలిచిన అల్ఫోర్స్ సమ్మోహనం

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 02 (జనం సాక్షి) : సంస్కృతి సాంప్రదాయాలకు భారతదేశం ఆదర్శం అని విద్యార్థులు సమాజంలో ప్రతిఒక్కరు సాంప్రదాయాలను విధిగా పాటించి ఆదర్శవంతంగా ఉండాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా?వి. నరేందర్ రెడ్డి స్థానిక రేకుర్తి లోని శుభమ్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన అల్ఫోర్స్ సమ్మోహనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సంప్రదాయ బద్ధంగా వేదమంత్రోచ్ఛారణల మద్య జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేటి ప్రపంచంలో విద్యార్థులు అన్ని అంశాలలో పట్టు సాధించి ఉండాలని సమాజంలో అగ్రగామిగా కొనసాగించాలని, ప్రతి విద్యార్థి బాల్యదశ నుండే మేధాశక్తిని పెంపొందించుకొని విషయాలలో నిమగ్నమై ఇతరులతో పోటిపడి వారిలో ఉన్నటువంటి పోటీతత్వంతో పోల్చుకొని ఆదర్శవంతంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు ఇష్టమైన రంగంలో వనరులు, ప్రోత్సాహం అందించడంతో పాటు వారికి ఉపశమనం కలిగించటానికి పలు వినోద కార్యక్రమాలు పాల్గొనేలా చూడాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి అత్యుత్తమ లక్షణాలతో ఉత్తమంగా ఉండాలని చెప్పారు. నేడు మన భారతదేశానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్లు యావత్ ప్రపంచాన్ని వారి ప్రతిభతో శాసిస్తున్నారని ఇది ఎంతో గర్వనీయమని తెలిపారు. ప్రత్యేకంగా తల్లిదండ్రులు వారి పిల్లలకు ఎలువంటి ఒత్తిడి లేకుండా చదువుకునేందుకు వాతావరణం కల్పించాలని అన్నారు. నేడు తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తు కై ప్రణాళికలు రచించి తగిన విధంగా కొనసాగాలని వారి కోరికను అనుసరించి ప్రోత్సాహం అందించాలని తెలిపారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి గణపతి, గులాబి శరార, అమ్మ నాన్న ప్రాముఖ్యత, హైద్రాబాద్ రజాకర్ బానిసత్వం నుండి విముక్తి, నృత్యాలు చాలా ఆకర్షణీయంగా నిల్చాయని అదేవిధంగా వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించినటువంటి పలు పరీక్షలలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

జీవన గీతం

ఈ జీవన గీతం
రస రమ్య సారూ
మీ గీతం అంతర్వేదం అంతర్నేత్రం
జీవితం కొత్త ఆలోచన కిరీటం
ఈ గీత ప్రజా కాంక్షకు వెలుగు కిరీటం
పచ్చని హరిత ధనం
వెలువగా వెల్లివిరిసే కొత్త వెలుగు ల
చిరుగానము కోటి వసంతాల రాగం
కొమ్మ కొమ్మకు వెలుగుటీవిటీలను
వెలిగించే మనోహరమైన
మధుసూదని గానం మనోహరమైన
రస రమ్యమైన భావలోకం వెల్లి విరిసే
శుభ సమయం
ఆశతో అనురాగ గీతమై సాగిపోయే శు
భవేళ ఇది
ఇది సుమధుర సంగీతమై ఎవర్‌గ్రీన్‌గా
రాగమంజరిగా ఆలా పించే మనోహర
రాగం సుందర సుమధుర జీవన విలాసం.

డాక్టర్ అంజనా శ్రీ
ఖమ్మం భువనగిరి కోట

కళాజీవికి సెల్యూట్

అద్భుత కళాఖండాలను
ఆవిష్కరించిన చిత్రకళా నిపుణుడు
రంగుల లోకపు అనంత యాత్రికుడు
కొలాజ్ చిత్రాల గీతాచార్యుడు
ఖండాంతరాల ఖ్యాతి పొందిన
దాసి చిత్రానికి కాస్ట్యూమ్ డిజైనర్
సాహిత్యం, సాంస్కృతికం
ఆయనకు రెండు కళ్లు
ఫోటోగ్రఫీలో తానొక మేటి
విద్యార్థులను తీర్చిదిద్దిన
మహోన్నత చిత్రలేఖనాచార్యుడు
బహుముఖ ప్రజ్ఞాశాలి, స్థితప్రజ్ఞుడు
జనం మెచ్చిన జర్నలిస్టు
ప్రతిభలో అద్వితీయుడు
ఎందరెందరికో ఆత్మీయుడు
అత్యంత సుమనస్కుడు
సతతం చిరస్మరణీయుడు
సృజన లోకపు సుదర్శనుడు
(ప్రఖ్యాత చిత్రకారుడు, కాస్ట్యూమ్ డిజైనర్ దాసి సుదర్శన్‌కు నివాళి...)

డా. తిరునగరి శ్రీనివాస్
9441464764

మారి చూడండి

రాజకీయ నాయకుల్లారా!
వీధి పోరాటాలు మాని
అభివృద్ధికై పాటుపడండి
ఆనందిస్తారు!
సత్తా అంటే....
సహాయపడే తత్వం
తన్నుకునే తనం కాదు
చూపించండి!
విమర్శల విల్లులు
విసురుకోండి
అల్లరికి ప్రజల చెవులు
చిల్లులు పడుతున్నాయి!
పోరు కాదండీ
మారి చూడండి!
మరో కొత్త లోకాన్ని
సృష్టిస్తారు మీరు!!

జగ్గయ్య.జి
9849525802

మాంసోన్మాదలే

కొట్టు తీసాడు
కత్తి దుసాడు
మేక ఆర్తనాదం విన్న టౌనువాసులు
శ్రద్ధాంజలి ఘటిస్తూ
బ్యాగ్సేతో పాల్గొనుకవర్తో
ఇందులో చాలామది
ధర్మబద్ధ జీవులు
ధర్మశుద్ధ గోవులు
ఖురాన్ చదివినా బైబిల్ పట్టుకున్నా
గీత విన్నా హింసావాదులే
మాంసోన్మాదలే

కోటం చంద్రశేఖర్
9492043348

ఆ 41 కంపెనీల నుంచి 2471 కోట్లు!

ఐటి తదితర ఏజెన్సీ లు దాడి చేసిన ఆ 41 కంపెనీల నుంచి బీజేపీ కి 2471 కోట్ల రూపాయలు ఎలక్ట్రాల్ బాండ్స్ ద్వారా చందా అందింది. చందా ఇవ్వండి! మీ దందా చేసుకోండి! చివరికి లిక్కర్ స్కాం లో అరెస్ట్ అయి జైల్లో ఉండి వచ్చిన, అప్రూవర్ గా మారిన శరత్ చంద్రా రెడ్డి కంపెనీ నుంచి బీజేపీ 55 కోట్ల రూపాయలు ఎలక్ట్రోల్ బాండ్స్ ద్వారా చందా వసూలు చేసింది. ఇలా బీజేపీ కి మొత్తం ఎలక్ట్రోల్ బాండ్స్ ద్వారా 8,256 కోట్ల పార్టీ చందా వసూలు అయ్యింది. చందా వివరాలు రహస్యంగా ఉంటాయి అనేదే ఈ విధానం లో ఉండగా, సుప్రీం కోర్ట్ వివరాలు అడిగినపుడు నాలుగు నెలలు ప్రభుత్వం ద్వారా ఎస్బిఐ సమయం అడిగింది. సుప్రీం కోర్ట్ విషయం మీద సీరియస్ కావడం, ఎన్నికల కమిషన్ వెబ్సైట్ లో ఆ తర్వాత వివరాలు పెట్టడం ద్వారా విషయం బయటకు వచ్చింది.

ఇదంతా జరిగిన 40 రోజుల అనంతరం పీఎం నరేంద్ర మోడీ ఒక ఛానల్ ఇంటర్వ్యూ లో పార దర్శకం గా ఉండాలని, చందా వివరాలు ప్రజలు తెలుసుకోవాలని, ఎలక్ట్రోల్ బాండ్ విధానం తెచ్చాము అని పేర్కొనడం ఎంత పచ్చి అబద్ధమో దేశం చూస్తున్నది. సుప్రీం కోర్ట్ ఇలా ఫండింగ్ వసూలు చేయడమే తప్పు అని రద్దు చేసిన నేపథ్యంలో పీఎం పై విధంగా మాట్లాడడం విస్మయం ఏమి కాదు, పీఎం కు ఇలా మాట్లాడడం అలవాటే, నల్ల ధనం తెచ్చి, పొరులందరి ఖాతాలలో 15 లక్షలు వేస్తామని చెప్పారు మోడీ, అది ఆ తర్వాత వట్టి ముచ్చట అయ్యింది. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తాము అన్నారు, అది కూడ వట్టిదే అయ్యింది. యూపీ లో మాజీ పీఎం, చరణ్ సింగ్ పేరిట రైతులకు మేలు చేసే ప్రత్యేక స్కీము ను అమలు చేసి ప్రతీ జిల్లాకు ఎన్నికోట్లు అవసరం ఉంటే, అన్ని కోట్లు కేటాయిస్తామని పీఎం మోడీ చెప్పారు. ఆ విషయాన్నే ఆ తదుపరి ఎత్తలేదు!

అవినీతి పరులు మోడీ వెంట!

ఇక అవినీతి పరులను వదులను అన్నారు. వారు తన పక్కన కూర్చోడానికి అర్హులే కాదన్నారు. పీకల లోతు శారదా, నారద స్కాంలో ఇరుక్కు పోయిన హేమంత్ బిస్వ శర్మ ను బీజేపీ లో చేర్చుకుని అసోమ్ సీఎం చేసారు. 70 వేల కోట్ల అవినీతి పరుడుగా స్వయంగా పీఎం ఆరోపణలు చేసిన ఒక్క రోజు గ్యాప్ లోనే అజిత్ పవార్ ను తమ కూటమిలో చేర్చుకుని, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం చేశారు. నారాయణ రాణే ను చేర్చుకుని కేంద్ర మంత్రిని చేసారు. జ్యోతి రాధిత్య సింధియా ను చేర్చుకుని,మధ్యప్రదేశ్ లో కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చారు. అందుకు ప్రతిగా సింధియా కు కేంద్ర మంత్రి పదవి ఇచ్చారు.మహారాష్ట్ర లో శివసేన, ఉద్ధవ్ ఠాక్రే ప్రభుత్వం కూల్చి, ఏక్నాథ్ షిండే ను సీఎం చేశారు.చగన్ బుజ్బల్ ను కూడ బీజేపీ లో చేర్చుకున్నారు. ఇవన్నీ మంచి పనులేనా? బీజేపీ లో చేర్చుకోగానే వీరంతా శుద్ధ పూసలు అయిపోయినట్లేనా!కేంద్ర మంత్రులు తోమర్,అజయ్ తేని,బీజేపీ కర్ణాటక మాజీ సీఎం, మహిళా పెహ్ల్వాన్ ల మీద లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ, ఇలా పలు క్రిమినల్ రికార్డు ఉన్న బీజేపీ వారు అందరూ శుద్ధ పూసలేనా? జైల్లో పెట్టిన ఒక ఢిల్లీ సీఎం కేజీరీ వాల్, ఝార?ండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్, తెలంగాణ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తదితరులే అవినీతి పరులా? ఇదేమి నీతి మోదీజీ? పైగా మీరు చేసే రాంగ్ రైట్ ఎలా అయిపోతుంది? మీరు చెప్పే అబద్ధం నిజం ఎట్లా అయిపోతుంది? మోదీజీ చెప్పండి! నోట్ల రద్దు వల్ల ఎవరికి నష్టం, ఎవరికి లాభం జరిగింది? పేదోడు బ్యాంకుల వద్ద లైన్ లు కట్టి ఆగం అయ్యిండు! గొప్పోడు, మీ దోస్తులు గా ప్రచారం లో ఉన్న కార్పొరేట్ లు ఇంటిలో కూర్చుని నల్ల ధనం ను వైట్ చేసుకున్నారు? ఇది నిజం కాదా? నల్ల ధనం పెద్దల కోసమే నోట్ల రద్దు నల్ల ధనం పెద్దలకు ఉపయోగం పడింది!ఇది అబద్ధమా? ఇటీవల సుప్రీం కోర్ట్ మహిళా న్యాయ మూర్తి ఒక కార్యక్రమంలో నోట్ల రద్దు మీద మాట్లాడారు. ఎలక్ట్రోల్ బాండ్స్ ద్వారా రాజకీయ పార్టీ లకు చేరిన నగదు, నల్ల ధనం కాదా? అది వైట్ మనీ అయితే వివరాలు ఇంతకాలం 2017 నుంచి ఎందుకు గొప్యంగా ఉంచారు? చెప్పండి!అబద్ధం రాజ్యం ఏలుతున్నది, ఇది నిజం!అధికారం ఉన్నదని, స్వచ్ఛందంగా పని చేయాల్సిన ఏజెన్సీ ల మీద, సంస్థల మీద తమ గుప్పిటలో పెట్టుకోవడం, విపక్షాలను, అటు పార్లమెంట్‌లో, ఇటు బయట మాట్లాడనీయకుండా, చేస్తున్న ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయమని డిమాండ్ చేయడం తప్పు అయినట్లు, చూడడం, జైల్లో పెట్టడం ప్రజాస్వామ్యం అవుతుందా? రాజ్యాంగం లో మార్పులు చేస్తామని అంటారు. ప్రజాస్వామ్య దేశంగా, ప్రపంచంలో డంకా బజాయిస్తూ, దేశంలో ప్రజాస్వామ్యం ను అధికారం ను అడ్డు పెట్టుకుని తొక్కి, నులిపి వేయడం, బందీగా పెట్టడం ను ఏమనాలి? ఇండియా కూటమి నేతలు రాహుల్ గాంధీ, ఖర్గే, అఖిలేష్ యాదవ్, ఫారుక్ అబ్దుల్లా, తేజస్వి యాదవ్, స్టాలిన్, సీతారాం ఏచురి, డి. రాజా, జైల్లో ఉన్న హేమంత్ సోరెన్,మమతా బెనర్జీ,కేజీరీ వాల్ తదితరులు అన్నట్లు 2024 పార్లమెంట్ ఎన్నికలు ప్రజాస్వామ్యం, భారత రాజ్యాంగం, న్యాయం వర్సెస్ తానా షాహీ, నియంతృత్వ పాలన కు వ్యతిరేకంగా (బీజేపీ) జరుగుతున్నవి.

యువత చేతుల్లో భవిష్యత్తు!

ఇందులో ఎలాంటి అనుమానం లేదు! 35 కోట్లకు పైగా ఉన్న యువతకు, వారి మైండ్ సెట్ కు ఈ ఎన్నికలు ఒక సవాల్, ఉద్యోగులు, రైతులు, మహిళలు, మైనారిటీలు, దళితులు, ఆదివాసీలు అలోచించి ఎటువైపో, ఎందుకోసమో ఆచి తూచి నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఇది! అబద్ధం, నిజం ను తన అధికారం తో ఎలా అణిచి వేస్తుందో చూస్తూ కూడ భరించే, ఓపికగా కూర్చుండే సమయం కాదు! ఇప్పుడు కాకుంటే, మరెప్పుడు కూడ ఈ తరుణం రాదు!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

మంచి పుస్తకానికి 20 ఏళ్లు



బాల సాహిత్యం చదివేవాళ్ళు తగ్గుతున్నట్టే రాసేవాళ్ళు తగ్గుతున్నారు, అయినా ప్రధాన లోపం మాత్రం శ్రద్ధ. ఇప్పటి పిల్లలు ఇంగ్లీష్ మీడియం లో చదువుతున్నా ఎంతో కొంత తెలుగు నేర్చుకుంటారు వారికి తెలుగు సాహిత్యం లో రుచి చూపించడం తల్లిదండ్రుల బాధ్యత. వాసిలోను, రాసిలోనూ తెలుగులో బాల సాహిత్యం తక్కువేమి కాదు. మంచి పుస్తకం, పికాక్ క్లాసిక్స్ వారు పిల్లల కోసం ప్రచురించిన పుస్తకాలు ఎన్నో. విశాలాంధ్ర వారు చాలా బాల సాహిత్యం తెచ్చారు. చిన్న చిన్న పుస్తకాలతో మొదలుపెడితే తెలుగు సాహిత్య సాగరం లోకి దించడం పెద్ద కష్టమేమి కాదు అందరం అలా దించబడ్డ వాళ్ళమే కదా. కేవలం బాల సాహిత్యం మీదనే దృష్టి పెట్టి, విభిన్న రీతిలో కృషి చేస్తున్న సంస్థలలో మంచి పుస్తకం అత్యంత ప్రధానమైంది. దీనికి 20 ఏళ్లు.ఈ రెండు దశాబ్దాల ప్రయాణం లో వారు సాధించిన విజయాలు ఎన్నో.

1976,ఏప్రిల్ 20, న ఆంధ్రజ్యోతి లో నండూరి రామమోహనరావు గారి సంపాదకీయం ప్రభావం మంచి పుస్తకం నిర్వాహకులు కొసరాజు సురేష్ మీద ఉన్నదేమో అనిపిస్తుంది. ఎందుకంటే ఆ సంపాద కీయంలో పేర్కొన్న అంశాలనే దాదాపుగా వీరు తమ మార్గదర్శకాలు గా పెట్టుకున్నారు అని అనిపిస్తుంది కూడా. నండూరి రామమోహనరావు గారు ఆ సంపా ద కీయం లో పేర్కొన్న అంశాలు ఏమిటంటే .... మనకున్న బాల వ్యాయం రాజకుమారులు, రాజకుమార్తెలు, మాంత్రికులు, వారి ప్రేమలకు, సాహసాలకు, మాయలకు సంబంధించిన కథలు, లేదా, భారత భాగవతాది పురాణాల నుంచి సేకరించి రాసిన కథలు.ఈనాటికీ బాలసాహిత్యం పేరుతో ఇవే ఎక్కువగా వెలువడుతున్నాయి. కేవలం ఉబుసుపోకకు చదువుకొనడానికి తప్ప మరి దేనికీ పనికిరాని ఇట్టి సాహిత్యమే ఎక్కువగా వస్తున్నది. ఈ విధమైన సాహిత్యం అసలే రాకూడదని మా అభిప్రాయం కాదు. కాని, పిల్లల మనస్సులకు ఉల్లాసాన్ని చేకూర్చడానికి ఉద్దేశించిన సాహిత్యంతో పాటు, వారి మనస్సులకు వికాసాన్ని కలిగించగల రచనలు ఎందుకు రావడం లేదన్నదే మా బాధన్నారు. మంచి పుస్తకం వారు కూడా సరిగ్గా ఇదే రీతిలో ఆలోచించి వారికున్న పరిధిలో విభిన్న మైన పుస్తకాలు తీసుకువచ్చి నవ్య పంథాకు శ్రీకారం చుట్టారు.

ఇదే సంపాదకీయం లో నండూరి వారు ఇది వైజ్ఞానిక యుగం. ఈ యుగ ప్రభావం మన నిత్య జీవితంపై విశేషంగా పడుతున్నది. కానీ, మన బాలవ్యాయాన్ని పరికిస్తే, అసలు ఈ యుగంలో మనం నివసిస్తున్నామనే విషయమే పిల్లలకు తెలియకుండా జాగ్రత్త పడుతున్నామా అనిపిస్తుంది. ఈనాడు రైళ్ళు, బస్సులు, కార్లు, సైకిళ్ళు మొదలైన ప్రయాణ సాధనాలు లేనిదే రోజు గడవదు. టెలిఫోన్, టెలిగ్రాఫ్,రేడియో,సినిమా –ఇట్టి సాంకేతిక పరికరాలు లేనిదే పూట గడవదు. ఒకప్పుడు పాశ్చాత్య సామ్రాజ్యాల స్థానంలో ఈనాడు ఎన్నో స్వతంత్ర దేశాలు అవతరించాయి. దేశాల మధ్య, జాతుల మధ్య సంబంధాలు పెరుగుతున్నాయి. ఈ సంబంధాల ప్రభావం మన నిత్యజీవితంపై పడుతున్నది. శాఖోపశాఖలుగా విస్తరించిన విజ్ఞానశాస్త్రాలు అపారవేగంతో పురోగమిస్తున్నాయి. మానవులు చంద్రమండలంలోకి వెళ్లి తిరిగివచ్చారు. దూరగ్రహాలను చేరడానికి ప్రయత్నిస్తున్నారు.

ఈ విధంగా, మన కళ్ళ ఎదుట ఎన్నెన్నో అపూర్వ సంఘటనలు జరిగిపోతున్నాయి. వీటిని గురించి తెలుసుకోవాలన్న కుతూహలం బహుశా ప్రతి బాలునికి, ప్రతి బాలికకు సహజంగా ఉంటుంది. ఈ కుతూహలాన్ని తీర్చగల ప్రాథమిక సాహిత్యం–బేసిక్ లిటరేచర్ మనకు ఏ పాటిగా వున్నదని ప్రశ్న వేసుకుంటే, దాదాపుగా లేదనే సమాధానం వస్తుందంటారు. మన రచయితలు ఈ విధమైన సాహిత్యం జోలికి పోరు. ఇట్టి సాహిత్య సృష్టి శ్రమతో కూడినపని. బహుశా దీనిపట్ల ఆదరం తక్కువ అని, దీనికి ప్రతిఫలం కూడా తక్కువ అని భయం కూడా ఉండవచ్చు. ప్రచురణకర్తలు కూడా ఇట్టి సాహిత్యాన్ని ప్రచురించడానికి ముందుకు రారు. వారికి కూడా బహుశా రచయితలకున్న భయాలవంటివే ఉండవచ్చు. కనుకనే మనకు బాలవ్యాయం అనగానే జానపద సాహిత్యాన్ని పోలినదే ఎక్కువగా వస్తున్నదన్నారు.

దీనిలోని మర్మం మంచి పుస్తకం అర్థం చేసుకుని సారాన్ని వంటబట్టించుకుంది. అప్పటికంటే ఇప్పుడు టెక్నాలజీ పెరిగింది. ఆ సంపాద కీయం రాసే నాటికి టివి లేదు. కంప్యూటర్ తెలియదు. ఇంటర్నెట్ అంటే ఏమిటో...ఇక ప్రపంచ, దేశ రాజకీయ పార్టీలు, పరిస్థితులు కూడా ఊహించని మార్పులు చేర్పులు చోటు చేసుకున్నాయి. తెలుగు లో చదువులు పలచ బడ్డాయి. ఉద్యోగం ఉపాధి కోసం ఇంగ్లీష్ మీడియం వైపు మోజు పెరిగింది. అయినప్పటికీ పిల్లల లో పుస్తకాల పట్ల ప్రేమ, వారి పఠనా సామర్థ్యం పెంచటం కోసం మంచి పుస్తకం చేసిన కృషి మహత్తర మయింది.ఎందరికో స్ఫూర్తి నిచ్చింది. మార్గదర్శనం చేసింది మరెందరికో. రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ మొన్న మద్రాసులో ఒక సభలో ప్రసంగిస్తూ, బాలబాలికలను బాధ్యతాయుతులైన పౌరులుగా తీర్చిదిద్దగల సాహిత్యం ఎక్కువగా రావాలని, అట్టి సాహిత్య సృష్టికి రచయితలు కృషి చేయాలని, విజ్ఞప్తి చేసారు. ఈ విజ్ఞప్తి సఫలం కావడానికి కేవలం రచయితల కృషి మాత్రమే చాలదు. లాభార్జనే ప్రధానమైన ప్రయివేట్ రంగంపై పూర్తిగా ఆధారపడి కూడా ప్రయోజనం లేదు. ప్రభుత్వం కూడా తన వంతు బాధ్యతను నెరవేర్చాలి. ఈ బాధ్యతా అకాడమీల ద్వారా నిర్వహించవచ్చు. ఇటీవల మన రాష్ట్రంలో బాలల అకాడమీని నెలకొల్పారు. బాలల మనోవికాసానికి దోహదం చేయగల సాహిత్యాన్ని విరివిగా, చౌకగా, ఆకర్షనీయంగా ప్రచురించి, అందజేయడానికి ఈ అకాడెమీ ఎందుకు కృషి చేయరాదు? ఇందుకోసం ఒక ప్రత్యేక సంస్థను ఎందుకు నెలకొల్పరు? ఏమిటి, ఎవరు, ఎప్పుడు, ఎక్కడ, ఎందుకు – వీటిని ప్రశ్నా పంచాకంగా పేర్కొంటారు. తమ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని చూస్తున్నప్పుడు ప్రతి బాలునిలో, బాలికలో సహజంగా ఉదయించే ప్రశ్నలివి. వీటికి సమాధానాలు చెప్పి బాలబాలికల కుతూహలాన్ని తీర్చగల సాహిత్యం మనకి సమృద్ధంగా రావాలి. కుతూహలాన్ని సకాలంలో సక్రమంగా తీర్చకపోతే, అది అసలే అణగారిపోతుంది.

- గోపీ చంద్

పండించడానికి నెలలు ...పడేయడానికి సెకెన్లు..!!!

సకల జీవరాశుల మనుగడకు ఆహారం తప్పనిసరి. అటువంటి ఆహారాన్ని వృధా చేయడం బాధ్యతారహితమైన చర్య. ఆహార వ్యర్థాలు తీవ్రమైన ఆర్థిక, సామాజిక పర్యావరణ పరిణామాలతో కూడిన ప్రపంచ సమస్య. ప్రతిరోజూ తినదగిన ఆహారాన్ని టన్నుల కొద్దీ పారబ్రోస్తాం. ఇది నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద పర్యావరణ ఆర్థిక సవాళ్లలో ఒకటి. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు ఆకలితో అలమటిస్తున్నప్పుడు ఏటా ఆహారం వృథా కావడం మానవాళికి సిగ్గుచేటు. ఆహార వ్యర్థాలను తగ్గించి ఆకలితో ఉన్న వారికి అందజేయడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తెరగాలి. 2022లో ప్రపంచ వ్యాప్తంగా 1.05 బిలియన్ టన్నుల ఆహార వ్యర్థాలు (తినదగిన పదార్థాలతో సహా) ఉత్పత్తి చేయబడ్డాయి. ప్రపంచ వ్యాప్తంగా 783 మిలియన్ల మంది ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. జనాభాలో మూడవ వంతు ఆహార అభద్రతను అనుభవిస్తున్నారు. ఇది మొత్తం ఆహార పదార్థాలలో 19 శాతంగా ఉంది. గృహాల ద్వారా రోజుకు సుమారు ఒక బిలియన్ భోజనం వృధా అవుతుంది. వినియోగదారులకు అందుబాటులో ఉన్న మొత్తం ఆహారంలో దాదాపు ఐదవ వంతు వృధా అవుతుంది. సగటున ప్రతీ వ్యక్తీ 79 కిలోల ఆహారాన్ని వృధా చేస్తున్నారు. వృథాలో పావు శాతం ఆదా చేస్తే ప్రపంచ వ్యాప్తంగా ఆకలితో జీవిస్తున్న 870 మిలియన్ల మందికి ఆహారాన్ని అందించవచ్చు.

తినడానికి వీలుగా ఉండి కూడా తినకుండా విస్మరించబడిన లేదా విసిరేసిన ఏవైనా ఆహార పదార్థాలను ఆహార వ్యర్థాలని అంటారు. యు.యన్.ఇ.పి – యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రాం మార్చ్ 27 తేదీన విడుదలచేసిన ఆహార వ్యర్థాల సూచిక 2024 ప్రకారం ఆహార వ్యర్థాలు 60 శాతం గృహాల నుండి, 28 శాతం ఆహార సేవారంగం నుండి, 12 శాతం రిటైల్ రంగం నుండి వస్తున్నాయి. ఇవి వరుసగా 631మి.ట, 290.మి.ట, 131 మి. ట గా ఉన్నాయి.(మి.ట అంటే మిలియన్ టన్నులు) ప్రపంచంలోని వార్షిక తలసరి ఆహార వృధా 132 కిలోలుగా ఉంది. ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యం 12.3 అనేది 2030 నాటికి రిటైల్ మరియు వినియోగదారు స్థాయిలలో తలసరి ప్రపంచ ఆహార వ్యర్థాలను సగానికి తగ్గించాలని లక్ష్యించింది. చాలా దేశాలు యస్డిజి 12.3 చేరుకోడానికి తగిన వ్యవస్థలు కలిగి లేవు. నాలుగు జి20 దేశాలు (ఆస్ట్రేలియా, జపాన్, యుకె, అమెరికా) యూరోపియన్ యూనియన్ మాత్రమే 2030కి పురోగతిని ట్రాక్ చేయడానికి తగిన ఆహార వ్యర్థాల అంచనాలను కలిగి ఉన్నాయి. కెనడా, సౌదీ అరేబియా తగిన గృహ అంచనాలను మాత్రమే కలిగి ఉన్నాయి. బ్రెజిల్ అంచనా 2024 చివరిలో అంచనా వేయబడింది. ఆహార వ్యర్థాలు కేవలం సంపన్న దేశం సమస్య మాత్రమే కాదు. గృహ ఆహార వ్యర్థాల స్థాయిలు అధిక–ఆదాయ, ఎగువ–మధ్య మరియు దిగువ–మధ్య–ఆదాయ దేశాలలో సగటున తలసరి 7 కిలోల చొప్పున తేడాను కలిగి ఉన్నాయి. తాజా ఆహార పదార్థాలను ఎక్కువగా వినియోగించడం, బలమైన కోల్డ్ స్టోరేజ్ వ్యవస్థకు లేకపోవడం, అధిక ఉష్ణోగ్రతలు, కరువులు వలన ఆహారాన్ని సురక్షితంగా నిలువా చేయలేకపోవడం వంటి కారణాల వలన ఉష్ణ దేశాల గృహాలలో తలసరి ఆహార వ్యర్థాలను ఎక్కువగా ఉత్పత్తి చేస్తున్నాయి. ఆహార నష్టం, వ్యర్థాలు వార్షిక గ్లోబల్ గ్రీన్‌హౌస్ గ్యాస్ ఉద్గారాలలో 8–10 శాతం ఉత్పత్తి చేస్తున్నాయని ఇవి విమానయాన రంగం కంటే దాదాపు 5 రెట్లు ఎక్కువని ఇటీవల డేటా తెలియజేస్తుంది. పెంపుడు జంతువులు, పశువులు మొదలైనవి అందుబాటులో ఉండడం వలన గ్రామీణ ప్రాంతాలు సాధారణంగా తక్కువ ఆహారాన్ని వృధా చేస్తున్నాయి. 2022 నాటికి కాబో వెర్డే, చైనా, నమీబియా, సియెర్రాతో సహా కేవలం 21 దేశాలు మాత్రమే జాతీయ వాతావరణ ప్రణాళికలు కలిగివున్నాయి. పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్యాలు ఆహార వ్యర్థాలు తగ్గించే ఫలితాలను అందించే ఒక ముఖ్య సాధనం.

మన దేశంలో ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ వేసిన అంచనా ప్రకారం భారతదేశంలో ఉత్పత్తి చేయబడిన ఆహారంలో దాదాపు 40 శాతం ఆహారం అసమర్థమైన సరఫరా గొలుసు వ్యవస్థ కారణంగా ప్రతి సంవత్సరం వృధా అవుతుంది. విడ్డూరం ఏమిటంటే ఆహారం వినియోగదారునికి చేరకముందే నష్టం జరుగుతుంది. భారతదేశం మొత్తం యునైటెడ్ కింగ్‌డమ్ వినియోగించే దానికంటే ఎక్కువ పండ్లు కూరగాయలను వృధా చేస్తుంది. ఆస్ట్రేలియా ఉత్పత్తి చేసే దానికంటే ఎక్కువ ధాన్యాలను

వృధా చేస్తుంది.

జిడిపిలో దాదాపు 1% ఆహార వృధా రూపంలో క్షీణిస్తోంది . వ్యవసాయ మంత్రిత్వ శాఖ ప్రకారం ప్రతి సంవత్సరం ఉత్పత్తి చేయబడిన రూ.50,000 కోట్ల విలువగల ఆహారం వృధా అవుతుంది. దేశంలో దాదాపు 23 కోట్ల మంది దారిద్ర్య రేఖకు దిగువన నివసిస్తున్నారు. జనాభాలో 15% మంది ప్రతిరోజూ ఆకలితో అలమటిస్తున్నారు. నలుగురి పిల్లలలో ఒకరు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. దాదాపు 3000 మంది ప్రతిరోజు సరైన ఆహారం లేని కారణంగా అనారోగ్యంతో మరణిస్తున్నారు.

ఆహార నష్టం లేదా వ్యర్థాలు ఎక్కడ ఎక్కువ..?

ఆహార వ్యర్థాలు ప్రధానంగా ఉత్పత్తి, ప్రాసెసింగ్, నిల్వ సమయాలలో జరుగుతుంది. ఇళ్లలో , వివాహాలు, పార్టీలు జరిగేటప్పుడు, హోటల్లలో, ప్రయాణాలు చేసేటప్పుడు ఎక్కువగా వ్యర్థాలు ఉత్పత్తి అవుతాయి. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి చేయబడిన ఆహారంలో మూడింట ఒక వంతుకు పైగా వృధా అవుతుందని అంచనా వేయబడింది.

జీవ పర్యావరణాలపై ప్రభావం:

ఆహారం ఉత్పత్తి చేయడానికి మంచి నీరు, భూమి, శ్రమ అవసరం. ఆహారాన్ని వృధా చేసామంటే వీటిని కూడా వృధా చేసినట్లే...! ఈ వినియోగించని ఆహార పదార్థాలు ప్రపంచవ్యాప్తంగా 8–10% కార్బన్ ఉద్గారాలకు కారణమవుతున్నాయి. ఇవి ప్రతి సంవత్సరం పర్యావరణంలోకి 3.3 బిలియన్ టన్నుల గ్రీన్హౌస్ వాయువులను విడుదల చేస్తాయి. పల్లపు ప్రదేశాలలో కుళ్ళిన ఆహారాలు నుండి విడుదలయ్యే మీథేన్ కార్బన్ డయాక్సైడ్ కంటే మరింత శక్తివంతమైన గ్రీన్‌హౌస్ వాయువు. ఇది మానవాళికి క్యాన్సర్, శ్వాసకోశవ్యాధులు వంటి వ్యాధులు రావడానికే కాకుండా అంగ వైకల్యంతో పిల్లలు పుట్టడానికి కారకం కూడా. ఆహార వ్యర్థాలు కుళ్ళడం వలన విడుదలయ్యే 10% గ్రీన్హౌస్ వాయువులు ఓజోన్ పొరకు హాని కలిగిస్తున్నాయి. ఇంకా పర్యావరణ పరంగా మొక్కలు జంతుజాతుల క్షీణత జరిగి దాదాపు 70% జీవ వైవిధ్య నష్టానికి ఈ ఆహారవ్యర్థాలు పరోక్షంగా కారణమవుతున్నాయి. చెత్తాచెదారం పల్లపు ప్రదేశాల్లోకి వెళ్ళడం వలన నీటి కాలుష్యం జరుగుతుంది.

ఆహార వృధాను ఎలా తగ్గించాలి?

పోషకమైన, ఆరోగ్యకరమైన స్థిరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేసే వ్యవస్థను కలిగి ఉండాలి. అవసరమైనప్పుడు మాత్రమే అవసరమైన పరిమాణంలో ఆహారాన్ని కొనుగోలు చేయాలి. ఆహారాన్ని సరిగ్గా భద్రపరచాలి. మిగిలిపోయిన ఆహారాన్ని తిరిగి ఉపయోగించడం, అదనపు ఆహారాన్ని అవసరమైన వారికి అందించడం, ఫుడ్ బ్యాంకులకు పంపించడం మొదలైనవి చేయాలి. ఆహార వ్యర్థాలు మట్టిని పోషకాలతో సుసంపన్నం చేస్తాయి కావున మిగిలిన ఆహార వ్యర్థాలను కంపోస్టింగ్ చేయాలి. ఒక ఇంటి కంపోస్టింగ్ ద్వారా 150 కిలోల వరకు ఆహారవ్యర్థాలను నివారించవచ్చు. పండ్లు వంటి వాటిని నిలవాచేయడానికి శీతల గిడ్డంగులును నెలకొల్పాలి. నిలవాకు శాస్త్రీయ పద్ధతులను పాటించాలి.

- జనక మోహన రావు దుంగ
శ్రీకాకుళం
ఆంధ్రప్రదేశ్
8247045230

నీరు చేయకండి వృధా

అవుతుంది వృధ
నేడు కర్ణాటక
మొన్న లతూర్
ఎన్నో సజీవ సాక్షాలు
చుక్క చుక్క ఒడిసి పట్టు
నీరు సార్వత్రిక ద్రావణి
సకల జీవుల మనుగడకు
ప్రాణాదారం
నేటి అజాగ్రత్త రేపటికి ముప్పు
నేటి జాగ్రత్త రేపు తప్పు ముప్పు
నీటి పొదుపు రేపటికి మలుపు

ఉమాశేషారావు వైద్య
9440408080

పల్లె సీమలు

పచ్చని పైరుల కోకకట్టే
పశుసంపదతో అలరాడే
వావి వరసల మురళీ గానమే
సంస్కృతి సంప్రదాయాల కనుల పంటే
అమాయకత్వం తొంగి చూసే
అచ్చమైన ఆప్యాయతలు గుబాళించే
స్వచ్ఛమైన పల్లెసిమలకు ఆనవాళ్లు ఇవే

- గాదిరాజు రంగరాజు, న్యూ జెర్సీ నుంచి

భాషితం

మాటలు తేనియ ఊటలు
మాటలు విస్ఫోటనాల
మంటల ఏరుల్
మాటలు చేతన పాటలు
మాటలు మాటాడె మనిషి
మార్పుకు తూర్పే

- రేడియమ్
291527757

ఆర్టీసీల పరిరక్షణకు ఏఎస్ఆర్టీయూ కృషి అభినందనీయం

- టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్
- బస్ భవన్‌లో ఏఎస్ఆర్టీయూ స్టాండింగ్ కమిటీ సమావేశం

హైదరాబాద్ ఏప్రిల్ 02 (జనం సాక్షి)

హైదరాబాద్ బస్ భవన్‌లో మంగళవారం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండర్‌టేకింగ్స్ (ఏఎస్ఆర్టీయూ) ఆధ్వర్యంలో 210వ ప్రైస్ రివిజన్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. ఏఎస్ఆర్టీయూ స్టాండింగ్ కమిటీ(స్టోర్స్ అండ్ కాంట్రాక్ట్స్) చైర్మన్, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 18 రాష్ట్రాల ఆర్టీసీలకు చెందిన ఎక్స్‌పర్ట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. బస్సుల విడిభాగాల ధరల నిర్ణయం, కొనుగోలు పాలసీ, కొత్త వెండర్ల నియామకం, తదితర అంశాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. బస్సుల విడిభాగాలకు చెందిన 15 గ్రూప్‌లకు సంబంధించిన ధరలను నిర్ధారించారు. ఈ సందర్భంగా ఏఎస్ఆర్టీయూ స్టాండింగ్ కమిటీ చైర్మన్, టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ మాట్లాడుతూ.. ప్రజా రవాణా వ్యవస్థ ప్రాముఖ్యతను గుర్తించి ఆర్టీసీల పరిరక్షణ కోసం ఏఎస్ఆర్టీయూ కృషి చేస్తుండటం అభినందనీయమని అన్నారు. దేశంలో ప్రజా రవాణా వ్యవస్థ వృద్ధి చెందడానికి మంచి అవకాశాలున్నాయని, అందుబాటులో ఉన్న వనరులతో ప్రజలకు మెరుగైన నాణ్యమైన సేవలందించాలన్నారు. కీలకమైన స్టాండింగ్ కమిటీకి తనను చైర్మన్‌గా ఎన్నికైనందుకు తనకెంతో సంతోషంగా ఉందన్నారు. ఏఎస్ఆర్టీయూ నిర్ధారించి సిఫారసు చేసిన రేట్ కాంట్రాక్ట్ ప్రకారం ఏకరీతి ధరలకు కొనుగోలు చేస్తే తక్కువ ధరకే నాణ్యమైన విడి భాగాలు లభిస్తాయని చెప్పారు. ఏఎస్ఆర్టీయూ రేట్ కాంట్రాక్ట్‌ను అమలు చేస్తే కొనుగోళ్లలో పారదర్శకత ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో బస్సుల స్పేర్ పార్ట్స్ కొనుగోళ్లకు సంబంధించి సుదీర్ఘంగా చర్చ జరిగిందని, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, తదితర ఆర్టీసీలకు చెందిన అధికారులు విలువైన సలహాలు, సూచనలు ఇచ్చారని చెప్పారు. వచ్చే నెలలో జరిగే సమావేశంలో వాటిపై చర్చించి రెండేళ్ల పాటు అమలయ్యే ఏకరీతి ధరలను స్టాండింగ్ కమిటీ నిర్ధారిస్తుందని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ఒకటే రేట్ కాంట్రాక్ట్ ను నిర్ధారించించడం వల్ల ఆర్టీసీలకు సమయం ఎంతో ఆదా అవుతుందని అన్నారు. ప్రజా రవాణా వ్యవస్థకు మేలు చేసే రేట్ కాంట్రాక్టును దేశంలోని ప్రతి ఆర్టీసీ సంస్థ విధిగా అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్ఆర్టీయూ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సూర్యకిరణ్, డైరెక్టర్ ఆర్ఆర్‌కే కిషోర్, టీఎస్ఆర్టీసీ సీఎంఈ రఘునాథరావుతో పాటు 18 రాష్ట్రాల ఆర్టీసీలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభివృద్ధే జేబీ గ్రూప్ ఎడ్యూకేషనల్ సంస్థ కృషి

- జేబీ గ్రూప్ విద్యా సంస్థల కార్యదర్శి జే.వి. కృష్ణారావు
- జేబీ విద్యా సంస్థల్లో 27 కంపెనీ సంస్థల సీఈవోలతో ఉద్యోగ ఒప్పందాలు

మొయినాబాద్, ఏప్రిల్ 02, (జనం సాక్షి):

తెలంగాణ రాష్ట్రంలో ఇంక్యూబేషన్ యాక్సిలరేషన్ సమావేశం జేబీ గ్రూప్ విద్యా సంస్థల్లో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని జేబీ గ్రూప్ విద్యా సంస్థల కార్యదర్శి జే.వి. కృష్ణారావు అన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అమ్లాపూర్ చౌరస్తాలో గల జేబీ విద్యా సంస్థల్లో సోమవారం టీ-హబ్ సహకారంతో తెలంగాణ రాష్ట్ర ఇంక్యూబేషన్యాక్సిలరేషన్ ఒప్పంద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ 27 కంపెనీ సంస్థల సిఈవోలతో పాటు ఇంక్యూబేషన్ సంస్థతో టైఅప్ అయి ఒప్పంద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన ఒప్పంద కార్యక్రమంలో ఆయా సంస్థలకు చెందిన 27 మంది సీఈవోలతో పాటు ఇంక్యూబేషన్ సంస్థ వారు పాల్గొన్నారు. కళాశాల కార్యదర్శి జేవి కృష్ణారావుతో ఒప్పందం నిర్వహించి సంతకాలు చేశారు. కృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి దిశలో భాగంగా వివిధ సంస్థలతో ఒప్పందాలు చేసుకోని వారికి ఉద్యోగ రిత్య ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నామని సూచించారు. జేబీ విద్యా సంస్థ విద్యార్థుల ఉపాధి కోసం ఎల్లవేలల కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యలో రాణిస్తున్నప్పుడు వారి భవిష్యత్తు కోసం తమ జేబీ గ్రూప్ విద్యా సంస్థ ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేబీ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమాచారి, డాక్టర్ సృజన, ఆయా కళాశాలల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మొట్టమొదటి తెలుగు చాప్టర్ 'బీఎన్ఐ అక్షర' ప్రారంభం

తెలుగు బాషలో వ్యాపార లావాదేవీలు

హైదరాబాద్, ఏప్రిల్ 2, (జనం సాక్షి):

తెలుగు బాషలో వ్యాపార లావాదేవీలు జరుపు కునేందుకు వీలుగా బీఎన్ఐ హైదరాబాద్ ఆధ్వర్యంలో తెలుగు చాప్టర్ 'బీఎన్ఐ అక్షర'ను నాగోల్‌లోని ఎస్వీఎం గ్రాండ్ హొటల్‌లో మంగళవారం ప్రారంభించారు. వివిధ వ్యాపార వర్గాలకు చెందిన నలభై ఆరు మంది వ్యవస్థాపక సభ్యులుగా ఉన్నారు. ప్రపంచంలోని మొట్ట మొదటి తెలుగు చాప్టర్ ఇది. బీఎన్ఐ అక్షర ప్రతి మంగళవారం నాగోల్ ఏరియాలో రిఫరల్స్, వ్యాపా రాన్ని మార్పిడి చేసుకోవడానికి సమావేశం నిర్వహిం చనుంది. తెలుగు చాప్టర్ సభ్యులు తమ వ్యాపార సంభాషణలు, లావాదేవీలు తెలుగు భాషలో కమ్యూ నికేట్ చేయడానికి, నిర్వహించడానికి వీలు కల్పిస్తుంది. ఈ సమావేశంలో 46 మంది సభ్యులు తమ వ్యాపా రాలు, సేవలను పరిచయం చేసుకున్నారు. 80 మంది వ్యాపార రిఫరల్‌లను పరస్పరం మార్చుకున్నారు. బీఎన్ఐ హైదరాబాద్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా కోడ్ ఆఫ్ ఎథిక్స్‌పై ప్రమాణం చేయిం చారు. వేణుగోపాల్ రావు పీచారా, నాగేంద్ర కుమార్ ఒక్కొక్కరు ఆరుగురికి పైగా సభ్యులను చాప్టర్‌లో చేర్చా రు. గోల్డ్ పిన్‌ను అందించారు. బీఎన్ఐ గోల్డ్ క్లబ్‌లో భాగమయ్యారు. ఇది అతిపెద్ద దాతల ఎలైట్ క్లబ్. వివిధ రంగాలకు చెందిన 128 మంది వ్యాపారవేత్తలు ఈ సమావేశానికి విజిటర్స్‌గా హాజరయ్యారు. వీరిలో చాలా మంది చాప్టర్‌లో చేరడానికి ఆసక్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఎన్ఐ హైదరాబాద్ రీజి యన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా మాట్లాడుతూ వ్యాపారవేత్తలు మాతృభాష అయిన తెలుగులో తమ వ్యాపార విషయంలో మాట్లాడటం, లావాదేవీలు జరపడం ఈజీగా ఉంటుందన్నారు. బీఎన్ఐ సమావే శాలు ఆంగ్లంలో ఉండటంతో ఈ భాషపై పట్టులేని వారు బీఎన్ఐలో చేరడానికి ఆసక్తి చూపడం లేదన్నా రు. కమ్యూనికేషన్ గ్యాప్ కారణంగా ఇతర సభ్యులతో కలవడానికి భయపడుతున్నారని చెప్పారు. ఈ సమ స్యను అధిగమించడానికి తెలుగు చాప్టర్ ప్రారం భించామని తెలిపారు.

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి అయోధ్యకు తొలి విమాన సర్వీస్



శంషాబాద్, ఏప్రిల్ 2 (జనం సాక్షి)

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి స్పైస్జెట్‌తో అయోధ్యకు మంగళవారం కొత్త విమాన సర్వీసులను జీఎంఆర్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ సంస్థ ప్రారంభించింది. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి అయోధ్యకు ఎస్‌జీ 611 విమానం 10:45 గంటలకు బయలుదేరి 12:45 గంటలకు అయోధ్యకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఎస్‌జీ 616 విమానం అయోధ్య నుంచి 13:25 గంటలకు బయలుదేరి 15:25 గంటలకు శంషాబాద్ చేరుకుంటుంది. ఈ నాన్ - స్టాప్ ఫ్లైట్ సర్వీస్ ప్రతి మంగళ, గురు, శనివారాల్లో ప్రయాణికులకు అందుబాటులో ఉంటుంది. జీఎంఆర్ శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లిమిటెడ్ సిఇఒ ప్రదీప్ పణికర్ మాట్లాడుతూ..''అయోధ్య నగరం మరియు సమీపంలోని సాంస్కృతిక మరియు పుణ్యక్షేత్రాలను సందర్శించాలనుకునే ప్రయాణికలకు ఈ కొత్త సేవను ప్రవేశపెట్టడం మాకు సంతోషంగా ఉందన్నారు. విమానయాన సంస్థలతో కలిసి ప్రయాణికలకు మెరుగైన సేవలు అందిస్తూ శంషాబాద్ విమానాశ్రయం తమ మార్గాలను విస్తరించేందుకు నిరంతరంగా కృషి చేస్తోందన్నారు. పవిత్ర నగరంగా గుర్తింపు పొందిన, శ్రీరాముడి జన్మస్థలంగా పూజలందుకుంటున్న అయోధ్యకు మతపరమైన, చారిత్రక ప్రాముఖ్యత ఉందన్నారు.

పార్లమెంటరీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి

వికారాబాద్, రూరల్ ఏప్రిల్ 2 (జనం సాక్షి)

పార్లమెంటరీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పార్లమెంటరీ ఎన్నికల పోలింగ్ నిర్వహణపై ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ శిక్షణ కేంద్రాలను సందర్శించిన సందర్భంగా పిఓలు, ఏపిఓ పోలింగ్ ప్రక్రియపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..పోలింగ్‌ను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లకు తావునీయకుండా సమర్థవంతంగా పని చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ నియమావళిని అనుసరించి విధులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన హ్యాండ్ బుక్ లెట్స్‌ను క్షుణ్ణంగా చదివి పోలింగ్ విధానాన్ని తెలుసుకోవాలని, ఇంకా ఏవైనా అనుమానాలు ఉన్నట్లయితే మాస్టర్ ట్రైనర్లను సంప్రదించి అనుమానాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల విధి నిర్వహణలో పనిచేసే అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పనిచేసే సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించి ఎన్నికలు సజావుగా జరిగేలా సంసిద్ధం కావాలని కలెక్టర్ తెలిపారు. గత అసెంబ్లీలో పనిచేసిన అనుభవంతో పార్లమెంటు ఎన్నికల్లో కూడా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, మండల తహసిల్దార్ లక్ష్మీనారాయణ, మాస్టర్ ట్రైనర్లు రామ్ రెడ్డి, వీరకాంతం తదితరులు ఉన్నారు.

ఎన్నికల దృష్ట్యా అంతరాష్ట్ర సరిహద్దుల్లో పోలీస్ బందోబస్తు

బళ్లారి రేంజ్ ఐజి బిఎస్. లోకేష్ కుమార్, జోన్-7

జోగులాంబ డిఐజి ఎల్ఎస్. చౌహాన్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

రానున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేందుకు ఇరు రాష్ట్రాల (తెలంగాణ, కర్ణాటక) సరిహద్దు పోలీసులు సమిష్టి కృషితో ముందుకు వెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు బళ్లారి రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ బిఎస్. లోకేష్ కుమార్, జోన్-7 జోగులాంబ డిఐజి ఎల్ఎస్.చౌహాన్‌లు తెలిపారు. అంతరాష్ట్ర సరిహద్దు పోలీసుల మధ్య భద్రతా ఏర్పాట్లపై మంగళవారం మహబూబ్ నగర్‌లోని జోన్ 7 జోగులాంబ డిఐజి కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ , కర్ణాటక రాష్ట్ర సరిహద్దు జిల్లాలుగా ఉన్న నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ఇరు రాష్ట్రాల సరిహద్దు పోలీసులు సమన్వయంగా పని చేసి, సరిహద్దుల వద్ద పటిష్టమైన భద్రత చర్యలు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలోని సరిహద్దు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మద్యం, నగదు నియంత్రణ పై చేపట్టాల్సిన చర్యలపై పోలీసు అధికారులు పలు సూచనలు చేశారు . ప్రధానంగా అంతరాష్ట్ర, అంతర్ జిల్లా పోలీస్ ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో 24/7 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టేలా అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. సరిహద్దులో పటిష్ట నిఘా పెట్టడంతో పాటు మద్యం, నగదు సరఫరాపై నియంత్రణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నియంత్రణకు ఇరు రాష్ట్రల పోలీసులు పరస్పరం సమాచార మార్పిడితో కట్టడి చేయాలన్నారు. ఎన్నికల నియమావళి పరిరక్షణే ధ్యేయంగా సరిహద్దు పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్, గద్వాల జిల్లా ఎస్పీ రితిరాజ్, నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం, రాయచూరు ఎస్పీ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం తగదు

- 9 నెలలుగా డైట్ బిల్లులు విడుదల చేయకపోతే ప్రభుత్వ హాస్టళ్లు ఎలా నిర్వహించాలి?
- ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా 42వ మహాసభలో రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు

హైదరాబాద్ ఏప్రిల్ 02 (జనం సాక్షి)

హైదరాబాద్ జిల్లా ఎస్ఎఫ్ఐ 42వ మహాసభలు సుందరయ్య విజ్ఞాన కేంద్రం కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభల ప్రారంభం సందర్భంగా 'స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం" జెండాను ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు లెనిన్ గువేరా ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన ప్రారంభ సభలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు మాట్లడుతూ గత 9 నెలలుగా ప్రభుత్వం డైట్ బిల్లులు ఇవ్వడం లేదనీ, డైట్ బిల్లులు ఇవ్వకుండా సంక్షేమ వసతి గృహాలను ఎలా నిర్వహించాలని ప్రశ్నించారు. బిల్లుల మంజూరు కేవలం తెల్ల పేపర్లలో చూసుకోవడానికే కనిపిస్తున్నాయనీ, సంక్షేమ వసతి గృహాల అధికారుల అకౌంట్లలో డబ్బులు ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా డైట్ బిల్లులు సకాలంలో ఇవ్వని కారణంగా సంక్షేమ వసతి గృహాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహార భోజనం అందించడానికి వసతి గృహాల అధికారుల దగ్గర డబ్బులు లేని కారణంగా రెగ్యులర్ మెనూ ఇంప్లిమెంట్ చేయడానికి ఆటంకాలు ఏర్పడుతున్నాయనీ, పౌష్టిక విలువలు లేని ఆహారం కారణంగా విద్యార్థుల ఆరోగ్యం కుంటు పడుతుందన్నారు. 7 వేల కోట్లకు పైగా స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలున్నాయనీ, విద్యా సంవత్సరం పూర్తి కావస్తోందనీ ఇప్పటికే ట్యూషన్ ఫీజులు చెల్లించని కారణంగా ప్రైవేటు యాజమాన్యాలు విద్యార్థులను తీవ్రంగా ఒత్తిడి చేస్తున్నాయనీ అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే విద్యారంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తీవ్రంగా స్పందిస్తామని హెచ్చరించారు. ఈ మహాసభలకు అధ్యక్ష వర్గంగా జిల్లా అధ్యక్షుడు లెనిన్, జిల్లా ఉపాధ్యక్షురాలు రమ్య చౌహాన్, జిల్లా కమిటీ సభ్యురాలు జువేరియా వ్యవరించారు. ఈ మహాసభకు సహార్థంగా డివైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎం.డి జావిద్ పాల్గొని మాట్లాడారు. ఈ మహాసభలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లెనిన్, అశోక్ ఉపాధ్యక్షులు శ్రీమాన్, నాగేందర్, వీరేందర్, సునీల్ సహాయ కార్యదర్శి ప్రశాంత్, స్టాలిన్, రమ్య, చరణ్ శ్రీ.స్ఫూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ ఆదేశాలను అందరూ పాటించాలి

- 100శాతం ఓటింగ్ జరగడానికి అన్ని పార్టీల ప్రతినిధులు ప్రజలను చైతన్యవంతం చేయాలి
- రేపటినుండి పోలింగ్ సిబ్బందికి ఎన్నికల శిక్షణ కార్యక్రమం
- సహాయ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు

తాండూరు ఏప్రిల్ 2(జనం సాక్షి)

ఎన్నికల కమిషన్ ఆదేశాలను అందరూ పాటించాలని సహాయ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం తాండూరు పట్టణంలోని ఆర్‌డివో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు, తహసిల్దార్లకు పార్లమెంట్ ఎన్నికల కోడ్ పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ అమలు చేస్తున్న సువిధ, సి -విజిల్, సురక్ష, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ తదితరాల గురించి అవగాహన కల్పించారు. రూపాయలు 50 వేలకు మించి తీసుకెళ్లిన యెడల తగు ధ్రువ పత్రాలు,రశీదులు దగ్గర ఉంచుకోవాలి. అక్రమంగా తరలించే డబ్బులు మద్యం సీజ్ చేయడం జరుగుతుంది.ఈ సందర్భంగా సహాయ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటరుగా నమోదైన ప్రతి ఓటరు స్వేచ్ఛాయుత వాతావరణంలో, నైతికతతో ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా 100శాతం పోలింగ్ జరిగేలా ఓటర్లందరికీ అవగాహన కల్పించాలని అన్ని రాజకీయ పార్టీ నాయకులకు తెలిపారు. అక్రమ మద్యం, డబ్బులను అరికట్టడానికి 3 చెక్ పోస్ట్ లను (కొత్లాపూర్, మైల్వార్, నవాంద్గి) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తేది 03.04.2024, 04.04.2024 నాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెం .1 సాయి పూర్‌లో 598 పోలింగ్ సిబ్బందికి ఎన్నికల శిక్షణ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు తారా సింగ్, కిషన్, వెంకటేష్, ముని రుద్దీన్, రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీకగా పండుగలు నిలవాలి

ఎమ్మెల్యే కేపీ వివేకానంద

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 2 (జనం సాక్షి)

మతసామరస్యానికి పండుగలు ప్రతీకగా నిలవాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. మంగళవారం గాజులరామారం డివిజన్ పరిధిలోని చంద్రగిరి నగర్ హైదరాబాద్ స్కూల్ ఆఫ్ సక్సెస్ యజమాని నవాబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇఫ్తార్ విందు వేడుకలు హిందూ ముస్లింల మధ్య సోదర భావాన్ని పెంపొందిస్తాయన్నారు. పార్టీలకు రాజకీయాలకతీతంగా విందు ఏర్పాటుచేసిన నవాబ్ ను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, వేణు యాదవ్, బిఆర్ఎస్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, సాజిద్, చిన్న చౌదరి, సాయి చందు ముదిరాజ్, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ మాసం మత సామరస్యానికి నిలువెత్తు నిదర్శనం

ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 02 (జనం సాక్షి) :

ప్రపంచవ్యాప్తంగా రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా ఉపవాస దీక్షను కొనసాగించడంతో పాటు మానవతా విలువలతో రంజాన్ మాసాన్ని పూర్తి చేస్తారని రంజాన్ మాస సందర్భంగా నిర్వహించే ఇఫ్తార్ విందులలో తెలంగాణ రాష్ట్రంలో హిందూ ముస్లింలు మతభేదం లేకుండా పాల్గొంటుండడం, మంచి సహృద్భావ వాతావరణంలో ఇఫ్తార్ విందులు కొనసాగుతుండడం మతసామరస్యానికి నిలువెత్తు నిదర్శనంగా భావించవచ్చని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఈ మేరకు రంజాన్ మాస పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ చిన్న అంజయ్య నగర్ పరిధిలోగల మసీదు లో నిర్వహించిన 'దవాత్- ఏ - ఇఫ్తార్' విందు కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి స్థానిక ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముస్లిం మత సాంప్రదాయం ప్రకారం అనాదిగా రంజాన్ మాసం చాలా పవిత్రమైందని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్కవ ప్రార్థనలతో మత సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసాన్ని, పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం చాలా అభినదించదగ్గ విషయమని అన్నారు. ఇందులో భాగంగా తెలంగాణకు ప్రత్యేకమైన "గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని ఎమ్మెల్యే గాంధీ ఆశాభావం వ్యక్తంచేశారు. రంజాన్ మాసం ఉపవాసంతో మంచితనం, సంస్కారం అలవడుతుందని...మతసామరస్యానికి గొప్ప ప్రతీకయని ఎమ్మెల్యే పునరుద్గాటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ యూసఫ్ పాషా, సయ్యద్ నయీమ్, షౌకత్, సద్దాం, సయ్యద్ జహీర్, చందు,రాజు నాయక్,జై సింగ్, ఎండి. అజామ్, జాంగీర్ బీ, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ లీకేజీ బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్

జవహర్ నగర్, ఏప్రిల్ 2, (జనం సాక్షి):

గ్యాస్ లీకేజీ సర్వం కోల్పోయిన కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కార్పొరేషన్లోని జ్యోతిరావుకాలనీలోని గ్యాస్ లీకేజీ బాధిత కుంటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం నింపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గ్యాస్ లీకేజీ దుర్ఘటనలో ఇంటి రేకులు ఎగిరిపోవడం, కుమారుడికి తీవ్ర గాయాలవ్వడం కలిచివేసిందని అన్నారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
03 ఏప్రిల్ 2024

ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యం మనదే

- ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలి
- జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్
- ఐ ఓట్ ఫర్ షూర్ అను నినాదంతో ఉత్సాహంగా సాగిన 5కె రన్

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 2 (జనం సాక్షి):

ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యం మనదేనని కుల, మత, లింగభేదం తేడా లేకుండా రాజ్యాంగం అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించిందని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. ఓటు అనే ఆయుధం ద్వారా మంచి నాయకున్ని ఎన్నుకుంటే భవిష్యత్తు బాగుంటుందన్నారు. పలాన వారికి వేయాలని ఎవరో చెప్తే మీరు ఓటు వేయొద్దని, మీ ఆత్మ సాక్షిగా నైతిక ఓటు వేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా నాగర్ కర్నూల్ పట్టణంలో నైతిక ఓటింగ్ పై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుంచి స్థానిక ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన 5 కే రన్‌ను జిల్లా ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఐ ఓట్ ఫర్ షూర్ అనే నినాదంతో నిర్వహించిన 5కె రన్ ఉత్సాహంగా సాగింది. వివిధ వర్గాల వారు స్వచ్ఛందంగా 5 కె రన్ లో పాల్గొని ట్యాంక్ బండ్ వరకు పరుగులు పెట్టి ప్రజాస్వామ్య పరిణతిని చాటారు. వివిధ శాఖల అధికారులతో పాటు డ్వాక్రా సంఘాల సభ్యులు, కళాకారులు, యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, యువతీ యువకులు పెద్ద ఎత్తున 5కె రన్‌లో భాగస్వాములయ్యారు. అంతకుముందు క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఈ ఎన్నికలలో 85 సంవత్సరాలు నిండిన ఓటర్లకు, దివ్యాంగ ఓటర్లకు హోమ్ ఓటింగ్ సదుపాయం కల్పించిందని తెలిపారు. హోమ్ ఓటింగ్ వేయాలనుకునే ఓటర్లు ఫామ్- 12 డి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, లేదా సాక్ష్యం యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైన పోలింగ్ శాతం కంటే ఎక్కువగా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కువ పోలింగ్ శాతం నమోదు కావాలని ఆయన సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అతి కీలకమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. పద్దెనిమిదేళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొత్త ఓటర్ల నమోదు కోసం ఎన్నికల సంఘం కల్పిస్తున్న అవకాశాన్ని యువత వినియోగించుకోవాలని కోరారు. ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండా ఓటును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి చిన్న ఓబులేసు, లీడ్ బ్యాంకు మేనేజర్ కౌన్సిల్ కిషోర్ పాండే, వివిధ శాఖల అధికారులు, యువత కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

గోదాముల భద్రతపై ప్రభుత్వం సమీక్షించాలి
మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 02 (జనంసాక్షి)

పేబ్బేర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందుగల గోధాంలో సోమవారం జరిగిన అగ్నిప్రమాదంలో కాలిపోవడం జరిగింది. ఇట్టి గోధామును స్థానిక నాయకులతో కలిసి మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాము అగ్నికి ఆహుతి అవ్వడం దురదృష్టకరన్నారు. రైతుల ప్రయోజనాల కోసం కోట్ల రూపాయల వెచ్చించి గత కెసిఆర్ ప్రభుత్వం గోదాములు నిర్మించిందని ఇట్టి గోదాముల భద్రతపై ప్రభుత్వం సమీక్ష జరిపి భద్రత కోసం చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. కాబట్టి ప్రభుత్వం భద్రతపై వెంటనే దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. నిరంజన్ రెడ్డి వెంట చైర్మెన్, వైస్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ, కర్రెస్వామీ, గౌని కోదండ రామిరెడ్డి, వనం రాములు, దిలీప్ కుమార్ రెడ్డి, పి.రమేష్ గౌడ్, కురుమూర్తి యాదవ్, నందిమల్ల అశోక్ ఉన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 02 (జనం సాక్షి)

జిల్లాలో ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. ఉష్ణోగ్రతలు పెరిగి, వడగాలులు వీస్తున్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండల తీవ్రత మరియు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సన్నద్ధతపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం వెబెక్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎండల తీవ్రత నానాటికీ పెరుగుతోందని ప్రజలు అప్రమత్తమై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తీవ్రమైన ఎండల కారణంగా వడదెబ్బ, గుండెపోటుకు గురయ్యే అవకాశం ఉంటుంది కాబట్టి జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. అత్యవసర సమయాల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగులు, చేతి రుమాలు, టవల్ వినియోగించాలని, బయటి పదార్థాలు తినకూడదని, ఎక్కువగా నీళ్లను తాగాలని, పళ్ల రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ లాంటి ద్రవ పదార్థాలను తీసుకోవాలన్నారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే వెంటనే దగ్గరలోని ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి సకాలంలో చికిత్స పొందాలని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఎండలో బయట తిరగొద్దని, వడదెబ్బ తగిలే అవకాశం ఉందన్నారు. ప్రజలు వీలైనంత వరకు పగటి పూట ఇంటి వద్దనే గడపాలని, అత్యవసర పనులకు మాత్రమే బయటకు రావాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎండల తీవ్రతకు ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ఎంపీడీవోలు, ఎంపీవోలు, తహసీల్దార్లు సహా ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు తగిన సూచనలు చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వెబెక్స్ సమావేశంలో డీఎంహెచ్వో జయ చంద్ర మోహన్, డీపీవో రమణ మూర్తి, డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్, డీడబ్ల్యూవో లక్ష్మీబాయి, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



బహుజన విప్లవ వీరుడు సర్వాయి సర్దార్ పాపన్న

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 02 (జనంసాక్షి)

మొగల్ పాలకుల పెత్తనానికి, పాలనకు వ్యతిరేకంగా దళిత బహుజనులను తమ నాయకత్వంలో ఏకం చేసి రాజ్యాధికార పోరాటాన్ని కొనసాగించిన దళిత బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొరలు, భూస్వాములను ఎదుర్కోవడానికి మొదటగా తన సొంత ధనాన్ని ఖర్చు పెట్టి ఆయుధాల్ని సమకూర్చడానికి అనగారిన కులాలను ఐక్యం చేసి సైనికులుగా మలుచుకున్నాడు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నాయకత్వంలో దళిత బహుజనులు ఐక్యంగా నిలిచి భూస్వాముల మీద పోరాటం చేసి విజయం సాధించారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్ , కౌన్సిలర్లు జయసుధ మధు గౌడ్, లక్ష్మీ రవి యాదవ్, చీర్ల సత్యం సాగర్, విభూది నారాయణ, వెంకటేష్, పుట్టపాకల మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్, సత్య శీలా రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ,వర్ధంతి

వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ,వర్ధంతిని వనపర్తి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు బండారు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..మొగల్ పాలకుల పెత్తనాన్ని ప్రశ్నించి మొగల్ పాలనకు వ్యతిరేకంగా దళిత బహుజనులను తమ నాయకత్వంలో ఏకం చేసి రాజ్యాధికార పోరాటాన్ని కొనసాగించిన దళిత బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు .ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్మన్ రమేష్ గౌడ్, సురేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మధుసూదన్ గౌడ్, శంకర్ గౌడ్ వరప్రసాద్ గౌడ్, కృపానంద గౌడు, నాగరాజు గౌడ్, భగవంతు గౌడ్, ఏఆర్ గౌడ్. నరేందర్ గౌడ్, రామన్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ, రాజకీయ జేఏసీ కన్వీనర్ సతీష్ యాదవ్, కౌన్సిలర్ నాగన్న,, పరశురాం, వివిధ కులా సంఘాల పెద్దలు, వివిధ మతాల పెద్దలు, వివిధ రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్య వాహిని మొబైల్ వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

నారాయణపేట జిల్లాలోని దామరగిద్ద మండలం కంసాన్ పల్లి గ్రామంలో మంగళ వారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆరోగ్య వాహిని మొబైల్ క్లినిక్ వాహనాన్ని ప్రారంభించారు. కనీస ప్రాథమిక వైద్య సదుపాయం లేని మారుమూల గ్రామాలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో ఆరోగ్య వాహిని నిర్వాహకులు సాయి ప్రతాప్ దామరగిద్ద మండలానికి ఆరోగ్య వాహిని మొబైల్ వాహనంను ఏర్పాటు చేయగా దామరగిద్ద మండలం కంసాన్ పల్లి గ్రామంలో ఆ ఆరోగ్య వాహిని మొబైల్ వాహనమును కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్య వాహిని మొబైల్ వాహనమును నిర్వాహకులు సాయి ప్రతాప్ మొదటగా నారాయణపేట మండలంలోని పది గ్రామలకు ఏర్పాటు చేసి నెలలో ప్రతి వారం ఆయా గ్రామస్థులకు వైద్య సేవలను అందించారని, అంబులెన్స్‌లో డాక్టర్, నర్సులు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారని చెప్పారు. నారాయణపేట మండలంలో ఆరోగ్య వాహిని మొబైల్ వాహన సేవలు సత్ఫలితాలు ఇవ్వడంతో రెండవ మొబైల్ వాహనంను మద్దూరు మండలంలో ఏర్పాటు చేశారని తెలిపారు. ఇప్పుడు ఆ మొబైల్ వాహనమును దామర గిద్ద మండలానికి కూడా ఏర్పాటు చేయటం శుభ పరిణామం అని కలెక్టర్ పేర్కొన్నారు. మొబైల్ వాహనంను ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య వాహినీ సభ్యుడు సురేష్, ఆ గ్రామ పెద్దలు మల్లికార్జున్, కిష్టప్ప, గుర్నాథ్ గౌడ్ పాల్గొన్నారు.

తైబజార్ రద్దుతో వీధి వ్యాపారు, రైతుల ముఖాల్లో ఆనందం

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

తైబజారు రద్దు చేయడంతో వీధి వ్యాపారుల, రైతుల ముఖాల్లో ఆనందం కనిపిస్తుందని, వారిని చూస్తే నాకు సంతోషంగా ఉందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని 45వ వార్డు పరిధిలోని కూరగాయల మార్కెట్ లో వీధి వ్యాపారులతో, రైతులతో పాటు వినియోగదారులను ఆయన పలకరించారు. తైబజారు రద్దు కావడం తో వీధి వ్యాపారులు రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన వ్యాపారులను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు, అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్ లో చట్టబద్ధంగా తీర్మానం చేసి, తైబజారు రద్దు చేయడం జరిగిందని, వీధి వ్యాపారాలు చేస్తూ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్నామని, మున్సిపాలిటీకి వచ్చే ఆదాయం కంటే పేదవారి ఆత్మ గౌరవం మాకు ముఖ్యమని, ఇన్నాళ్లు తైబజారు పేరుతో వీధి వ్యాపారులు దౌర్జన్యాలకు, వేదింపులకు, అవమానాలకు గురయ్యారని, ఎన్నో బాధలు పడ్డారని, (ఏప్రిల్ 1) అవన్నీ నిన్నటితో పోయాయని ఆయన స్పష్టం చేశారు. వచ్చే సంవత్సరం లోపు మాడల్ మార్కెట్‌గా రూపొందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మార్కెట్ లో కావాల్సిన మౌళిక సదుపాయాలు వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. నాన్ వెజ్ వ్యాపారులు ఎండకు , వానకు అనారోగ్య సమస్యలకి గురి అవుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి వ్యాపారులు తీసుకు రావడంతో నాన్ వెజ్ వ్యాపారులకు తాత్కాలిక షెడ్ ఏర్పాటు చేయాలని వార్డు కౌన్సిలర్ చిన్నను ఆయన ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న నాన్ వెజ్ మార్కెట్ ను త్వరలో పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్ , జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ సాయిబాబా, జిల్లా కాంగ్రెస్ మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కౌన్సిలర్ చిన్న, లక్ష్మణ్ నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలి, జగదీష్, వెంకట లక్ష్మీ, అబ్దుల్ హక్, రాజు గౌడ్ ,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
జిల్లా కలెక్టర్ జి రవి నాయక్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

పగటిపూట ఉష్ణోగ్రతలు పెరిగినందున ముఖ్యంగా చిన్న పిల్లలలు, వృద్ధులు అవసరమైన జాగ్రత్తలు పాటించేలా గ్రామాలలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ వైద్య , ఆరోగ్య శాఖ అధికారులను , సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ అంశాలపై సమీక్షించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవిలో పగటి ఉష్ణోగ్రతలు పెరిగినందున వడదెబ్బ తగలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, బస్తీ దవాఖాన, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో సరిపోయే విధంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఉంచాలని, గ్రామాలలో ప్రతి ఆశా వర్కర్ దగ్గర 300 (ఓ.ర్.ఎస్) ప్యాకెట్లను అందుబాటులో ఉండేలా చూడాలని , వడదెబ్బ బారిన ఎవరు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ వడదెబ్బ బారిన పడితే తక్షణమే స్పందించి వైద్యం అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, డిఆర్డిఓ, పి.నరసింహులు, జడ్‌పిసిఈఓ రాఘవేంద్రరావు, డిఆర్ఓ, కెవివి రవికుమార్, ఆర్డిఓ నవీన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నాగర్ కర్నూలు జిల్లాలో సైబర్ వారియర్స్ టీమ్స్ ఏర్పాటు

- సైబర్ నేరగాళ్ల మోసాల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్త వహించాలి
- జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నాగర్ కర్నూల్ ఆర్సీ ఏప్రిల్ 02(జనం సాక్షి):

పెరిగిపోతున్న టెక్నాలజీకి తగ్గట్టుగానే దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో జిల్లాలో సైబర్ క్రైమ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు, మంగళవారం జిల్లా ఎస్పీ ఆఫీసులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ, సైబర్ నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ బాధితులకు మెరుగైన సేవలు అందించడానికి సైబర్ వారియర్లకి ఒక మొబైల్ ఫోన్‌తో పాటు సిమ్ కార్డ్‌ని అందించడం జరిగిందని తెలిపారు, జిల్లాలో జరిగే సైబర్ నేరాలను ఎక్కడికక్కడే నియంత్రించేందుకు పోలీస్ స్టేషన్‌ల వారీగా ఈ విభాగాలు పనిచేస్తాయని తెలిపారు. సైబర్ కేసుల్లో పూర్తిస్థాయి ఆధారాలు సేకరించి నేరస్తులను గుర్తించడం నేరగాళ్లకు శిక్షపడేలా చేయడం బాధితులకు న్యాయం చేయడం అనేది సైబర్ వారియర్స్ ఛాలెంజ్గా తీసుకోవాలన్నారు. పోలీసు శాఖలో నియమితులై పూర్తిస్థాయిలో టెక్నాలజీపై పట్టున్న సిబ్బందిని సైబర్ నేరాల నియంత్రణకు ఉపయోగించి ప్రజలకు త్వరితగతిన సేవలందించేలా ఈ సైబర్ వారియర్స్ ని తయారు చేశామని తెలిపారు. ఈ సైబర్ వారియర్స్ సైబర్ ఆర్థిక నేరాలు, కంప్యూటర్ వైరస్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ, సైబర్ సెక్యూరిటీ ఛాలెంజర్స్ రిస్క్ అండ్ మేనేజ్మెంట్, నేషనల్ సైబర్ సెక్యూరిటీ పాలసీ యాక్ట్, కమ్యూనికేషన్ వ్యవస్థ, ఇంటర్నెట్ డేటా సెంటర్, నెట్వర్కింగ్ వ్యవస్థ, నేషనల్ నాలెడ్జ్ నెట్వర్క్, ఇన్ఫర్మేషన్ ఆడిటింగ్ కంప్లైంట్, క్లిష్టమైన వెబ్ అప్లికేషన్స్, సెక్యూరిటీ రిస్క్ మొబైల్ అప్లికేషన్స్, సోషల్ మీడియా వంటి తదితర అప్లికేషన్స్ మీద శిక్షణ ఇచ్చామని తెలిపారు. జిల్లా పరిధిలోని 22 మంది సిబ్బందిని సైబర్ క్రైమ్ నేరాలను పరిష్కరించేందుకు కేటాయించినట్లు తెలిపారు. ప్రజలు సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని కోరారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి ఫోన్‌తో పాటు సిం కార్డ్స్‌నీ అందించారు. సమావేశంలో అదనపు ఎస్పీ సిహెచ్ రామేశ్వర్, కొత్తగా వచ్చిన సైబర్ క్రైమ్ డిఎస్పి గిరి కుమార్ సైబర్ వారియర్స్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

జిల్లాలో 200 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తాం
జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 2 (జనం సాక్షి):

నాగర్ కర్నూల్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రబి సీజన్ 2023-2024కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలు పై పౌర సరపరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ హాజరయ్యారు. జిల్లాలో 200 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు, రైతులకు కావలసిన కనీస వసతులను కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలనీ సూచించారు. డిఆర్‌డిఓ ఆధ్వర్యంలోని స్వయం సహాయక బృందాలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు వరి ధాన్యం కొనుగోలు కార్యక్రమంలో చేయవలసిన విది విధానాలను ఆన్ లైన్ లో ఎంటర్ చేసే సమాచారం తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వార ఏపియం, డిపియం, ఐకేపి, మెప్మా సభ్యులకు వివరించారు. వరి ధాన్యం గ్రేడ్ ఏ రకం ధర 2203 రూపాయలు గాను, సాధారణ రకం 2183 రూపాయలు గా ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే తక్కువ ధరకు రైతులు వరి ధాన్యాన్ని అమ్మ వద్దని సూచించారు. కేంద్రాల వద్ద అవగాహన కలిగించే విదంగా డిస్ ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలనీ సూచించారు. గన్ని బ్యాగులను ఎట్టి పరిస్థితుల్లో కల్లాలలోకి తీసుకెళ్లకుండా చూడాలని, రైతు యొక్క పూర్తి సమాచారం చూసుకుని ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని, ఏ రోజు కా రోజు కొనుగోలు చేసిన ధాన్యం రికార్డులను తనిఖీ చేసుకోవాలని, మిల్లర్ దగ్గర నుంచి అక్వనాలెడ్జ్మెంట్ తీసుకోవాలని, కలెక్టర్ తెలిపారు. వరి ధాన్యం కొనుగోలుకు అవసరమైన గన్ని బ్యాగులు 46% పాతవి 54% కొత్త బ్యాగులు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. వరి కొనుగోలు కేంద్రాలు జాగ్రత్తగా ఏరోజుకారోజు వివరాలను నమోదు చేసి రైతులకు ,మిల్లర్లకు ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎవరైనా ఆ జాగ్రత్తగా తప్పుడు వివరాలను నమోదు చేసిన రైతులను మోసం చేసిన వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించాలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డిఎస్ఓ స్వామి కుమార్, ఏపీడి లక్ష్మీనారాయణ మార్కెటింగ్ మేనేజర్ బాలరాజు, డిఏఓ చంద్రశేఖర్, వివిధ మండలాల ఏపీఎంలు, డిపిఎంలు మెప్మా అధికారులు డిసిఓలు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటరీ ఎన్నికల పోలింగ్‌ను పారదర్శకంగా నిర్వహించాలి
జిల్లా కలెక్టర్ కోయ హర్ష

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

పార్లమెంటరీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో పార్లమెంటరీ ఎన్నికల పోలింగ్ నిర్వహణపై ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించి పిఓలు, ఏపిఓలకు పోలింగ్ ప్రక్రియపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్‌ను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లకు తావునీయకుండా సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల కమిషన్ నియమావళిని అనుసరించి విధులు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన హ్యాండ్ బుక్ లెట్స్‌ను క్షుణ్ణంగా చదివి పోలింగ్ విధానాన్ని తెలుసుకోవాలని, ఇంకా ఏవైనా అనుమానాలు ఉన్నట్లయితే మాస్టర్ ట్రైనర్లను సంప్రదించి అనుమానాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల విధి నిర్వహణలో పనిచేసే అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఎన్నికల విధుల్లో పనిచేసే సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించి ఎన్నికలు సజావుగా జరిగేలా సంసిద్ధం కావాలని సూచించారు. గత అసెంబ్లీలో పనిచేసిన అనుభవంతో పార్లమెంటు ఎన్నికల్లో కూడా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది మే 3 నుంచి 8 వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ను ఫెసిలేషన్ సెంటర్ లో వినియోగించుకోవాల్సి ఉంటుందని తెలుపుతూ సీరియల్ నెంబర్, పార్ట్ నెంబర్ల ను ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని ఆపరేటర్లకు ఇవ్వాలని సూచించారు. ఆ నెంబర్లను ఆన్ లైన్‌లో నమోదు చేసిన తర్వాత మళ్లీ సరి చేసేందుకు అవకాశం ఉండదని చెప్పారు. అలాగే విధుల్లో పాల్గొనే ఉద్యోగులు తాము పోస్టల్ బ్యాలెట్ ను ఎక్కడవినియోగించుకుంటున్నామనేది స్పష్టంగా నమోదు చేయాలని, ఏ పార్లమెంట్ నియోజకవర్గం వారు ఆ పార్లమెంట్ నియోజక వర్గంలోనే పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకుంటే బావుంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు (రెవెన్యూ) కలెక్టర్ అశోక్ కుమార్, కలెక్టరేట్ ఏవో

ఇంకెన్నాళ్ళు బలికావాలి

ఉండాలి. ఎలా అంటే తూర్పున సూర్యుడు ఉదయించినట్లు, సముద్రం నీళ్లు ఉప్పగా మాత్రమే ఉంటాయి అన్నట్లు. ఇవి అటు ఇటు అయితే భూకంపాలు ఏవో వచ్చినట్లు. మనుషులు షేక్ అయిపోతారు. ఇలాంటి దర్శకులకు ఆడపిల్లల కన్నీళ్లు, వాటి వెనకాతల ఉన్న గాధలు, వాటి చుట్టూ ఉన్న మరణాలు కనిపించవు. ఇదే దర్శకులు ఇంట్లో ఇల్లాలు–వంటింట్లో ప్రియురాలు, ఆయనకి ఇద్దరు, ఏమండీ! అవిడ వచ్చింది అంటూ ఒకేసారి మగాడు ఎంతమందితో తిరిగినా పరవాలేదు. ఎంతమందిని పెళ్లిళ్లు చేసుకున్న పర్వాలేదు అంటూ... అపురూపమైనది ఆడజన్మ... ఆ జన్మకు పరిపూర్ణం ఇల్లాలమ్మ.... అంటూ మగాడి కోసమే మహిళబ్రతుకు అనే పాతివ్రత్య సర్టిఫికెట్లు ఇస్తారు. ఇలాంటి సినిమా లకు అవార్డులు అలాంటి సాహిత్యాలకు గుర్తింపులు సిగ్గు ఉండాలి...

చిట్టెమ్మ లాంటి మరణాల వెనకాతల కేవలం అమె భర్త మాత్రమే కారణంగా కనబడుతూ ఉంటాడు. కానీ ఇలాంటి భర్తలను తయారు చేసే పురుషాధిక్యత, పితృ స్వామ్యం, మనువాద భావజాలం ఎక్కడా కనిపించవు. మహిళకు రక్షణగా ఉండాల్సిన ప్రభుత్వాలు, కోర్టులు, పోలీస్ స్టేషన్లు కూడా ఈ భావజాలంతోటే నిండిపోయి మురికి వాసన కొడుతున్నాయి. కనీసం చదువులైనా ఆడపిల్లలకి ధైర్యాన్ని ఇస్తాయా అంటే అది కూడా లేదు. చదువూ, మంచి ఉద్యోగాలూ ఉన్న ఆడపిల్లలు కూడా ఈ కుటుంబ హింస నుండి బయటపడ లేకపోతున్నారు. మార్పు అనేది జీన్ పాంట్స్ వేసుకోవడంలోనూ పబ్‌లకు పోయి డాన్స్ చేయడంలోను ఉందనుకుంటే అది పొరపాటు. మన మెదళ్లకు వేసిన సంకెళ్లను వదిలించుకోవాలి. హింస ఏ రూపంలో ఉన్న దానిని ఎదుర్కోవాలి. దాని నుండి బయటపడడమే కాదు దాని గురించి మాట్లాడాలి. హింస అనేక రూపాలుగా మారుతున్న సందర్భంలో మహిళలు మరింత వైతన్యవంతులు కావాలి. తల్లిదండ్రులు కూడా ఆడపిల్లలకు బాసటగా ఉండాలి.

ఈ మధ్యన సోషల్ మీడియాలో ఒక న్యూస్ చూసాను. మెట్టినింట బాధలు భరించలేక పుట్టింటికి వచ్చే తన బిడ్డను అ తండ్రి బాజా భజంత్రీలుతో స్వాగతం పలికాడు. ఆడపిల్ల పుట్టింటికి రావడం సిగ్గుగా గానీ, అగౌరవంగా గాని ఆ తండ్రి అనుకోలేదు. ఘనంగా పెళ్లి చేసినట్లే, అంతే ఘనంగా ఆమె అభిప్రాయాన్ని గౌరవించాడు.

ఆడపిల్లలను కనడం ఒక పాపం, శాపంగా భావించే ఈ సమాజంలో ఆ తండ్రి చేసిన చైతన్యవంతమైన సాహసం చాలా గొప్పగా అనిపించింది. నేను స్పందన రాయడానికి చిట్టమ్మ మరణం మాత్రమే కారణం కాదు. ఈ మధ్యన చిట్టెమ్మ తమ్ముడు కనబడ్డాడు. నన్ను చూసిల "బాగున్నారా మేడం" అని అడిగాడు. నేను సరిగ్గా గుర్తుపట్టలేక పోయాను. నేను ఎవరా? అన్నట్లు కొంచెం సందేహంతో అడిగాను...

"నేను చిట్టెమ్మ తమ్ముడుని మేడం" అన్నాడు.. "అవునా... బాగున్నావా బాబు" అని అడిగాను.

"బాగున్నాము మేడం" అని అన్నాడు "అమ్మ బాగుందా..." అన్నాను "బాగుంది... మేడం" "రాధ బాగుందా.." అని అడిగాను. "రాధా..." రాధ ఎక్కడ ఉంది మేడం. రాధ చనిపోయింది కదా" అన్నాడు. నేను నిర్జాంత పోయాను. "రాధకి మూగ, చెవిటి కూతురు పుట్టింది కదా... అలాంటి బిడ్డ పుట్టడానికి రాధనే కారణం అని ఆమె భర్త బాగా కొట్టేవాడు. అది భరించలేక చెరువులో పడి అత్మహత్య చేసుకుంది." అని చిన్న మొహం చేసుకొని చెప్పుకుంటూ వెళ్ళిపోయాడు.

నా కడుపులో పేగులను ఎవరో పట్టి లాగినట్లు అనిపించింది. చిన్నారి రాధ...నా కళ్ళ ముందు ఇప్పటికీ నడుచుకుంటూ వెళు తూనే వున్నట్లు అనిపిస్తాది. రాధ, చిట్టెమ్మ... మమ్మల్ని క్షమించండి. ఈ మనువాద సమాజంలో మిమల్ని రక్షించు కోలేకపోయాము.

ఐ యాం సారీ!

92 ఏళ్ల మహిళ 3 బంగారు పతకాలు

ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో సత్తా చాటడానికి స్వీడన్‌కు పయనం

కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి. ఈ అద్భుతమైన వ్యాఖ్యం అబ్దుల్ కలాం చెప్పారు. బికనీర్‌లోని నోఖా తహసీల్‌లోని అంఖిసర్ గ్రామంలో నివసిస్తున్న 92 ఏళ్ల గ్రామీణ మహిళ పనాదేవి గోదారాఈ మాటని అక్షర సత్యాలుగా ప్రూవ్ చేశారు. పనాదేవి ఇటీవల పూణేలో జరిగిన 44వ జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2024లో పాల్గొని మూడు బంగారు పతకాలు (100మీ, షాట్‌పుట్, డిస్కస్ త్రో) గెలుచుకున్నారు. ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆదేందు కు పనా దేవి ఇప్పుడు ఆగస్టులో స్వీడన్‌కు వెళ్లనుంది.

ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో ఆమె మాట్లాడుతూ.. తాను ఎప్పుడూ ఫాస్ట్‌ఫుడ్, క్యాన్‌డ్ ఫుడ్, చల్లని నీరు వంటివి తీసుకోలేదన్నారు.ఇదే ఆమె ఆరోగ్య రహస్యం అని తెలిపారు.

మనవాడి ప్రోత్సాహంతో స్టేడియంకు..

పొద్దున్నే లేవడం, ఇంటి పనుల్లో సహాయం చేయడం వారి దినచర్యలో భాగం. అంతేకాదు తాను ఎలాంటి మందులు వేసుకోనని, ఏళ్ల తరబడి ఎలాంటి మందులు తీసుకోలేదని చెప్పింది. 92 ఏళ్ల పనా దేవి గోదార మనవడు జై కిషన్ గోదారా తన అమ్మమ్మను ఆడటానికి ప్రేరేపించాడు. జై కిషన్ జాతీయ క్రీడాకారుడు. చాలా కాలంగా, అతను ఊరి లోని పిల్లలకు వివిధ క్రీడాలలో శిక్షణ ఇస్తున్నాడు. ఒకరోజు తను చేసే పనిని గమనిస్తుందనే నెపంతో బామ్మను వాకింగ్ కోసం స్టేడియానికి తీసుకెళ్లాడు.

ఆ రోజు తర్వాత నుండి అమ్మమ్మ కూడా నాతో కర్ణి సింగ్ స్టేడియానికి రావడం మొదలుపెట్టింది. ఆ ఊరి మహిళలకు పనా దేవి స్ఫూర్తి ఆ తర్వాత ఓ రోజు అమ్మమ్మ తనకు కూడా ఆడాలని ఉందని చెప్పింది. అమ్మమ్మ ఎంతో ఏకాగ్రతతో శిక్షణ పొంది ఈ రోజు ఈ స్థాయికి చేరుకుంది.. ఇప్పుడు ఆ ఊరి మహిళలకు స్ఫూర్తినిస్తుంది. నేషనల్ గేమ్స్ యాక్టివిటీలో పాల్గొని తిరిగొచ్చిన పనా దేవి.. ఇప్పుడు ఆ గ్రామంలోని మహిళలను గేమ్స్ యాక్టివిటీలో పాల్గొనేలా స్ఫూర్తినిస్తోంది.

అమ్మమ్మ సాధించిన ఈ విజయం తర్వాత గ్రామంలోని మహిళలు ఆమెను కలవడానికి రావడం ప్రారంభించారని ఆమె మనవడు జై కిషన్ గోదార తెలిపారు.

ఐదుగురు కుమారులు,ముగ్గురు కుమార్తెల తల్లి అయిన పానా దేవి ఆరోగ్యంగా ఉన్నారని గ్రామస్తులకు తెలుసని, అయితే ఆమె జాతీయ జట్టులో ఆడి గ్రామానికి కీర్తిని తెస్తుందని ఎవరూ అనుకోలేదని గోదార చెప్పారు.

మహిళా శక్తి ప్రపంచానికే స్ఫూర్తి

విజయవంతమైన మహిళా నాయకులు, కళాకారులు, శాస్త్రవేత్తలు, క్రీడాకారులు లేదా బలం, తెలివితేటలు మరియు స్థితిస్థాపకత వంటి కల్పిత పాత్రలు వంటి అనేక ప్రదేశాలలో బాలికలు ప్రేరణ పొందవచ్చు. అదనంగా, సహాయక సలహాదారులు, స్నేహితులు మరియు కుటుంబ సభ్యులతో తనను తాను చుట్టుముట్టడం కూడా అమ్మాయిలకు వారి కలలు మరియు ఆకాంక్షలను కొనసాగించడానికి గొప్ప ప్రేరణగా ఉంటుంది. ఖచ్చితంగా! బాలికలు వారి స్వంత వ్యక్తిగత అనుభవాలు, వారు అధిగమించిన సవాళ్లు మరియు వారు సాధించాలనుకుంటున్న లక్ష్యాల నుండి కూడా ప్రేరణ పొందవచ్చు. వివిధ రంగాలలో అడ్డంకులను బద్దలు కొట్టిన చారిత్రక మరియు సమకాలీన మహిళల విజయాల గురించి తెలుసుకోవడం ప్రేరణ మరియు ప్రోత్సాహాన్ని అందిస్తుంది. అదనంగా, వారు మక్కువ చూపే కార్యకలాపాలు మరియు అభిరుచులలో పాల్గొనడం వారి సృజనాత్మకతను మరియు డ్రైవ్‌ను మండించగలదు. అంతిమంగా, ప్రేరణను కనుగొనడం అనేది విభిన్న దృక్కోణాలను అన్వేషించడం మరియు వ్యక్తిగత ఆసక్తులు మరియు విలువలతో అత్యంత లోతుగా ప్రతిధ్వనించే వాటిని కనుగొనడం.

బాలికలు ప్రేరణ పొందగల కొన్ని ప్రాంతాలు ఇక్కడ ఉన్నాయి:

1. STEM (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్ మరియు గణితం): STEM రంగాలను అభ్యసించమని బాలికలను ప్రోత్సహించడం వల్ల వారికి విలువైన నైపుణ్యాలు అందించబడతాయి మరియు విభిన్న కెరీర్ అవకాశాలను అందించవచ్చు. %హాజువీ%లోని స్ఫూర్తిదాయక వ్యక్తులలో మేరీ క్యూరీ, అడా లవ్‌లేస్ మరియు కేథరీన్ జాన్సన్ వంటి మహిళలు ఉన్నారు.

2. ఎంట్రప్రెన్యూర్‌షిప్: ఆడపిల్లలను వ్యవస్థాపకులుగా ప్రోత్సహించడం ద్వారా వారి భవిష్యత్తును చూసుకునేలా వారిని శక్తివంతం చేయవచ్చు. వారు సృజనాత్మకత, సమస్య పరిష్కారం మరియు స్థితిస్థాపకత వంటి విలువైన నైపుణ్యాలను నేర్చుకోవచ్చు. విజయవంతమైన మహిళా పారిశ్రామికవేత్తలకు ఉదాహరణలలో ఓప్రా విన్‌ఫ్రే, సారా బ్లేక్లీ మరియు అరియానా హఫింగ్టన్ ఉన్నారు.

3. నాయకత్వం: నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి అమ్మాయిలను ప్రోత్సహించడం వలన వారు వివిధ వృత్తిపరమైన సెట్టింగులలో విజయం సాధించడంలో సహాయపడుతుంది. అది పాఠ్యేతర కార్యకలాపాలు, స్వయంసేవకంగా లేదా మెంటర్‌షిప్ ప్రోగ్రామ్‌ల ద్వారా అయినా, బాలికలు విశ్వాసాన్ని పొందగలరు మరియు సమర్థవంతంగా ఎలా నడిపించాలో నేర్చుకోవచ్చు.

4. సృజనాత్మకత మరియు కళలు:లి కళలు అమ్మాయిలు తమను తాము సృజనాత్మకంగా వ్యక్తీకరించడానికి మరియు సంతృప్తికరమైన వృత్తిని కొనసాగించడానికి అనేక మార్గాలను అందిస్తాయి. ఇది రచన, సంగీతం, దృశ్య కళలు లేదా ప్రదర్శన కళల ద్వారా అయినా, బాలికలు తమ రంగాలకు గణనీయమైన కృషి చేసిన మహిళా కళాకారులు, రచయితలు మరియు ప్రదర్శకుల నుండి ప్రేరణ పొందవచ్చు.

5. సామాజిక ప్రభావం: చాలా మంది అమ్మాయిలు తమ కమ్యూనిటీలు మరియు ప్రపంచంలో మార్పు తీసుకురావడం పట్ల మక్కువ చూపుతారు. సామాజిక మార్పు ప్రయత్నాలకు నాయకత్వం వహిస్తున్న, ముఖ్యమైన కారణాల కోసం వాదించే మరియు మరింత సమానమైన మరియు న్యాయమైన సమాజాన్ని సృష్టించడానికి కృషి చేస్తున్న మహిళల నుండి వారు ప్రేరణ పొందవచ్చు.

స్ఫూర్తినిచ్చే ఈ రంగాలను అన్వేషించడం ద్వారా, బాలికలు విలువైన నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చు, విభిన్న కెరీర్ మార్గాలను అన్వేషించవచ్చు మరియు చివరికి వారి ఆసక్తులు మరియు అభిరుచులకు అనుగుణంగా ఉపాధి అవకాశాలను నెరవేర్చుకోవచ్చు

చాకిలం హారిక
సిద్దిపేట

పిల్లల్లో ప్రతిభాను వెలికి తీసేందుకే కల్చరల్ వార్షిక పరీక్షల నిర్వహణ

నాట్య చారిని జానకి

కాప్రా, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :

కుషాయిగూడ లోని శ్రీ మహా ఇన్స్టిట్యూట్ ప్రాంగణంలో సురభారతి కళా కేంద్రం కలకత్తా యూనివర్సిటీ అనుబంధ సంస్థ చినుకు కల్చరల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో కల్చరల్ ఎగ్జామ్స్ నిర్వహించారు. కూచిపూడి, భరతనాట్యం, వెస్ట్రన్ డాన్స్, కీబోర్డ్ మొదలగు వాటికి వార్షిక పరీక్షలు నిర్వహించారు. ఢిల్లీ నాట్య చారిని జానకి దేవి పర్యవేక్షకులుగా విచ్చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅదితులు యోగా గురువు అశోక్ కుమార్ పాండే జ్యోతి ప్రజ్వలన చేసి ఎగ్జామ్ సెంటర్ ను ప్రారంబించ్చారు. ఆయన తనదైన రీతిలో పిల్లలకు మనో బలాన్ని మనో ధైర్యాన్ని ఇచ్చి ఆశీర్వదించారు. చినుకు కల్చరర్ సొసైటీ ప్రిన్సిపల్ అనుదీప్తి ఆధ్వర్యంలో పరీక్షలు నిర్విరామంగా ఉదయం 10 నుండి సాయంత్రం 7 గంటలవరకు జరిగాయి ఈసీఐఎల్, ఏఎస్ రావు నగర్, నాచారం, చింతాల్, చుట్టుపక్కల నుంచి గురువులు ఇందుమతి, రజిత, లలిత, లక్ష్మీదేవి ,శ్రీదేవి శిష్య బృందం దాదాపు 200 మంది ప్రత్యక్షంగా పాల్గొనడం జరిగింది. పరీక్ష అనంతరం జానకి దేవి మాట్లాడుతూ.. పిల్లల్లో ఎంతో

ప్రతిభ ఉంటది వాటిని వెలికి తీసే ప్రయత్నం లో భాగమే ఈ పరీక్షలు అని పేర్కొన్నారు. చినుకు కల్చరల్ సొసైటీ అధ్యక్షులు పిఎన్ మూర్తి పరీక్ష లో పాల్గొన్న పిల్లలను ఎంతో ఓపికతో తీసుకువచ్చిన, ప్రోత్సహించిన తల్లిదండ్రులను అభినం దించారు. శ్రీ మహా ఇన్స్టిట్యూట్ కూచిపూడి గురువు సాయి మహల్య ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా 15 మంది విద్యార్థులు ఈసారి పరీక్షల్లో పాల్గొనడం జరిగింది. ఎగ్జామ్స్ సెంటర్ గా ఈ అవకాశం ఇచ్చిన చినుకు కల్చరల్ సొసైటీ వ్యవస్థాపకులు పిఎన్ మూర్తికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాం అని శ్రీ మహా ఇన్స్టిట్యూట్ అధినేత లావణ్య తెలిపారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న కేటీ రామారావు

మల్కాజిగిరి, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :

హిందూ ముస్లింలు సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పేర్కొన్నారు. మంగళవారం నేరేడ్ మెట్ లోని జీకే ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి మాజీ హెూంమంత్రి మహమూద్ అలీ, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి తో కలిసి కేటీ రామారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఇఫ్తార్ విందులో వారు పాల్గొని ముస్లిం సోదరులకు ఫలాలను తినిపించి వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే రంజాన్ మాసం వారికి శుభం కలిగించాలని కాంక్షించారు.ఈ పండుగ వారికి అన్ని విజయాలను తీసుకురావాలని కోరారు. అనంతరం యువకులతో కాసేపు ముచ్చటించి సెల్ఫీలు దిగి ఆ లింగనం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంబిసి కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, నే రెడ్ మెట్ డివిజన్ కార్పొరేటర్ మినా ఉపేందర్ రెడ్డి,వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా కిషోర్ గౌడ్, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్,మాజీ కార్పొరేటర్లు, స్థానిక నాయకులు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు ప్రారంభం

గోదావరిఖని ప్రత్యేక ప్రతినిధి, జనం సాక్షి : సింగరేణి కార్మికుల కోసం అలుపెరుగని పోరాటం చేసి అనేక హక్కులు సాధించిన టీబీజీకేఎస్ లో పెద్ద ఎత్తున సభ్యులుగా నమోదు కావాలని యూనియన్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ మిరియాల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం గోదావరిఖని టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సింగరేణి కార్మికులను భాగస్వామ్యం చేయటంలో కీలకపాత్ర పోషించామని తెలిపారు. పిడికెడు మందితో ప్రారంభమై అంచలంచెలుగా ఎదిగి సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం గా నిలిచిన ఘన చరిత్ర కలిగిన యూనియన్ ప్రస్థానాన్ని ఆయన వివరించారు. కార్మిక హక్కుల సాధన కోసం పోలీసు కేసులను, జైలు జీవితాన్ని అనుభవించిన బలమైన నాయకులు కలిగిన యూనియన్ ను ఆదరించాలని ఆయన కోరారు. సింగరేణి పరిశ్రమ విస్తరణకు, నూతన ఉద్యోగాల కల్పనకు, సింగరేణి ఆధ్వర్యంలో కొత్త బొగ్గు గనుల తవ్వకానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై జరిపే పోరాటంలో కార్మికులు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నూనె కొమురయ్య, మాదాసి రామమూర్తి, పర్లపల్లి రవీందర్, ఎల్. వెంకటేష్, జహీద్ పాషా, చెల్పూరి సతీష్ పోలాడి శ్రీనివాసరావు,, కొంద్ర అంజయ్య, చల్ల రవీందర్ రెడ్డి, కొయ్యడ రమేష్ మహమ్మద్ ఘని, జనగామ మల్లేష్ గరిమెళ్ళ మహేందర్, తిరుపతి, భాస్కర్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

దేశ ప్రజలందరిని ఆకట్టుకునేలా జాతీయ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో

- 6న జరిగే జన జాతర బహిరంగ సభను విజయవంతం చేయాలి
- టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాస్కిగౌడ్

ఎల్బీనగర్, ఏప్రిల్ 2 (జనం సాక్షి) :

దేశ ప్రజలందరిని ఆకట్టుకునేలా జాతీయ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఉండనుందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాస్కిగౌడ్ పేర్కొన్నారు. ఈనెల 6న తుక్కుగూడలో ఫ్యాబ్ సిటీ వద్ద నిర్వహించనున్న జన జాతర బహిరంగ సభ ఏర్పాట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే రంగారెడ్డి, ఇతర నాయకులతో కలిసి మధుయాష్కి గౌడ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మధు యాస్కి గౌడ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ హాజరయ్యే ఈ సభకు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిగా కార్యకర్తలు, ప్రజలు హాజరు కానున్నారని పేర్కొన్నారు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఐదే తుక్కుగూడలో విడుదల చేసిన ఆరు గ్యారెంటీల మేనిఫెస్టో ప్రజలను ఆకట్టుకుందని, దీంతో ప్రజలు కాంగ్రెస్ నమ్మి ఓటేసి గెలిపించారన్నారు. వారి నమ్మకాలని గౌరవిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజులలోనే ఐదు గ్యారెంటీలను అమలు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే ప్రభుత్వం అన్నారు. కర్ణాటక, తెలంగాణలలో కాంగ్రెస్ అమలు చేస్తున్న గ్యారెంటీలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కాపీ

కొట్టే ప్రయత్నం చేస్తుందని, మోడీ గ్యారెంటీ అంటూ కొత్త పదాలు వాడటం మొదలు పెట్టారన్నారు. మల్లికార్జున కార్గే, రాహుల్ గాంధీ విడుదల చేయనున్న మేనిఫెస్టో కూడా దేశ రాజకీయాలను, పార్లమెంట్ ఎన్నికలను మలుపు తిప్పనుందన్నారు. ఇండియా కూటమి ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ దుర్మార్గ పాలన, కెసిఆర్ కుటుంబం చేసిన అరాచకాలు తెలంగాణ ప్రజల్లో ఇంకా మెదులుతున్నాయని, తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాల్లో ఒకటి కూడా గెలవలేని దుస్థితికి ఆ పార్టీ దిగజారింది అన్నారు. రాష్ట్రంలో 15 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించినుందన్నారు. బహిరంగ సభను భారీ జన ప్రవాహంతో విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మహబూబ్నగర్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్రెడ్డి, కేఎల్ఆర్, నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, చల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి పాల్గొన్నారు.

తండ్రి కొడుకులు జైలుకుపోవడం తథ్యం

- ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశంలో వ్యాఖ్యనించిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
- మరోసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేతల్లో చూపిస్తానన్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి

చేవెళ్ల ఏప్రిల్ 02(జనంసాక్షి) మే 13 న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బూత్ స్థాయి ఏజెంట్ల సమావేశం చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జి పామేనా భీమ్ భరత్ అధ్యక్షతన పార్లమెంట్ కేంద్రంలోని కెసిఆర్ గార్డెన్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ...ఎన్నికలలో బూత్ అధ్యక్షుల పాత్ర కీలకమన్నారు. గత పది ఏళ్లలో రాష్ట్రంలో 9 లక్షల కోట్ల విధ్వంసం జరిగిందని కెసిఆర్ రాష్ట్రాన్ని హైటెక్ దోపిడీ చేశాడన్నారు. కెసిఆర్ చేవెళ్ల ప్రాంతానికి తీరని అన్యాయం చేసిందని త్వరలో తండ్రి కొడుకు జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. రాష్ట్రంలో ఫోన్ టాపింగ్ చేస్తూ... రాజకీయ నాయకులు సినీ ప్రముఖులు వ్యాపారస్తులను దోచుకున్నారని వ్యాఖ్యనించారు. ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ గ్రామాన ఇందిరమ్మ కమిటీలు వేస్తామన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో నాలుగు గ్యారంటీ పథకాలను విజయవంతంగా అమలు చేసుకున్నామని తెలిపారు. పార్లమెంటులో మన ప్రాంత అభివృద్ధి

కొరకు కొట్లాడాలంటే రంజిత్ రెడ్డిని గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పది సంవత్సరాలు కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ లు ఉండి రంగారెడ్డి జిల్లాకు ఏం చేసిందని ప్రశ్నించారు. రీడిజన్ పేరుతో ప్రాణహిత–చేవెళ్ళ డిసైన్ మార్చి ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేశారన్నారు. ఈ ప్రాంతానికి అన్యాయం చేసిన బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి, డిసిసి మాజీ అధ్యక్షులు వెంకట స్వామి, పిసిసి ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, జోష్ణాశివా రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు సున్నపు వసంతం, షాబాద్ దర్శన్, బలవంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ శైలజ ఆగి రెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు సమత వెంకటరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, గోనె ప్రతాపరెడ్డి, పిసిసి కార్యదర్శి పెంటయ్య గౌడ్, రవీందర్ రెడ్డి, వినోద్ గౌడ్ పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
03 ఏప్రిల్ 2024
తెలంగాణ

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి..

బలరాం నాయక్ గెలుపు కోసం కృషి చేయాలి..

మంత్రి తుమ్మల నాగేశ్వరరావువెల్లడి..

ఇల్లందు ఏప్రిల్ 2 (జనంసాక్షి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య క్యాంపు కార్యాలయంలోఈ మంగళవారంనాడు మహబూబాబాద్ పార్లమెంటరీ పరిధిలోని నర్సంపేట, మొహబాద్, పినపాక, ములుగు, డోర్నకల్ భద్రాచలం అశ్వరావుపేట మొత్తం ఏడు నియోజకవర్గాల శాసన సభ్యుల సమన్వయ సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ..ఈనెల 6న హాజరయ్యే కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ సభను విజయవంతం చేసేందుకు పార్లమెంటరీ నియోజకవర్గములోని ప్రతి గ్రామపంచాయతీ నుండి ఎక్కువ సంఖ్యలో కార్యకర్తలను తరలించాలని,పార్లమెంటరీ మహబూబాబాద్ అభ్యర్థి బలరాం నాయక్ మెజార్టీ గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను ప్రోత్సహించి ప్రచార నిర్వహించేందుకు పార్లమెంటరీ నియోజకవర్గ ప్రతి శాసనసభ్యుడు పోలింగ్ జరిగేంతవరకు కృషి చేయాలని తుమ్మల అన్నారు. ప్రతి నియోజకవర్గంలో నుండి ఎంతమంది రానున్నారో ఎన్ని వెహికల్స్ వస్తాయో త్వరితగతిన తెలపాలని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని 10 ఏళ్లు పాలించిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రభుత్వంలో విసిగి వేసారిన రాష్ట్ర ప్రజలు సోనియా ఇచ్చిన హామీ మేరకు ప్రజలు కాంగ్రెస్ పార్టీ మీద విశ్వాసంతో అభిమానంతో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిందని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముందు గత ప్రభుత్వం చేసిన కింది నుంచి పై దాకా అవినీతి అక్రమాలు ఆర్థిక దోపిడీ తో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అగమ్య గోచరంగా మారిపోయి ఉందని తెలిపారు.ఇట్లాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వంద రోజుల్లో సాధ్యం కాకపోయినప్పటికీ ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకపోయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన సహచర మంత్రివర్గం కృషిచేసి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని పట్టుదలతో కంకణ బద్ధులై ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రాష్ట్రం యావత్తు గ్రామం నుండి రాజధాని వరకు ఆడపడుచులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిందని, రాజీవ్ ఆరోగ్య పథకం 5 లక్షల వరకే పరిమితం ఉన్నప్పటికీ దానిని 10 లక్షల వరకు ఉచిత వైద్యాన్ని పొందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరచిందని తెలిపారు. అంతేకాక ఇటీవలనే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ను పొందే విధంగా పథకం అమలు చేసిందని, 500 రూపాయలకే గ్యాస్ పథకాన్ని సైతం అమలు పరిచిందని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు 200 గజాల ఉచిత స్థలాన్ని ఆయన తెలిపారు. ఇంటి స్థలం ఉన్న అర్హత ఉన్న పేద ప్రజలకు ఇల్లు

నిర్మించుకునేందుకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం సైతం ఇవ్వబోతున్నట్లు ఆయన తెలిపారు. ఇంకా రెండు మూడు పథకాలను సైతం అమలు చేసేందుకు రూపకల్పనను చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే ఈ ప్రజా ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజల అండదండలు ఉండాలని ఇందుకు పార్లమెంటరీ ఎన్నికలలో అత్యధిక స్థానాలు గెలిపించె బాధ్యతను ప్రజలు తీసుకోవాలన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని శక్తివంతంగా బలోపేతం చేసేందుకు కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు శక్తిని ఇవ్వాలని ఆయన కోరారు.ప్రజలకు చేరువుగా ఉండే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి అండదండలుగా ఉండి బలరాం నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్, మహబూబాబాద్ పార్లమెంటరీ అభ్యర్థి బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకటరావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్, డిసిసి అధ్యక్షులు అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ పో దెం వీరయ్య, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, పట్టణ నాయకులు మడుగు సాంబమూర్తి, బొల్లం సూర్యం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొక్కు నాగేశ్వరరావు, టిఎస్పిసిసి రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రముఖ కూరగాయల వ్యాపారి జానీ, సిరిమల్లె రాజు, కంచర్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుమిత్ కోరి, ఇల్లందు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ భోగానంద కిషోర్ , సిహెచ్ వెంకన్న సార్, కాంగ్రెస్ నాయకులు గోచికొండ సత్యనారాయణ, ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ ఎదలపల్లి అనసూయ, జిల్లా కాంగ్రెస్ నాయకురాలు కటకం వరలక్ష్మి మేడం,జిల్లా మహిళా నాయకురాలు గోచికొండ శ్రీదేవి,గడ్డం వెంకటేశ్వర్లుతదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంలో 'ఐ ఓట్ ఫర్ షూర్' అనే నినాదంతో నిర్వహించిన 5కె రన్

అధికారులతో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 02 (జనంసాక్షి): ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వీలుగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో మంగళవారం ఉదయం 'ఐ ఓట్ ఫర్ షూర్' అనే నినాదంతో నిర్వహించిన 5కె రన్ ఉత్సాహంగా సాగింది. వివిధ వర్గాల వారు స్వచ్ఛందంగా 5కె రన్ లో పాల్గొని ప్రజాస్వామ్య పరిణతి చాటారు. వివిధ శాఖల అధికారులతో పాటు యువజన సంఘాల ప్రతి నిధులు, విద్యార్థిని విద్యార్థులు, యువతీ యువకులు పెద్ద ఎత్తున 5కె రన్ లో భాగ స్వాములయ్యారు. 5కె రన్ విజయవంతానికి ముందస్తుగానే అధికారులు విస్తృత స్థాయిలో చేపట్టిన ఏర్పాట్లు సత్ఫలితాలు ఇచ్చాయి. సర్దార్ పటేల్ స్టేడియం నుండి చేపట్టిన 5కె రన్ ను జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్, మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెకర్స్ సత్యప్రసాద్, మధుసూదన్ నాయక్, జెండా ఊపి ప్రారంభించారు. ఐ ఓట్ ఫర్ షూర్ అనే నినాదాలు రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ వివిధ వర్గాల వారు సర్దార్ పటేల్ స్టేడియం నుంచి లకారం పార్క్ వరకు పరుగు నిర్వహించారు. పరుగులో ప్రతిభ కనబరిచిన నలుగురికి జిల్లా కలెక్టర్ నగదు బహూకరించారు. అనంతరం అందరూ కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు హక్కు వినియోగించు కుంటామని ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటిన

ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 5కె రన్ లో వెయ్యి మంది యువత పాల్గొన్నారని, వీళ్ళందరూ కూడా తప్పనిసరిగా ఓటర్ గా పేరు నమోదు చేసుకోవాలని, నమోదు చేయడానికి ఏప్రిల్ 14 లాస్ట్ డేట్ అని, నమోదయిఉంటే ఓటు హక్కుని తప్పనిసరిగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి మే 13వ తారీకు ఉపయోగించుకోవాలని సూచించారు. సి విజిల్ యాప్ గురించి ప్రతి ఒక్కరు తెలుసు కోవాలని, ఈ యాప్ ని డౌన్లోడ్ చేసుకుని, రాజకీయ నాయకులు ప్రలోభాలకు గురి చేస్తే ఒక ఫోటోతీసి పంపిస్తే టీం వెంటనే అక్కడికి వెళ్లి వాళ్ళని అదుపులోకి తీసుకుంటుందని చెప్పారు.మునిసిపల్ కమిషనర్ ఆదర్శ సురభి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని, 13వ తేదీన జరిగే ఎన్నికల్లో వినియోగించుకోవాలని కోరారు. ఓటరు హెల్ప్ లైన్ యాప్ ద్వారా వారి ఓటు హక్కు ఎక్కడ ఉందో తెలుసుకోవచ్చని, సి విజిల్ యాప్ ద్వారా అవినీతి అక్రమాలను అరికట్టవచ్చని చెప్పారు. 5కె రన్ లో పాల్గొన్న , శిక్షణ కలెక్టర్ మయాంక్ సింగ్, యూవరాజ్, డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పీఓ ఏపీఓ శిక్షణ తరగతులకు హాజరుకాని వారిపై చర్యలు తప్పవు

జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):

లోక్ సభ ఎన్నికలు- 2024 నేపథ్యంలో నియోజకవర్గాల వారీగా పీఓ, ఏపీఓలకు ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణ తరగతుల కార్యక్రమానికి మొత్తం 2832 మందికి గాను 2719 మంది హాజరు కాగా, 113 మంది గైర్హాజరయ్యారని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. నియోజకవర్గాల వారీగా సూర్యాపేటలో 65 మంది, కోదాడలో 15, హుజూర్ నగర్ లో 23, తుంగతుర్తిలో 10 మంది మొత్తం 113 గైర్హాజరయ్యారని తెలిపారు. హాజరు కాని పీఓ, ఏపీఓ లకు కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నేటి ఉదయం 10 గంటలకు ఎన్నికల నిర్వహణపై మరో అవకాశంగా శిక్షణ ఇవ్వ నున్నట్లు తెలిపారు.శిక్షణకు బుధవారం కూడా హాజరు కానీ యెడల షోకాజ్ నోటీస్ తో పాటు ఆర్పీ యాక్ట్ ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేయనున్నట్లు తెలిపారు.

బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

ఎఫ్ఎస్టీ ఎస్ఎస్టీ టీముల్లో హాజరు కాని వారిపై చర్యలు

-జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
జిల్లాలోని ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ కేంద్రాలను పరిశీలించటానికి, వాస్తవ పరిస్థితిని జిల్లా ఎన్నికల అధికారికి నివేదిక అందజేయుటకు ముగ్గురు జిల్లా స్థాయి అధికారులు నియమించటం జరిగిందని, కేంద్రాల్లో ఏమైనా లోపాలను గుర్తిస్తే అక్కడే ఆ కేంద్రంలో ఉన్న బృంద ప్రతినిధికి నివృత్తికై తెలియజేయటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అదే విధంగా నియమించిన అధికారులు ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు చేసి నివేదికలను అదనపు కలెక్టర్, ఆర్డీఓ,డీఎస్పీలకు అందజే యాలని, మూడు విడతలలో పని చేస్తున్న అధికారులు ఎవరైనా హాజరు కాకపోయినా,సరైన రీతిలో తనిఖీలు చేపట్టకపోయినా ఎన్నికల చట్టం ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

ఖమ్మం జిల్లా గడ్డపై బీజేపీ జెండా ఎగురవేయాలి

బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు పిలుపు

ఖమ్మం అర్బన్, ఏప్రిల్02(జనంసాక్షి)
ఖమ్మం నగరంలోని సప్తపది ఫంక్షన్ హాల్ లో ఖమ్మం నియోజకవర్గ శక్తి కేంద్ర ఇన్చార్జిలతో బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాజాపా రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ధర్మారావు మాట్లాడుతూ శక్తి కేంద్రాల ఇన్చార్జిలు సాయి గణేష్ ను స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎంపి తాండ్ర వినోద రావు గారి గెలుపు కోసం శ్రమించాలని కోరారు. సోషల్ మీడియా వేదికగా, జనం రద్దీగా ఉండే ప్రదేశంలో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి చర్చించాలని కోరారు. బిజెపి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, రాష్ట్ర ప్రభుత్వం తన ప్రయోజనాల కోసం ఆ నిధులను వినియోగించుకుంటుందని అన్నారు. అదే ఖమ్మం జిల్లా ఎంపీ అభ్యర్థిగా బిజెపిని గెలిపిస్తే ఆ నిధులను జిల్లా ప్రజలకు ఉపయోగించవచ్చని వివరించారు. ఈసారి ఎన్నికల్లో ఖమ్మం జిల్లా గడ్డపై బీజేపీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఖమ్మం జిల్లాకు సుమారు 1200 కోట్ల వరకు నిధులను కేటాయించిందని, వాటిలో ముఖ్యంగా ఖమ్మం నుండి హైదరాబాద్ విజయవాడ వంటి మహానగరాలకు నేషనల్ హైవే లను ప్రకటించిందన్నారు. ఖమ్మం జిల్లా బిజెపి పార్టీ ఎప్పుడు ప్రజల తరఫున పోరాడుతూనే ఉంటుందని దానికి నిదర్శనమే వెలుగుమట్ల స్థల బాధితులు తరఫున బిజెపి పోరాడి వారికి స్థలాలు కేటాయించిందని అన్నారు. అదేవిధంగా గొల్లపాడు లో స్థలాలు కోల్పోయిన బాధితులకు కూడా బిజెపి అండగా ఉండి వారికి వేరొక చోట స్థలాలను కేటాయించే వరకు పోరాడిందని అన్నారు. ఇవే కాకుండా సుమారు 25 ఏళ్ల క్రితం ఖమ్మం రైల్వే స్టేషన్ నిర్మాణం జరిగిందని ఆ తర్వాత నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చి దానికి నిధులు కేటాయించి అభివృద్ధి చేసిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం 20 లక్షల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు నిధులు కేటాయించిందని వాటిని గత ప్రభుత్వం దుర్వినియోగం

చేసిందని తెలిపారు. కరోనా వచ్చిన నాటి నుండి పేదలకు అందే రేషన్ బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని, మరో రెండేళ్లపాటు అంటే ఆరేళ్లపాటు నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు.బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ ఈసారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అని , 400 సీట్లు వస్తాయని ఇప్పటికే అన్ని సర్వేలు చెబుతున్నాయని అన్నారు. అయితే ఆ 400 సీట్లలో ఖమ్మం కూడా ఉండాలని దానికి శక్తి కేంద్రాల ఇన్చార్జిలు శక్తివంచన లేకుండా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ 45 రోజులపాటు శ్రమించి శక్తి కేంద్రాల ఇన్చార్జిలు పనిచేస్తే బిజెపి ఖమ్మం జిల్లా సీట్ కైవసం చేసుకుంటుందని అన్నారు. ఖమ్మం జిల్లా లో పుట్టిన బిడ్డగా ఇక్కడ సమస్యలు పూర్తిగా తనకు తెలుసని తను ఎంపీగా గెలిపిస్తే పెద్ద ఎత్తున నిధులు ఖమ్మం కు తీసుకొని వస్తానని తెలిపారు. ఎన్నికల్లో ఖమ్మం జిల్లా బిజెపి నుండి ఒక్క అవకాశం అనే నినాదంతో ముందుకు వెళ్దామని పిలుపునిచ్చారు. తను ఎంపీగా గెలిస్తే తను మాత్రమే గెలిచినట్లు కాదని జిల్లాలో ఉన్న ప్రజలంతా ఎంపీగా గెలిచినట్లేనని అన్నారు. ఎన్నికలకు సమయభావం తక్కువగా ఉందని శక్తి కేంద్రాల ఇన్చార్జిలు ప్రతి ఇంటికి వెళ్లి బిజెపి అందిస్తున్న పథకాల గురించి వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్య నారాయణ గారు,పార్లమెంట్ ప్రభారీ నంబూరి రామలింగేశ్వర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అసెంబ్లీ కన్వీనర్ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య,దొంగల సత్య నారాయణ మరియు వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలి

రైతులకు ప్రభుత్వ మద్దతు ధర కల్పించాలి

దళారి వ్యవస్థపై గట్టి నిఘా

వసతులు సరిగా లేకపోవడంతో సిబ్బందిపై ఆగ్రహం

జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
రైతులు నాణ్యమైన ధాన్యంను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. మంగళవారం చివ్వెంల మండలం కుడకుడలో మెప్మా ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం, ఆత్మకూర్(ఎస్), నెమ్మికల్ కందగట్లలో పీఏసీఎస్ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు దళారుల నుండి మోస పోకుండా ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల్లో గట్టి నిఘా ఉంచాలని, రైతులు నేరుగా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అన్నారు. పీఏసీఎస్ ల ద్వారా ఏర్పాటు చేసిన కేంద్రాలలో టెంట్, త్రాగు నీరు వసతి లేకపోవడంతో నిర్వాహకులు, సిబ్బందిపై అగ్రహం వ్యక్తం చేశారు.రైతులు తెచ్చే ధాన్యంలో తేమ శాతం 17 మించకుండా ఉండాలని,ధాన్యం శుద్ధి చేసే యంత్రం ద్వారా శుభ్రపర్చాలన్నారు.అన్ని కేంద్రాలలో గన్నీ సంచులు, తేమశాతం మిషన్లు, ధాన్యం శుద్ధి చేసే యంత్రాలు, టార్పాలిన్లు, కూలీలను అందుబాటులో ఉంచాలని సూచించారు.కేంద్రాల్లో రైతులు ఎక్కడ కూడా ఇబ్బంది పడకుండా అన్ని మౌళిక వసతులు కల్పించాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ ఉంచకుండా వెంటనే ట్యాగింగ్ చేసిన ఆయా మిల్లులకు వెంటనే తరలించాలన్నారు.వ్యవసాయ శాఖ అధికారులతో పాటు అనుబంధ శాఖ అధికారులు నిరంతరం రైతులకు అందుబాటులో ఉండి నాణ్యమైన ఆరబెట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా రైతులలో అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వినోద్ కుమార్, పిఏసిఎస్ సిబ్బంది, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని వదిలే ప్రసక్తే లేదు :ఎంపీ నామ

పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి

ఎకరాకు రూ.25 వేలు పరిహారం చెల్లించాలి

రైతు సమస్యలపై నామ నేతృత్వంలో కలెక్టర్ గౌతమ్ కు వినతి పత్రం

ఖమ్మం బ్యూరో, ఏప్రిల్02(జనంసాక్షి)
ప్రజలు , రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, పంట నష్టపోయిన రైతులకు సత్వరమే ఎకరాకు 25 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని , ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అదనంగా ఇస్తానన్న 500 రూపాయలు బోనస్ ను తక్షణమే ఇవ్వాలని, మంచినీటి ఎద్దడి లేకుండా సమస్యను పరిష్కరించాలని తదితర సమస్యల పరిష్కారం కోరుతూ బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి నామ నాగేశ్వరరావు నేతృత్వంలో పార్టీ ప్రతినిధి బృందం సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ గౌతమ్ ను కలిసి రైతు సమస్యలపై వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ తాగు , సాగునీటి ఎద్దడితో ప్రజలు, రైతులు అల్లాడిపోతున్నారని గతంలో ఎన్నడూ లేని దుస్థితి నేడు దాపురించిందని అన్నారు .సమస్యను పరిష్కరించే వరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తి లేదని, ఎంతటి పోరాటానికి అయినా సిద్ధమని నామ స్పష్టం చేశారు సాగునీరందక చేతికి వచ్చిన పంట ఎండిపోయిందని, వరి , మొక్కజొన్నకు పెద్ద ఎత్తున నష్టం జరిగిందని , ప్రభుత్వం వెంటనే సర్వే చేసి ఎంత నష్టం జరిగిందో అంచనా వేసి వెంటనే రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు ప్రతి ఎకరాకు రూ.25 000 చొప్పున పరిహారం చెల్లించాలని కోరారు .బీఆర్ఎస్ ప్రతినిధి బృందం జిల్లా వ్యాప్తంగా పర్యటించి వరి, మొక్కజొన్న తదితర పంటలు బాగా నష్టపోయినట్లు

అంచనా వేయడం జరిగిందని చెప్పారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగిందని సత్వరమే రైతులకు పరిహారం చెల్లించే విషయంలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరినట్టు ఈ సందర్భంగా నామ వెల్లడించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , పార్టీ జిల్లా అధ్యక్షులు ,ఎమ్మెల్సీ తాతా మధు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , పార్టీ నాయకులు కొండబాల కోటేశ్వరావు , మదన్ లాల్, బెల్లం వేణు ,బాణాల వెంకటేశ్వరరావు, చింతకాని మండల పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, కార్యదర్శి వెంకట రామారావు, జడ్పిటిసి తిరుపతి కిషోర్, వైస్ ఎంపీపీ హనుమంతరావు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య, రైతు సమన్వయ సమితి జిల్లా నాయకులు మంకెనరమేష్ , రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ రత్నాకర్ ,సర్పంచుల సంఘం నుంచి అధ్యక్షులు కన్నేబోయిన కుటుంబరావు , మండల నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఖమ్మం లోకసభ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం

ఖమ్మం అర్బన్,ఏప్రిల్ 2 (జనంసాక్షి):
తీవ్ర కష్టనష్టాలలో ఉన్న రైతన్నలతో కలిసి బీఆర్ఆర్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వారి న్యాయమైన హక్కుల సాధనకు పోరాడుతున్నారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.దండుగ అనుకున్న వ్యవసాయాన్ని ఆచరణలో పండుగ చేసి నిరూపించిన గొప్ప పాలనాదక్షులు, నాయకులు కేసీఆర్ అని ఆయన కొనియాడారు.రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, పార్టీ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అధ్యక్షులు తాతా మధు,రేగా కాంతారావు,మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,తాటి వెంకటేశ్వర్లు,మెచ్చా నాగేశ్వరరావు తదితరులతో కలిసి ములకలపల్లి మండలం నర్సాపురంలో మంగళవారం జరిగిన ఖమ్మం లోకసభ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,ఇప్పటి పాలకులకు నీటి యాజమాన్య పద్ధతులు తెలియక సకాలంలో సాగునీరందిక పంటలు ఎండిపోవడానికి ప్రధాన కారకులయ్యారని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా ఖమ్మం సస్యశ్యామలం చేసేందుకు కేసీఆర్ పక్కా ప్రణాళికతో ముందుకు సాగిన విషయాన్ని గుర్తు చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పాలకులు ఆచరణలో అమలు చేయలేకపోతున్నారని నిశితంగా దుయ్యబట్టారు.తెలంగాణ రాష్ట్ర సాధనకు అలుపెరగని పోరాటం

చేసిన,ప్రజల న్యాయమైన హక్కుల కోసం లోకసభలో నిరంతరం గొంతువిప్పే నామ నాగేశ్వరరావు ఖమ్మం నియోజకవర్గం నుంచి తిరిగి పోటీ చేస్తున్నారని, మనమందరం మరింత ఐకమత్యంతో భారీ ఓట్ల మెజారిటీతో గెలిపిద్దామని ఎంపీ రవిచంద్ర పిలుపునిచ్చారు.నామతో పాటు తెలంగాణలోని 10నుంచి 12సీట్లలో బీఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమైందని ఎంపీ వద్దిరాజు ధీమాగా చెప్పారు.ఈ సమావేశంలో జెడ్పీటీసీలు వెంకట్ రెడ్డి,నాగమణి, ఎంపీపీలు శ్రీరామమూర్తి,మల్లె నాగమణి, పలువురు ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు, నాయకులు, ప్రముఖులు, గులాబీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ","వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి వర్ధిల్లాలి","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","కారు గుర్తుకే మన ఓటు","గెలిపిద్దాం గెలిపిద్దాం టీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావును గెలిపిద్దాం"అనే నినాదాలు హోరెత్తాయి.

వరుస లాభాలకు బ్రేక్..

111 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల లాభాల జోరుకు బ్రేక్ పడింది. మూడు రోజుల పాటు వరుసగా లాభపడిన సూచీలు.. మంగళవారం నాటి ట్రేడింగ్‌లో నష్టాలు చవిచూశాయి.మిశ్రమ అంతర్జాతీయ సంకేతాలు, గరిష్ఠాల వద్ద మదుపరులు లాభాల స్వీకరణకు దిగడం వంటివి ఇందుకు కారణం. అమెరికాలో తాజాగా వెలువడిన గణాంకాలు వడ్డీ రేట్ల కోత ఆలస్యం కావొచ్చన్న ఆందోళనలు పెంచాయి. ఈ ప్రభావం ఐటీ స్టాక్స్‌పై పడింది.సెన్సెక్స్ 74,022.30 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమై తర్వాత నష్టాల్లోకి జారుకుంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 73,743.77 – 74,099.78 మధ్య చలించింది. చివరికి 110.64 పాయింట్లు కోల్పోయి 73,903.91 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 8.70 నష్టపోయి 22,453 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.39గా ఉంది.సెన్సెక్స్‌లో కోటక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఐసీఐసీఐ బ్యాంక్, సన్‌ఫార్మా, ఇన్ఫోసిస్ షేర్లు నష్టపోయాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, నెస్లే ఇండియా, టాటా మోటార్స్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ చమురు మరింత పెరిగి 89 డాలర్లకు చేరింది. బంగారం సైతం ఔన్సు 2,278 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

'బీమా'పై అవగాహన అవసరం

జనంసాక్షి:జీవిత బీమా, ఆరోగ్య బీమా, వాహన బీమా.. ఏదైనా బీమా సౌకర్యాన్ని ప్రస్తుతం ఆన్‌లైన్‌లో/ఆఫ్‌లైన్‌లో పొందొచ్చు. ఆన్‌లైన్ మోడ్ కంటే ఆఫ్‌లైన్ మోడ్ దశాబ్దాల నుంచి కొనసాగుతూ ఉంది.కొవిడ్, లాక్‌డౌన్‌ల పరిణామాలతో ఆన్‌లైన్ మోడ్ బాగా ప్రాముఖ్యతను సంతరించుకుంది. వివిధ రకాల బీమా పాలసీలను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. చౌకైన పాలసీలతో పాటు, మెరుగైన ఫెక్సిబిలిటీని పొందడమే కాకుండా పాలసీలను సరిపోల్చుడానికి, మీకు బాగా సరిపోయేదాన్ని ఎంచుకోవడానికి ఆన్‌లైన్‌లో పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. పాలసీ కొనుగోలు చేసేటప్పుడు ఈ రెండింటిలో ఏది మంచిదో తెలుసుకోవడానికి వీటి మధ్య వైవిధ్యాలను తెలుసుకోవాలి.బీమా సంస్థకు సంబంధించిన అధికారిక వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్‌కు లాగిన్ అవ్వాలి. వ్యక్తిగత వివరాలను ఆన్‌లైన్‌లోనే నమోదు చేయాలి. ఎలాంటి భౌతిక పత్రాలనూ సమర్పించాల్సిన అవసరం లేదు. కొన్ని ముఖ్యమైన పత్రాలను అప్‌లోడ్ చేస్తే సరిపోతుంది. ఈ వివరాలను బట్టి ప్రీమియం ఎంత అనేది బీమా సంస్థ నిర్ణయిస్తుంది. అయితే, ఇక్కడ నిబంధనలు జాగ్రత్తగా పరిశీలించి ఆ తర్వాత ప్రీమియం ఆన్‌లైన్‌లోనే చెల్లించాలి. తదనంతరం పాలసీ డాక్యుమెంట్‌ను బీమా సంస్థ వినియోగదారుడి ఇ-మెయిల్‌కు వెంటనే పంపుతుంది. ఆఫ్‌లైన్‌లో బీమా పాలసీని కొనుగోలు చేస్తే వినియోగదారులు బీమా ప్లాన్స్‌ను మాన్యువల్‌గా సరిపోల్చాలి. దరఖాస్తును పూర్తి చేసి, ఆ దరఖాస్తులో అడిగిన వివరాల డాక్యుమెంట్స్‌ను కూడా జతచేసి సమర్పించాలి. అవసరమైన పత్రాలలో వైద్య రికార్డులు, జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డ్, చిరునామా రుజువు మొదలైనవి ఉంటాయి. మీ దరఖాస్తు బీమా సంస్థ ఆమోదించిన తర్వాత పాలసీకి సంబంధించిన రశీదు ఇస్తారు. కీలకమైన బీమా పట్టాను బీమా సంస్థ పోస్ట్‌లో కొన్ని రోజుల్లో పంపిస్తుంది.ఆన్‌లైన్‌లో పాలసీ కొనుగోలు చేసేటప్పుడు బీమా సంస్థకు సంబంధించిన ప్రస్తుత పాలసీదారులు పోస్ట్ చేసిన సమీక్షలను, రేటింగ్స్‌ను తనిఖీ చేయొచ్చు. బీమా సంస్థ విశ్వసనీయత గురించి తెలుసుకోవడానికి ఈ సమీక్షలు, రేటింగ్స్ ఎంతగానో ఉపయోగపడతాయి. ఇదే ఆఫ్‌లైన్‌లో కొనుగోలు చేసినప్పుడు ఏజెంట్ అందించిన సమాచారంపై పూర్తిగా ఆధారపడాలి. ఏజెంట్ల అభిప్రాయం పక్షపాతంగా ఉండే అవకాశం ఉంటుంది.ఆరోగ్య బీమా ద్వారా ఆసుపత్రిలో చేరేముందు.. ఆన్‌లైన్ క్లెయిం ప్రక్రియలో ఇ-మెయిల్ ద్వారా బీమా సంస్థకు తెలియజేయాలి. ఆపై బీమా సంస్థ వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్‌లో అందుబాటులో ఉన్న నెట్‌వర్క్ ఆసుపత్రుల జాబితా నుంచి ఆసుపత్రిని ఎంచుకోవాలి. ఆ తర్వాత క్లెయిం వివరాలను పూరించి, డాక్యుమెంటేషన్ సమర్పించాలి. ఈ దశలు పూర్తి చేసిన తర్వాత పాలసీ నిబంధనల ప్రకారం బీమా సంస్థ నేరుగా ఆసుపత్రికి బిల్లు చెల్లిస్తుంది. ఆఫ్‌లైన్‌లో అయితే.. చికిత్స అవసరం పడినప్పుడు నెట్‌వర్క్ ఆసుపత్రిలో చేరిన వెంటనే బీమా సంస్థ థర్డ్ పార్టీ అడ్మినిస్ట్రేటర్‌కు కాల్ చేసి తెలపాలి. వారు అక్కడి నుంచి ప్రక్రియను నిర్వహిస్తారు. నెట్‌వర్క్ ఆసుపత్రులలో పాలసీ డాక్యుమెంట్‌లోని నిబంధనల ప్రకారం చికిత్స నగదు రహితంగా ఉంటుంది. ఇతర ఆసుపత్రుల్లో చేరితే ముందుగా నగదు చెల్లించి బీమా సంస్థ ద్వారా రీయింబర్స్‌మెంట్ పొందొచ్చు. ఇందుకుగాను స్వయంగా బీమా సంస్థకు చెందిన కార్యాలయానికి వెళ్లాల్సి ఉంటుంది. లేదా బీమా కంపెనీతో సంప్రదించి వారికి అవసరమైన పత్రాలను పోస్ట్ ద్వారా పంపే వీలుంటుంది. మీ బ్యాంకు ఖాతాలో వారు నగదు జమ చేస్తారు.ఆన్‌లైన్‌లో పాలసీ పునరుద్ధరణ చేసుకోవడం చాలా సులభం. బీమా సంస్థ వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్‌ను సందర్శించి రెన్యువల్ (పునరుద్ధరణ) విభాగానికి వెళ్లాలి. మీ మునుపటి పాలసీ నంబర్, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌ను తెలపాలి. పునరుద్ధరణ ప్రీమియాన్ని చెక్ చేసి, ఆన్‌లైన్‌లోనే చెల్లించాలి. దీంతో మీ పాలసీ వెంటనే రెన్యువల్ అయిపోతుంది. ఆఫ్‌లైన్‌లో అయితే, మీ బీమా సంస్థ సమీప శాఖ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ ప్రీమియం చెల్లించాలి. లేదా ఏజెంట్ వద్దకు వెళ్లి ఈ పునరుద్ధరణను పూర్తి చేయొచ్చు. ఆఫ్‌లైన్‌లో ఈ ప్రక్రియకు కొంత సమయం కేటాయించాలి.భారత్ వంటి దేశంలో అందరూ అక్షరాస్యులు కారు. కంప్యూటర్‌ను ఆపరేట్ చేయడం లేదా ఇంటర్నెట్ ఉపయోగించడం అలవాటు లేని వ్యక్తులకు ఆఫ్‌లైనే సరైనది. కొంతమంది ఏజెంట్లు మెరుగైన శిక్షణ పొంది ఉంటారు. వినియోగదారులకు అనుకూలమైన చాలా విషయాలు ఏజెంట్లకు తెలిసే అవకాశం కూడా ఉంటుంది. మెరుగైన సేవలు అందించే ఏజెంట్ లభించినప్పుడు ఆఫ్‌లైన్‌లో కూడా మంచి సలహాలు పొంది సరైన బీమాను కొనుగోలు చేయొచ్చు.

గుడ్ల ధరలు

హైదరాబాద్	వరంగల్
₹ 3.80	₹ 3.82

బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

₹63,350 (22 క్యారెట్లు)	₹69,110 (24 క్యారెట్లు)

చెన్నై

₹64,300 (22 క్యారెట్లు)	₹ 70,150 (24 క్యారెట్లు)

వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹82,000

జొమాటోకు రూ.184 కోట్ల పన్ను

దిల్లీ: ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటోకు ఆదాయపు పన్ను శాఖ నుంచి ట్యాక్స్ డిమాండ్ నోటీసు అందింది. సర్వీస్ ట్యాక్స్, పెనాల్టీ కలిపి రూ.184 కోట్లు చెల్లించాలని ఆ శాఖ ఆదేశించింది.దీనిపై అప్పీల్‌కు వెళతామని జొమాటో పేర్కొంది. సోమవారం అర్ధరాత్రి సమర్పించిన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఈ విషయాన్ని వెల్లడించింది.విదేశీ అనుబంధ సంస్థలు, దేశం వెలుపల ఉన్న శాఖల్లో 2014 అక్టోబర్ నుంచి 2017 జూన్ మధ్య జరిగిన విక్రయాలపై సర్వీస్ ట్యాక్స్ చెల్లించలేదని దిల్లీ సెంట్రల్ ట్యాక్స్ కమిషనర్ ఏప్రిల్ 1న డిమాండ్ నోటీసు పంపించినట్లు కంపెనీ తెలిపింది. ఇదివరకే పంపించిన షోకాజ్ నోటీసుపై తాము ఆధారాలతో సహా వివరణ ఇచ్చామని, ఈ ఉత్తర్వులు ఇచ్చే ముందు సంబంధిత అధికారులు దీన్ని పరిగణనలోకి తీసుకోలేదని జొమాటో పేర్కొంది.

30 ఏళ్ల నాటి తాత షేర్లు... నేటి విలువ చూసి మనవడు షాక్

జనంసాక్షి:పొదుపు విషయంలో మనకంటే మన పూర్వీకులే ముందు వరుసలో ఉంటారు. పెద్దగా పెట్టుబడి సాధనాలు అందుబాటులో లేని రోజుల్లో భావితరాల కోసం ఆస్తులు కూడబెట్టే వారు.అలాంటిది స్టాక్ మార్కెట్ గురించి పెద్దగా అవగాహన లేని 30 ఏళ్ల క్రితమే ఓ వ్యక్తి ఎంతో ముందుచూపుతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లను కొని, వాటిని అలానే వదిలేశారు. అప్పట్లో రూ.500 పెట్టి కొన్న వాటాల నేటి విలువ చూసి ఆశ్చర్యపోవడం ఆయన మనవడి వంతైంది. చండీగఢ్‌కు చెందిన డాక్టర్ తన్మయ్ మోతీవాలా చిన్నపిల్లల వైద్య నిపుణుడిగా పని చేస్తున్నారు. ఆయన తాత 1994లో రూ.500 విలువైన ఎస్‌బీఐ షేర్లను కొనుగోలు చేశారు. ఇటీవల కుటుంబ ఆస్తులను ఒకచోట చేర్చినప్పుడు దీనికి సంబంధించిన షేర్ల సర్టిఫికెట్‌ను కనుగొన్నట్లు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. ఈ షేర్లను తన తాత విక్రయించకుండా అలానే వదిలేశారని, వాటి గురించి మరిచిపోయారని పేర్కొన్నారు. ఆ వాటాల విలువ ఇప్పుడు డివిడెండ్లు ఏవీ కలపకుండానే రూ.3.75 లక్షలు అయ్యిందని మోతీవాలా తెలిపారు. ఇప్పుడు ఆ మొత్తం ఎక్కువ కానప్పటికీ.. 30 ఏళ్లలో 750 రెట్లు రిటర్నులు ఇవ్వడమంటే సాధారణ విషయం కాదని తన పోస్ట్‌లో చెప్పుకొచ్చారు.ఈ స్టాక్స్‌ను డీమ్యాట్ అకౌంట్లోకి మార్చడానికి పేరు, చిరునామాలో పొరపాట్లు ఉన్నాయని, అందుకోసమే ఓ కన్సల్టెంట్‌ను సంప్రదించానని మోతీవాలా తెలిపారు. ఇది కాస్త క్లిష్టమైన వ్యవహారమని, అందుకు కొంత సమయం కూడా పడుతుందన్నారు.

కచ్చతీవుపై అసలు సమస్యే లేదు

దీనిపై ఇప్పటివరకు మాదేశమంత్రివర్గం చర్చించలేదు • వ్యవహారంపై స్పందించిన శ్రీలంక

జనంసాక్షి:లోక్‌సభ ఎన్నికల వేళ భారత్‌లో కచ్చతీవు ద్వీపం వ్యవహారం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఐదు దశాబ్దాల క్రితం కాంగ్రెస్ పార్టీ పూర్తి నిర్లక్ష్యంగా ఈ దీవిని శ్రీలంకకు ఇచ్చేసిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆరోపించిన విషయం తెలిసిందే.తాజాగా దీనిపై శ్రీలంక స్పందించింది. ఈ వ్యవహారం తమవద్ద చర్చకే రాలేదని సమాచారశాఖ మంత్రి బందుల గుణవర్ధన మీడియాకు వెల్లడించారు. "కచ్చతీవు సమస్యను శ్రీలంక మంత్రివర్గం ఇప్పటివరకు చర్చించలేదు. అసలు ఈ అంశాన్ని ఎవరూ లేవనెత్తలేదు" అని చెప్పడం గమనార్హం. భారత్- శ్రీలంక మధ్య ఉన్న చిరుద్వీపమే కచ్చతీవు. ఇది తమిళనాడులోని రామేశ్వరానికి 19 కిలోమీటర్లు, శ్రీలంకలోని జాఫ్నాకు 16 కిలోమీటర్ల దూరంలో ఉంది. 1974-76 మధ్య భారత ప్రధాని ఇందిరాగాంధీ, శ్రీలంక అధ్యక్షురాలు సిరిమావో బండారునాయకెల మధ్య జరిగిన ఒప్పందంలో భాగంగా ఈ దీవిపై న్యూదిల్లీ హక్కులను వదులుకొంది. దీనిపై ఓ కథనాన్ని ఉటంకించిన ప్రధాని మోదీ.. దేశ సమగ్రత, ప్రయోజనాలను బలహీన పర్చేలా కాంగ్రెస్ 75 ఏళ్లు పనిచేసిందని విమర్శించారు. నాటి ప్రధానులు భారత భూభాగంపై ఉదాసీనత ప్రదర్శించారని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్ స్పందించారు.కచ్చతీవుపై 50 ఏళ్ల తర్వాత అవాస్తవమైన, ఘర్షణపూరిత ప్రకటనలు.. కచ్చతీవుపై 50 ఏళ్ల తర్వాత అవాస్తవమైన, ఘర్షణపూరిత ప్రకటనలు..శ్రీలంక ప్రభుత్వానికి, అక్కడున్న 35 లక్షల మంది తమిళులకు మధ్య వివాదానికి కారణమయ్యే అవకాశం ఉందని కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం హెచ్చరించారు. "ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతీసేలా జైశంకర్ తదితరులు మాట్లాడే ముందు.. ఆ దేశంలో 35 లక్షల మంది శ్రీలంక, భారతీయ తమిళులు నివసిస్తున్నారన్న విషయం గుర్తుంచుకోవాలి. కేంద్రం తన దూకుడు ధోరణిని చైనాపై ప్రదర్శించాలి. రెండువేల చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని చైనా ఆక్రమించింది. ప్రాంతాల పేర్లు మారుస్తున్న డ్రాగన్ చర్యలపై విదేశాంగ మంత్రి ఎందుకు స్పందించరు?" అని 'ఎక్స్' వేదికగా ప్రశ్నించారు.

రుణమాఫీ హామీ ఏమైంది?

కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నమ్మి ఓటేసిన రైతులు మోసపోయారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని చేతులెత్తేసిం దన్నారు.కోట్లాది రూపాయల ప్రకటనలతో 6 గ్యారంటీలను అమలు చేసినట్లుగా ప్రచారం చేస్తున్నారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 వేలు ఎందుకు ఇవ్వడం లేదు?. రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు అమలు చేయడం లేదు?. వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామన్న హామీ ఏమైందని బండి సంజయ్ ప్రశ్నించారు. వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనయ్ వెంటనే బోనస్ ప్రకటించాలన్నారు. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లన్నీ ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, సమగ్ర పంటల బీమా పథకాన్ని ఎందుకు తీసుకురాలేదు?. అకాల వర్షాలతో పంట నష్టపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. చేతికందిన పంట నీళ్లపాలైందన్నారు. అకాల వర్షాలకు రాలిపోయిన మామిడి పిందెలను, రాలిన వడ్ల కంకులను మీడియాకు చూపిస్తూ. సాగునీరు లేక పంట ఎండిపోయి రైతులు నష్టపోతున్నా ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ఆవేధన వ్యక్తం చేశారు. ఎకరాకు రూ.10 వేల సాయం ప్రకటించిన ప్రభుత్వం ఇవ్వకుండా ఎందుకు జాప్యం చేస్తోందని, రైతులు కష్టాల్లో ఉన్నారని, రూ.10 వేల సాయం సరిపోదన్నారు. తక్షణమే ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాల్సిందేనని,అట్లాగే రైతు భరోసా పేరుతో రైతులకు, కౌలు రైతులకు రూ.15 వేలు చెల్లించాల్సిందేనన్నారు. రైతు కూలీలకు సైతం ఏటా రూ.12 వేల ఇవ్వాల్సిందే. కేంద్రం ఫసల్ బీమా యోజన పథకం అమలు చేయరు? పంటల బీమాను అమలు చేయరు.. రైతులెలా బతకాలన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా తక్షణమే వడ్ల కొనుగోలు చేయాల్సిందేనని బండి సంజయ్ స్పష్టం చేశారు.

జాతీయం అంతర్జాతీయం

జనంసాక్షి

భాజపాకు తలనొప్పిగా 'శివమొగ్గ'

- అమిత్ షా చెప్పినా వినని ఈశ్వరప్ప..
- రిటైర్మెంట్ పక్కన పెట్టి మరీ బరిలోకి..

బెంగళూరు(జనంసాక్షి): సార్వత్రిక ఎన్నికల వేళ కర్ణాటకకు చెందిన శివమొగ్గ నియోజకవర్గం భాజపాకు తలనొప్పిగా మారింది. ఆ స్థానంలో ఇప్పటికే భాజపా అభ్యర్థిని దించగా..ఆ పార్టీకే చెందిన మరో అసంతృప్త కీలక నేత అక్కడి నుంచి పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. చివరకు అగ్రనేత అమిత్ షా చెప్పినా వినడానికి సిద్ధంగా లేకపోవడం గమనార్హం. ఇంతకీ ఏం జరిగిందంటే..?శివమొగ్గ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి భాజపా సీనియర్ నేత కేఎస్ ఈశ్వరప్ప ఐదుసార్లు విజయం సాధించారు. రాజకీయాలకు రిటైర్మెంట్ కూడా ప్రకటించారు. కానీ ఇప్పుడు శివమొగ్గ లోక్‌సభ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే అక్కడి నుంచి మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప కుమారుడు బీవై రాఘవేంద్రను పార్టీ బరిలో దించింది. తన కుమారుడు కాంతేశ్‌కు హవేరీ నుంచి టికెట్ ఇవ్వకపోవడమే ఈశ్వరప్ప అసంతృప్తి కారణమైంది. తన కుమారుడికి టికెట్ దక్కేలా చేస్తానని మాట ఇచ్చి మోసగించారని యడియూరప్పపై ఈశ్వరప్ప మండిపడ్డారు. టికెట్ రాకపోవడానికి ఆయనే కారణమని ఆరోపిస్తూ రిటైర్మెంట్‌ను పక్కన పెట్టేసి, ఎన్నికల బరిలో దిగారు.ఈశ్వరప్పను బుజ్జగించేందుకు అమిత్ షా (ంఎతిబి గ్రాష్ట్రజీష్ట్ర) రంగంలోకి దిగినా ప్రయోజనం లేకపోవడం గమనార్హం. 'ఈ ఉదయం అమిత్ షా నాకు ఫోన్ చేశారు. మీ స్థాయి వ్యక్తి ఇలా పోటీలోకి రావడం ఆశ్చర్యపరుస్తోంది. ఎందుకు పోటీచేస్తున్నారని అడిగారు. నామినేషన్ పత్రాలు ఉపసంహరించుకోవాలని కోరారు. నాకు పలు హామీలు ఇచ్చారు. అలాగే ఏప్రిల్ 3న దిల్లీలో ఒకసారి భేటీ అవుదామని చెప్పారు" అని ఈశ్వరప్ప వెల్లడించారు. ఆయనతో భేటీ అవుతానని, అయితే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోమని ఒత్తిడి చేయొద్దని కోరానని అన్నారు. "ఈ ఎన్నికల్లో పోటీ చేయడం వెనక ఉన్న నా ఉద్దేశాన్ని ఆయన తప్పక అర్థం చేసుకుంటారు. నేను ఎన్నికల్లో గెలుస్తాను. దాంతో నా లక్ష్యాలు నెరవేరతాయి" అని అన్నారు.అలాగే తండ్రీకుమారుల నియంత్రణ నుంచి పార్టీకి విముక్తి కల్పించేందుకే తాను పోటీ చేస్తున్నట్లు తెలిపారు. యడియూరప్ప కుటుంబాన్ని ఉద్దేశించి ఈ మాట అన్నారు.

ప్రతీకారం తప్పదు

ఇజ్రాయెల్‌కు ఇరాన్ హెచ్చరిక

దమాస్కస్(జనంసాక్షి): సిరియా రాజధాని దమాస్కస్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయ కాన్సులర్ విభాగంపై సోమవారం జరిగిన గగనతల దాడిలో ఏడుగురు అధికారులు మృతి చెందినట్లు ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ధ్రువీకరించింది.దీంట్లో సీనియర్ కమాండర్లు మొహమ్మద్ రెజా జహేదీ, మొహమ్మద్ హదీ హాజీ రహీమీ ఉన్నట్లు వెల్లడించింది. జహేదీ ఇరాన్‌కు సైనిక సలహాదారుగా వ్యవహరిస్తుండగా.. రహీమీ ఖుద్స్ దళాలకు సమన్వయకర్తగా పనిచేస్తున్నారు.ఈ దాడి ఇజ్రాయెల్ పనేనని ఇరాన్ ఆరోపించింది. ఎఫ్-35 యుద్ధ విమానాలతో దాడికి పాల్పడినట్లు పేర్కొంది. ఇది అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని.. ప్రతిస్పందన తప్పదని డమాస్కస్‌లోని ఇరాన్ రాయబారి హుస్సేన్ అక్బరీ హెచ్చరించారు. ఇలా ఒక అధికారిక భవనంపై ఇజ్రాయెల్ దాడి చేయడం బహుశా ఇదే మొదటిసారని ఆయన పేర్కొన్నారు. డమాస్కస్‌లో దాడి, ఇరాన్ ఆరోపణలపై ప్రస్తావన లేకుండానే ఇజ్రాయెల్ దీనిపై ఆచితూచి స్పందించింది. దాడిలో ధ్వంసమైన భవనం రాయబార కార్యాలయం కాదని.. అది ఖుద్స్ దళాలకు కేంద్రంగా ఉందని సైనిక అధికార ప్రతినిధి డేనియల్ హగారీ అన్నారు. తాజా దాడితో పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీనికి తప్పకుండా ప్రతీకార దాడి ఉంటుందని.. దాన్ని ఎప్పుడు? ఎలా? ఎంత తీవ్రతతో చేపట్టాలనేది త్వరలో నిర్ణయిస్తామని ఇరాన్ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి నాజిర్ కనానీ హెచ్చరించారు.

గాజా ఆసుపత్రిని వదిలిన ఇజ్రాయెల్

200 మందిని హతమార్చినట్లు వెల్లడి

డెయిర్ అల్-బలా(జనంసాక్షి):రెండు వారాలపాటు దాడుల తర్వాత గాజాలోని అతిపెద్ద ఆసుపత్రి నుంచి ఇజ్రాయెల్ సైన్యం సోమవారం వైదొలగింది.అక్కడ మొత్తం 200 మంది ఉగ్రవాదులను హతమార్చి, కొన్ని వందల మందిని నిర్బంధించినట్లు ప్రకటించింది. ఆరు నెలల యుద్ధంలో ఇదొక భారీ విజయమని అభివర్ణించింది. పెద్దఎత్తున విధ్వంసాన్ని ఇజ్రాయెల్ దళాలు మిగిల్చాయని, అనేక మృతదేహాలు అక్కడే పడిఉన్నాయని పాలస్తీనా వాసులు చెబుతున్నారు. గాజాలో పెద్దఎత్తున బందీలుగా ఉన్నవారిని ఇళ్లకు తీసుకువచ్చేందుకు ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మరిన్ని చర్యలు చేపట్టాలంటూ ఇజ్రాయెల్‌లో భారీగా నిరసన ప్రదర్శనలు జరుగుతున్నవేళ ఈ పరిణామం చోటుచేసుకుంది.ఆసుపత్రిలో కనీసం 21 మంది రోగులు చనిపోయినట్లు డబ్ల్యూహెచ్‌వో డైరెక్టర్ జనరల్ ఘెబ్రియేసస్ తెలిపారు. శిథిలాల్లో తమ ఏడుగురి బంధువుల మృతదేహాలు దొరికాయని, వర్ణించ

దానికి వీల్లేని పరిస్థితులు నెలకొన్నాయని స్థానికుడొకరు తెలిపారు. ఇజ్రాయెల్‌లో అల్‌జ జీరా ఛానల్ ప్రసారం కాకుండా స్తంభింప జేస్తున్నట్లు నె తన్యాహు ప్రకటించారు. దీనిని ఉగ్రఛాన ల్‌గా అభివర్ణిం చారు. ఛానల్‌పై చర్యకు పార్లమెంటు ఆమోదం తెలి పింది.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
03 ఏప్రిల్ 2024
తెలంగాణ

పార్లమెంట్ ఎన్నికలలో బండికి డిపాజిట్ గల్లంతు

బండి సంజయ్ దీక్షల పేరుతో రాజకీయ డ్రామాలకు తెరలేపుతున్నారు.. కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్..

కరీంనగర్ బ్యూరో,ఎప్రిల్ 02 (జనంసాక్షి) : గత ఐదు సంవత్సరాలుగా ఏరోజు కూడ కరీంనగర్ నియోజకవర్గ రైతుల తరుపున పోరాటం చేసింది లేదని పార్లమెంట్ ఓట్లు దగ్గరకు రాగానే బండి సంజయ్ కి మళ్ళీ దీక్షలు గుర్తుకొచ్చాయని కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ విలేఖర్ల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బండి సంజయ్ ఎన్నికలు రాగానే దీక్షలు, మూర్ఛలు, సొమ్మసిల్లి పడిపోడాలు, ప్రజలను రెచ్చగొట్టడాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం, బండి సంజయ్ కి వెన్నతో పెట్టిన విద్య లాంటిదే అని రైతులకు గత పది సంవత్సరాలుగా బిజెపి వేసిందేమీ లేదు పైగా నల్ల చట్టాలు తెచ్చి రైతులను ముంచాలనే ప్రయత్నం బిజెపి చేసిందని ఉత్తర భారత దేశంలో నేటికీ రైతులు ఆందోళనకు దిగుతున్నారు. దీక్షలు చేస్తున్న రైతులను తొక్కి చంపిన చరిత్ర బిజెపిదన్నారు. రైతులను తొక్కి చంపిన మంత్రికి మళ్ళీ పార్టీ టికెట్ కేటాయించిందని భారతీయ జనతా పార్టీ మొన్నటికి మొన్న రైతుల మీద లబ్బర్ బుల్లెట్లు వర్షం కురిపించిందని భారతీయ జనతా పార్టీ ముందుగా రైతులకు క్షమాపణ చెప్పాలన్నారు. బండి సంజయ్ ఎన్ని దొంగ దీక్షలు చేసినా కరీంనగర్ లో బిజేపీకి డిపాజిట్ గల్లంతు అవడం ఖాయం అని బండి సంజయ్ అసమర్థ నాయకుడని ప్రజలు నిన్ను నమ్మే పరిస్థితిలో లేరని మొన్న జరిగిన కరీంనగర్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లోనే తేటతెల్లమైందన్నారు. కాంగ్రెస్ తో కుమ్మక్కైన నీకు అసెంబ్లీలో ఓటమి తప్పలేదని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీలు వేరు కాదని రేవంత్ రెడ్డి ముసుగులో చంద్రబాబు నాయుడు తెలంగాణలో పరిపాలన చేస్తున్నాడని ఇప్పుడు చంద్రబాబు నాయుడు తెలంగాణ కాంగ్రెస్ పార్టీని నడిపిస్తున్నాడని రేవంత్ రెడ్డికి చంద్రబాబు నాయుడు మధ్యలో విడదీయరాని బంధం ఉందని రేవంత్ రెడ్డికి చంద్రబాబు రాజకీయ గురువు అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బదేబాయ్ అవుతాడని ఈ ముగ్గురు వ్యక్తులు ఒకే తాను ముక్కలు అని కాంగ్రెస్ ను బిజెపిని తెలంగాణలో వేరుగా చూడలేము రెండు పార్టీల మధ్య సయోధ్య కుదిరించింది చంద్రబాబు నాయుడని అందుకే రేవంత్ రెడ్డి చెప్పినట్లుగానే ఇక్కడ భారతీయ జనతా పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారన్నారు. బిఆర్ఎస్ కు పడే ఓట్లను చీల్చడం కోసమే ఈ రెండు పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నారని కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ప్రజలు ఇక్కడ జరుగుతున్న రాజకీయ సమీకరణల పట్ల అవగాహన చేసుకుంటున్నారన్నారు. ఈరోజు రెండు పార్టీలు ఒకటై రైతుల నోళ్లలో మట్టి కొట్టారని మళ్లీ దీక్ష పేరుతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం బండి సంజయ్ చేస్తున్నాడన్నారు.

రైతుల పక్షాన బండి సంజయ్ కి దీక్ష చేసే నైతిక అర్హత లేదని మొత్తం కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికైనటువంటి నేతల చరిత్రలో అత్యంత పనికిమాలిన ఎంపీ ఎవరు అంటే బండి సంజయ్ మాత్రమే అని ఏ ఒక్క రోజు కూడ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి కోసం కానీ, ఇక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద కానీ ఇక్కడ యువతకు ఉపాధి అవకాశాలలో గాని కేంద్రం నుండి రావలసిన నిధుల విషయంలో కానీ ఎంపి బండి సంజయ్ ఎన్నడూ కూడ పార్లమెంట్లో మాట్లాడింది లేదన్నారు. అందుకే రానున్న ఎన్నికల్లో బండి సంజయ్ కి డిపాజిట్ గల్లంతు చేయాలని ప్రజలు నిర్ణయంతో ఉన్నారని మేధావి వర్గానికి సంబంధించిన వినోద్ కుమార్ ని గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే తెలంగాణ ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం సర్వతో ముఖ అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్ట్ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, పొన్నం అనిల్ గౌడ్, కెమసారం తిరుపతి, పెండ్యాల మహేష్ , తూల భాస్కర్ రావు, జయంత్ తదితరాలు పాల్గొన్నారు.

నంది అవార్డు స్వీకరించిన 'వికాస్ నాగండ్ల'..

- విద్యా సేవకుడిగా గుర్తింపు పొందిన రవికుమార్.. - దైవజ్ఞశర్మ సరస్వతీమాత ఉపాసకులు..

గోదావరిఖని, 2 ఏప్రిల్, (జనంసాక్షి) : శిఖర ఆర్ట్స్ నంది అవార్డు స్వీకరించారు వికాస్ జూనియర్ కళాశాల డైరెక్టర్ నాగండ్ల రవి కుమార్.ఈ మేరకు హైదరాబాదులోని రవీంద్ర భారతిలో బంగారు నంది అవార్డు విశిష్ట అతిథి దైవజ్ఞశర్మ చేతులుమీదుగా స్వీకరించారు.ఈ సందర్భంగా దైవజ్ఞశర్మ మాట్లాడుతూ రవీంద్ర భారతిలో రామగుండం ఎడ్యుకేషనిస్ట్ రవికుమార్ పేరు ప్రశంసలతో మారుమోగడం సంతోషకరమైన విషయమని కొనియాడారు.విద్యా సేవకుడిగా, సమాజ సేవకుడిగా గుర్తింపు పొందిన రవి కుమార్ బంగారు నంది ప్రతిభా పురస్కార్ ఆవార్డుకు పూర్తి అర్హులు అని ప్రశంసించారు. విద్యపై మమకారానికి నిదర్శనమే పురస్కారం అందుకోవడం అని స్పష్టం చేశారు. నిత్యం పేద విద్యార్థుల కోసం ఆలోచన చేసే సాధారణ కుటుంబం నుండి ఈ స్థాయికి ఎదిగిన విద్యావేత్త రవికుమార్ తెలంగాణ జాతి గర్వించదగిన ఆణిముత్యం అని అన్నారు.

చదువు సంస్కారంతో పాటు భవిష్యత్తును నిర్మిస్తుంది అని గట్టిగా నమ్మిన వ్యక్తి రవికుమార్ అని అభినందించారు. సేవలను గుర్తించి అవార్డులను, పురస్కారాలను అందిస్తున్న శిఖర ఆర్ట్స్ కార్యక్రమ డైరెక్టర్ ఉప్పులేటి నరేష్ సేవలు ప్రశంసనీయమని తెలిపారు. జాతికి అంకితమైన సేవకులను ఘనంగా పురస్కరించుకోవడం శుభ పరిణామం అని, సమాజ పౌరుల యొక్క బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరరావు, జేకే భారవి (ప్రముఖ కథా రచయిత సినీ దర్శకులు), మౌనశ్రీ మల్లిక్ (ప్రముఖ సినీ కథా రచయిత), భవానీ రెడ్డి, కిరణ్ కుమార్, సుజాత, చక్రపాణి, శిఖర ఆర్ట్స్ సభ్యులు, అవార్డు గ్రహీతలు, తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన గౌడ సంఘ నాయకులు

కరీంనగర్ బ్యూరో,ఎప్రిల్ 02 (జనంసాక్షి) : మంగళవారం రోజు స్థానిక ఆలుగునూర్ బ్రిడ్జిపై ఉన్న సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి గౌడ సంఘం నాయకులు, గౌడ పెద్దలు, గౌడ కులస్తులు, గౌడ యువకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా సైదాపూర్ మండలం సర్వాయిపేట గ్రామం పాపన్న గుట్టల వద్ద ఉన్న సర్వాయి పాపన్న విగ్రహానికి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ... ఈ గుట్టలను మేము కాపాడుతామని, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా చేస్తామని అదేవిధంగా నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని సర్వాయి పాపన్న గుర్తులను చేరగనివ్వమన్నారు. సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వీరగోని పెంటయ్య గౌడ్ మాట్లాడుతూ... సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను తరించుకుంటూ ప్రతి ఒక్కరు సర్వాయి పాపన్న లాగా కావాలని అన్నారు. గౌడ కులం లో పుట్టి 12మంది తో మొదలై 12 వేల మంది సైన్యం తో గోల్కొండ కోటను జయించిన యోధుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు కలర్ సత్తన్న గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి పరుశురాం గౌడ్, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి గొడిశల రమేశ్ గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్, కార్పొరేటర్లు గుగ్గిళ్ళ జయశ్రీ శ్రీనివాస్ గౌడ్, ఇంటర్నేషనల్ వాకర్ అసోసియేషన్ మెంబర్ బుర్ర జగదీశ్వర్ గౌడ్, సల్ల శారద రవి , అలుగునూరు గౌడ సంఘం ప్రెసిడెంట్ పడాల రమేష్ గౌడ్, పరుచుడు బుర లక్ష్మయ్య గౌడ్ , ప్రధాన కార్యదర్శి ముంజ సంపత్ గౌడ్ ,బుర్ర విజయ్ గౌడ్, ముంజ ప్రశాంత్ గౌడ్ , సంపంగి అనీల్ కుమార్ గౌడ్, ముంజ మల్లేశ్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, ముంజ శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ స్వామి రెడ్డి, గౌడ సంఘం నాయకులు, బహుజన నాయకులు పాల్గొన్నారు.

కరీంనగర్ కమీషనరేట్‌లో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సేవలు ప్రారంభం

ఎస్.హెచ్.ఓ. గా ఏసీపీ నర్సింహా రెడ్డి నియామకం.. - సైబర్ నేరాలను అరికట్టుటకు సైబర్ వారియర్స్ టీం ఏర్పాటు..

ప్రతీ పోలీస్ స్టేషన్ కు ఒక సైబర్ వారియర్ కేటాయింపు.. - కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి..

కరీంనగర్ బ్యూరో,ఎప్రిల్ 02 (జనంసాక్షి) : రోజు రోజుకీ సైబర్ నేరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో వాటికి అడ్డుకట్ట వేసి, నియంత్రించుటకు గాను రాష్ట్ర పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యల్లో భాగంగా తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, కమీషనరేట్లయందు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లను ఇటీవల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ కమిషనరేట్ కి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ను కేటాయించగా, కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేశామని మంగళవారం నుండి పూర్తి స్థాయిలో (సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్) సేవలు అందుబాటులోకి వచ్చాయని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్.హెచ్. ఓ. గా ఏసీపీ నర్సింహారెడ్డిని నియమించామన్నారు. భాదితులు నేరుగా వచ్చి వారి సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చన్నారు. సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు నేరం చేసే విధానాన్ని మార్చుతూ, ఖాతాల్లో గల డబ్బు దోచుకుంటారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలియని వ్యక్తులకు ఫోన్ల ద్వారా వ్యక్తిగత పాస్ వర్డ్ , ఓటీపీ లు అందించడం , ప్రలోభాలకు గురిచేసే లింక్ లను క్లిక్ చేయడం వంటి విషయాల్లో ఎప్పటికప్పుడు చాలా అప్రమత్తంగా వుంటూ సైబర్ నేరగాళ్లకు చిక్కకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. సైబర్ క్రైమ్ గురైన భాదితులు వెంటనే సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. బాధితులు టోల్ ఫ్రీ నెంబర్ అయిన 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

సైబర్ వారియర్స్ టీం ఏర్పాటు...

కమీషనరేట్ వ్యాప్తంగా ఉత్పన్నమయ్యే సైబర్ నేరాలను పోలీస్ స్టేషన్ల వారీగా ఎక్కడికక్కడ అరికట్టి నియంత్రించేందుకు గాను సైబర్ వారియర్స్ టీం ను ఏర్పాటు చేశామన్నారు. ప్రతీ పోలీస్ స్టేషన్ కు టెక్నాలజీ పై అవగాహన వున్న సిబ్బందిని గుర్తించి వారిని సైబర్ వారియర్ గా నియమించామన్నారు. క్షేత్ర స్థాయిలో భాదితులకు ఎప్పటికప్పుడు మెరుగైన సేవలు అందించేందుకుగాను వారిని ఏర్పాటు చేశామన్నారు. సైబర్ కేసుల్లో ఆధారాలు సేకరించి, నేరస్థులను పట్టుకోవడం, వారికి శిక్ష పడేలా చర్యలు తీసుకుని భాదితులకు న్యాయం జరిగేలా చూడడం వారి ముఖ్య విధిగా ఉంటుందన్నారు.

టీఎన్జీవోల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సునీత జన్మదిన వేడుకలు

కరీంనగర్ బ్యూరో, ఎప్రిల్ 02 (జనం సాక్షి) : మంగళవారం రోజు స్థానిక టీఎన్జీవోల సంఘ భవనంలో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎన్జీవోల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సునీత జన్మదినోత్సవ కార్యక్రమం అదే విధంగా అనిమల్ హస్బెండరి డిపార్ట్మెంట్ రాష్ట్ర అధ్యక్షులు గూడ ప్రభాకర్ రెడ్డి, అనిమల్ హస్బెండరి డిపార్ట్మెంట్ రాష్ట్ర మాజీ కార్యదర్శి జగన్ గౌడ్ ల జన్మదినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం నాయకులు, డిపార్ట్మెంట్ అధ్యక్ష కార్యదర్శులు, తాలూకా అధ్యక్ష కార్యదర్శులు, ఉద్యోగులు హాజరై కేక్ కట్ చేసి పూల బొకే, శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు రాగి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, రూరల్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, కార్యదర్శి నేరేల్ల కిషన్, జిల్లా నాయకులు ఒంటేల రవీందర్ రెడ్డి, గంగారపు రమేష్ గౌడ్, రాజా మనోహర్ గౌడ్, మహిళా నాయకులు ఇరుమల్ల శారద, సబితా రెడ్డి, హరిప్రియ, విజయలక్ష్మి ,శైలజ, రాజేంద్రప్రసాద్, కరుణాకర్, నారాయణ, అజయ్ కుమార్, శ్రీమాన్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, షంషుద్దిన్, గిరిధర్ రావు, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి, ఉద్యోగులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు రాక చేతికి వచ్చిన పంట ఎండిపోతున్న పట్టించుకోరా

- సర్వసభ్య సమావేశంలో ఎస్సారెస్పీ అధికారులపై ఎంపీపీ, ఎంపీటీసీల ఆగ్రహం

సుల్తానాబాద్, ఏప్రిల్ 02(జనంసాక్షి) : దేశానికి అన్నం పెట్టే రైతన్న పండించే పంట పొలాలకు సాగునీరుఇవ్వక పంటలు ఎండిపోతున్న పట్టించుకోవడంలేదని ఎస్సారెస్పీ అధికారులపై ఎంపీపీ ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం సుల్తానాబాద్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక సమావేశ మందిరంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా సమావేశంలో వివిధ సమస్యలపై అధికారులను ఎంపీపీ ఎంపీటీసీలు నిలదీశారు. సుల్తానాబాద్ మండలం మీదుగా ఎస్సారెస్పీ నీరు ప్రవహిస్తున్న ఈ ప్రాంత పొలాలు పూర్తిగా ఎండిపోతున్నాయని ఇక్కడి రైతాంగానికి నీరు అందించకుండా అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న కల్వల పరిధి దాటి నీరు పారడం లేదని ఎంపీపీ బాలాజీ రావు అన్నారు. నారాయణపూర్ ఎంపీటీసీ మండల రమేష్ మాట్లాడుతూ నారాయణపూర్ గ్రామానికి సాగునీరు రాక రైతుల పొలాలు ఎండుతున్న సంబంధిత అధికారులకు మొరపెట్టిన స్పందించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మియాపూర్ ఎంపీటీసీ పకీర్ యాదవ్ మాట్లాడుతూ సముద్రం తలాపుకు ఉన్న చాప నీటి కోసం తపించినట్లు ఈ ప్రాంతంలో రైతులకు నీళ్లు ఇవ్వకుండా కాల్వశ్రీరాంపూర్, ఓదెల కు తరలించకుపోతున్నారని ఇది సరైన పద్ధతి కాదని ఆవేదన చెందారు10 ఎల్ 11 ఆర్ నుండి నీరు రావడమే లేదని అన్నారు సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో పాము కాటుకు కుక్క కాటుకు ఇంజక్షన్ లేదని జాతీయ రహదారి ప్రక్కన అధునాతన సౌకర్యాలతో హాస్పిటల్ ఉందని ప్రమాదాలు జరిగిన ఇక్కడ చికిత్స అందించే వైద్యులే దిక్కులేరని కనీసం ప్రాథమిక చికిత్స కూడా అందించకుండా నిర్లక్ష్యం చేస్తూ కరీంనగర్ కు తరలించడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. వైద్యులపై విరుచుకుపడ్డారు గృహజ్యోతి పథకంలో దరఖాస్తులు చేసుకున్న దాదాపు 50 నుండి 60 శాతం లబ్ధిదారులకు బిల్లులు వచ్చాయని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని వాటిని సరిచేసి గృహ జ్యోతిలో బిల్లులు మాఫీ చేయాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. విద్యుత్ అధికారులను అడిగితే మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించాడం సరికాదని ఎంపీటీసీలు పేర్కొన్నారు విద్యుత్ అధికారులు మాట్లాడుతూ ఎన్నికల అనంతరం దరఖాస్తులు చేసుకోవచ్చని అప్పటివరకు బిల్లులు 200 యూనిట్ల లోపు ఉన్నవారు చెల్లించాల్సిన అవసరం లేదని మాఫీ అవుతాయని విద్యుత్ అధికారులు తెలిపారు.ఈజీఎస్ సిబ్బందికి పనులు కల్పించకుండా అధికారులు నోటీసులు ఇవ్వడం ఏంటని నోటీసులు ఇస్తే పనులు ఆపేస్తామా అని ఎంపీపీ బాలాజీ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సారెస్పీలో చివరి ఆయకట్టవరకు నీరు వెళ్లేందుకు ఉపాధి హామీ కూలీలు పనులు చేపడుతున్నారని వాటిని ఎలా అడ్డుకుంటారని సంబంధిత అధికారులపై ఎంపీపీ బాలాజీ రావుఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కూలీలకు వేసవికాలంలోనే పని లభిస్తుందని అలాంటి పనిని ఆపి వేయడం సరికాదని అన్నారు. ఈ విషయమై పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దృష్టికి తీసుకువెళ్లి పనులు యధావిధిగా కొనసాగేలా చూస్తామని అన్నారు గృహ అవసరాలకు మట్టిని తరలించుకునే వారిని అడ్డుకోవడం ఏంటని వేల ట్రిప్పులు అక్రమంగా మట్టి తరలించుకో పోతున్న వారిని ఎందుకు ఆపడం లేదని గృహ అవసరాలకు మట్టి తీసుకుంటే అడ్డుకోవడం ఏంటని ఎంపీపీ బాలాజీ రావుఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రైతు టెలి కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా ఎంపిటిసి లకు సమాచారం ఇవ్వలేదని వ్యవసాయ అధికారులపై ఎంపిటిసిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం సభ పలు అంశాలపై కొనసాగింది. ఈ కార్యక్రమంలో జెడ్ పి టి సి మినుపాల స్వరూప ,ఎంపీడీవో దివ్య దర్శన్ రావు ,నాయబ్ తహసిల్దార్ ఎం మహేష్ ,కుమార్ తోపాటు ఎంపీటీసీ సభ్యులు మండల రమేష్ ,పకీర్ యాదవ్, గట్టు శ్రీనివాస్ ,శీలం శంకర్ ,మీసా లక్ష్మి ,నౌండ్ల నిర్మల పొన్నాల అనిత ,సుద్దాల సింగిల్ విండో చైర్మన్ గడ్డం మహిపాల్ రెడ్డి గర్రెపల్లి ఎంపిటిసి సభ్యురాలు పులి అనూష పంచాయతీరాజ్ ఏఈ సతీష్ గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు అనుదీప్ కరెంటు ఏఈ శంకర్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఓటు హక్కు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి..

వేములవాడ ఏఆర్ఓ, ఆర్డీఓ రాజేశ్వర్ : స్వీప్ ఆధ్వర్యంలో వేములవాడలో 5 కే రన్..

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 (జనంసాక్షి). భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని వేములవాడ ఏఆర్ఓ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్ అన్నారు.రానున్న లోక్ సభ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని అవగాహన కల్పించేందుకు కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు మంగళవారం వేములవాడలో 5 కే రన్ ను తెలంగాణ చౌక్ నుంచి తిప్పాపూర్ బస్టాండ్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రాజేశ్వర్ మాట్లాడుతూ వోటర్ హెల్ప్ లైన్ యాప్ లో అందుబాటులో ఉన్న సేవలు, ఓటు హక్కు నమోదుకు అర్హత వయసు, ఆన్లైన్, ఆఫ్ లైన్ లో ఓటు హక్కు ఎలా నమోదు చేయాలని, ఫారం నెంబర్ 6 వినియోగం, ఈ ఏడాది మార్చి 31 వరకు 18 సంవత్సరాల వయసు నిండిన వారు తమ ఓటును నమోదు చూసుకోవాలన్నారు. ఓటు హక్కు నమోదులో తరచూ చేసే తప్పులను ఎలా నివారించాలని,తదితర అంశాలపై వివరించారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో గ్రామాలు, పట్టణాల్లో ఓటు హక్కు వినియోగించుకునేలా విద్యార్థులు అవగాహన కల్పించాలని కోరారు. ఈ 5 కే రన్ లో స్వీప్ నోడల్ అధికారి, అడిషనల్ డీఆర్డీఓ గొట్టే శ్రీనివాస్, జిల్లా స్పోర్ట్స్ అండ్ యూత్ అధికారి రాందాస్, వేములవాడ నియోజక వర్గంలోని వివిధ మండలాల తహసీల్దార్లు,పలు కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల అంగన్వాడీ భవనాలు కూల్చివేత

మరోచోట కొనసాగింపు

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జనం

బిచ్కుంద ఏప్రిల్ 02 (జనంసాక్షి): కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని బిచ్కుంద మండలంలో గల హజ్గుల్ గ్రామంలో మండల పరిషత్ పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రం నూతనంగా మంజూరు అయ్యాయని మాయమాటలు చెప్పి సదరు తాజా మాజీ సర్పంచ్ ఉన్న భవనాలను కూల్చివేశారు. కానీ ఉన్నచోట కాకుండా మరోచోట కేవలం రెండు గదులతో 9 లక్షల రూపాయలతో నూతన భవనం నిర్మించారు. దాంట్లోనే ఆ పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రాలు కొనసాగుతున్నాయి. ఇరుకుగా ఉండే రెండు గదులలో కష్టం అవుతుందని విద్యార్థులు వారి తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అంతేగాకుండా గత ఏడాది అనుమతి లేకుండానే మాజీ ఎంపీటీసీ స్విమ్మింగ్ పూల్ కొనసాగింది. అధికారులు సదరు స్విమ్మింగ్ పూల్ యజమాని అయిన ఎంపీటీసీని అనుమతి తీసుకోవాలని సూచించినా ఆ బీఆర్ఎస్ ఎంపీటీసీ అప్పటి కాంగ్రెస్, ప్రస్తుత బీఆర్ఎస్ తాజా మాజీ సర్పంచ్ మాజీ ఎమ్మెల్యే గంగారాం భరోసాతో అధికారులపై ఒత్తిడితో పర్మిషన్ లేని స్విమ్మింగ్ పూల్ నడిపించారు. ఓసారి భాజపా, గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి అంతర్గతంగా సహకరించిన ప్రస్తుత ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ అని బహిరంగంగానే తాను చెప్పుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్నాడు. ఎవరేమనుకున్నా ఎవరేమన్నా తాను అక్రమ ఇసుక రవాణా చేస్తానని కరాఖండిగా పేర్కొనడం గమనార్హం. అది కాక ఇప్పుడు ఎండాకాలం రావడంతో తన స్విమ్మింగ్ పూల్ మళ్ళీ పునః ప్రారంభం చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. సదరు తాజా మాజీ సర్పంచ్ గ్రామాభివృద్ధికి పాటు పడకుండా సొంత అభివృద్ధి కోసం అవినీతికి పాల్పడ్డాడని జనం గుసగుసలాడుకుంటున్నారు. ప్రధానంగా హజ్గుల్ గ్రామంలో గ్రామ ప్రజలు సదరు మాజీ సర్పంచ్ పై గుర్రుగా ఉన్నారు. ప్రభుత్వ భూములపై తనదే రాజ్యం అన్నట్టుగా ప్రవర్తించాడని, గ్రామ ఎంపీటీసీ తో కలిసి అవినీతికి పాల్పడ్డాడని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ప్రజాధనాన్ని వృధా చేసిన అవినీతి తిమింగలాలపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఎంపీటీసీపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు రెవెన్యూ అధికారులకు ఆదేశాలిచ్చినా చర్యలు తీసుకోకపోవడంతో జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



చరిత్ర సృష్టించిన ఫరీహా త్రిస్నా

హ్యాట్రిక్ తీసిన ఓడిన బంగ్లాదేశ్ మహిళా క్రికెట్ జట్టు

బంగ్లాదేశ్ మహిళా క్రికెటర్ ఫరీహా త్రిస్నా చరిత్ర సృష్టించింది. 2022లో అరంగేట్రం చేసిన త్రిస్నా.. తన కెరీర్‌లో రెండో హ్యాట్రిక్ సాధించింది. మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా మంగళవారం మిర్పూర్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20లో బంగ్లా బౌలర్ రెండో హ్యాట్రిక్ సాధించింది. 2022లో తన టీ20లో అరంగేట్రంలోనే త్రిస్న హ్యాట్రిక్ వికెట్లు పడగొట్టింది. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ చివరి ఓవర్లో ఫరీహా త్రిస్నా హ్యాట్రిక్ తీసింది. 20వ ఓవర్ చివరి మూడు బంతులకు ఎల్లిస్ పెర్రీ, మోలినెక్స్, బెత్ మూనీలను ఔట్ చేసింది. ఈ మ్యాచులో త్రిస్నా తన కోటా నాలుగు ఓవర్లలో 19 పరుగులిచ్చి.. నాలుగు వికెట్లు పడగొట్టింది. ఇందులో ఓ మెయిడిన్ ఓవర్ కూడా ఉండడం విశేషం.

ఈ సంవత్సరం మహిళల క్రికెట్‌లో ఇది ఐదవ హ్యాట్రిక్ కావడం మరో విశేషం. 21 ఏళ్ల త్రిస్నా బంగ్లా తరఫున 5 వన్డేలు, 6 టీ20లు ఆడింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 161 పరుగులు చేసింది. గ్రేస్ హారిస్ (47), జార్జియా వేర్‌హామ్ (57) రాణించారు. బంగ్లా బౌలర్లలో ఫరీహా త్రిస్నా 4 వికెట్స్ పడగొట్టగా.. నహీద అక్తర్, ఫహీమా ఖాతూన్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. లక్ష్య ఛేదనలో బంగ్లాదేశ్ మహిళలు తడబడ్డారు. 20 ఓవర్లలో 9 వికెట్లకు 103 రన్స్ చేశారు. దిలారా అక్టర్ (27), షోర్నా అక్టర్ (21) పరుగులు చేశారు. ఆసీస్ బౌలర్లు ఆష్లీ గార్డనర్, సోఫీ మోలినెక్స్ తలో మూడు వికెట్స్ పడగొట్టారు.

ముంబై ఇండియన్స్‌కు 'అతడు' కావాలి

ఐపీఎల్ 2024లో ముంబై ఇండియన్స్ రాత ఇంకా మారలేదు. హోమ్ గ్రౌండ్‌లో ఆడినా కలిసి రాలేదు. సోమవారం వాంఖడే స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఘోర పరాభవాన్ని చవిచూసిన ముంబై.. హ్యాట్రిక్ ఓటమిని ఖాతాలో వేసుకుంది. బ్యాటర్లు, బౌలర్లు విఫలమవడంతో ముంబైకి వరుస పరాజయాలు తప్పడం లేదు. ముంబై బ్యాటింగ్ గురించి టీమిండియా దిగ్గజ క్రికెటర్, కామెంటేటర్ సునీల్ గవాస్కర్ స్పందించాడు. ముంబై 'గేమ్ ఛేంజర్'ని మిస్ అయిందని పేర్కొన్నాడు. స్టార్ స్పోర్ట్స్‌లో సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ.. ముంబై ఇండియన్స్ గేమ్ ఛేంజర్ సూర్యకుమార్ యాదవ్‌ని మిస్ అవుతోందని పేర్కొన్నాడు. 'ముంబై ఇండియన్స్ ఖచ్చితంగా సూర్యకుమార్ యాదవ్‌ను మిస్ అవుతోంది. సూర్యకుమార్ నెం.3లో బ్యాటింగ్‌కు దిగి ప్రత్యర్థి బౌలర్లపై ఎదురుదాడి చేయగలడు. కానీ అతను ప్రస్తుతం అందుబాటులో లేడు. సూర్య త్వరగా జట్టుతో చేరాలని ముంబై ప్రార్థిస్తుంటుంది. ఎందుకంటే.. అతడు గేమ్ ఛేంజర్. సూర్య మ్యాచ్‌ను నిమిషాల్లో మార్చేయగలడు' అని సన్నీ చెప్పుకొచ్చాడు.వన్డే ప్రపంచకప్ 2023 అనంతరం సూర్యకుమార్ యాదవ్ క్రికెట్‌కు దూరమయ్యాడు. విదేశాల్లో గాయానికి సర్జరీ చేసుకున్నాడు. సర్జరీ అనంతరం వేగంగా కోలుకుని ఫిట్‌నెస్ సాధించాడు. అయితే ఐపీఎల్ 2024లో ఆడేందుకు ఎన్‌సీఏ అనుమతి ఇవ్వలేదు. ఎన్‌సీఏ గ్రీన్ సిగ్నల్ కోసం సూర్య ఎదురుచూస్తున్నాడు. సూర్యకుమార్ ఇప్పటివరకు 139 ఐపీఎల్ మ్యాచులు ఆడి 3249 రన్స్ చేశాడు. ఇందులో ఓ సెంచరీ, 21 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

రాజాంలో ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్ సందడి

ఐపీఎల్ 2024లో భాగంగా ఆదివారం (మార్చి 31) విశాఖలో ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ 20 పరుగుల తేడాతో గెలిచింది. మ్యాచ్ అనంతరం సోమవారం చెన్నై టీమ్ హైదరాబాద్ చేరుకోగా.. ఢిల్లీ జట్టు మాత్రం విజయనగరం జిల్లా రాజాంలో సందడి చేసింది. సోమవారం మధ్యాహ్నం రాజాంలోని జీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలను ఢిల్లీ జట్టు సందర్శించింది. అక్కడి విద్యార్థులతో ప్లేయర్స్ మాట్లాడారు. వారికి బహుమతులు కూడా అందజేశారు.ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు సభ్యులు అక్షర్ పటేల్, ట్రిస్టాన్ స్టబ్స్, మిచెల్ మార్ష్, కుమార్ కుషాగ్ర, అభిషేక్ పోరెల్, స్వస్తిక్ చిక్రా, లలిత్ యాదవ్‌లు జీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలకు వెళ్లారు.

రెండు మ్యాచ్‌ల తేదీల్లో మార్పు..

ఐపీఎల్ 17వ సీజన్ రసవత్తరంగా సాగుతోంది సోమవారం (ఏప్రిల్ 1వ తేదీ) వరకు మొత్తం 14 మ్యాచ్‌లు విజయవంతంగా జరిగాయి. ఈ 14 మ్యాచ్‌లలో రాజస్థాన్ రాయల్స్ అత్యంత విజయవంతమైన జట్టుగా, ముంబై ఇండియన్స్ అత్యంత విఫలమైన జట్టుగా నిలిచింది. ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ రాజస్థాన్ విజయం సాధించింది. ముంబై హ్యాట్రిక్ పరాజయాలను పూర్తి చేసుకుంది. ఐపీఎల్ 15వ మ్యాచ్ మంగళవారం (ఏప్రిల్ 2) రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్ జట్ల మధ్య జరగనుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం ఈ మ్యాచ్ కు ఆతిథ్యమివ్వనుంది. అయితే ఈ మ్యాచ్‌కు ముందు ఐపీఎల్ పై ఓ పెద్ద అప్‌డేట్ వచ్చింది. 17వ సీజన్ షెడ్యూల్ లో కొన్ని మార్పులు చేసినట్లు బీసీసీఐ అధికారికంగా ప్రకటించింది. మొత్తం 2 మ్యాచ్‌ల షెడ్యూల్‌ను బీసీసీఐ మార్చింది. కోల్‌కతా %జం% రాజస్థాన్ మధ్య మ్యాచ్ ఏప్రిల్ 17న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరగాల్సి ఉంది. మారిన షెడ్యూల్ ప్రకారం, ఇప్పుడు మ్యాచ్ ఒక రోజు ముందుగా ఏప్రిల్ 16న జరగనుంది. ఏప్రిల్ 17న నరేంద్ర మోడీ స్టేడియంలో గుజరాత్ - ఢిల్లీ మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. అయితే ఇప్పుడు ఈ మ్యాచ్ ఏప్రిల్ 16న జరగనుంది. ఈ విషయాన్ని ఐపీఎల్ ట్విట్టర్ ద్వారా తెలియజేసింది.ఇదిలా ఉంటే ఏప్రిల్ 17న శ్రీరామ నవమి. ఈ పండుగను దేశవ్యాప్తంగా ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. కోల్ కతాలో మరింత అట్టహాసంగా వేడుకలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మ్యాచ్ కు పోలీసులు భద్రత కల్పిస్తారా లేదా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. అలాగే దేశంలోని ఇతర ప్రాంతాల్లో లోక్‌సభ ఎన్నికల వాతావరణం ఉంటుంది. దీంతో మ్యాచ్‌ను వాయిదా వేయాలని బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి ఇప్పటికే ఆయా ఫ్రాంఛైజీలకు, బ్రాడ్ కాస్టర్లకు సమాచారం అందించింది.

ఎస్ఆర్‌హెచ్ మ్యాచ్‌కు ఎంఎస్ ధోనీ దూరం!

చెన్నై సూపర్ కింగ్స్, హైదరాబాద్ అభిమానులకు బ్యాడ్ న్యూస్. ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో శుక్రవారం సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే మ్యాచ్‌లో టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ బరిలోకి దిగడం అనుమానమే అని తెలుస్తోంది. ఆదివారం విశాఖలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ధోనీ నడవడానికి ఇబ్బంది పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలో భాగంగా ఎస్ఆర్‌హెచ్ మ్యాచ్‌కు మహీకి విశ్రాంతి ఇవ్వనున్నట్లు నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.ఐపీఎల్ 2023లో మోకాలి గాయంతో ఇబ్బందిపడిన ఎంఎస్ ధోనీ.. టోర్నీ అనంతరం శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఐపీఎల్ 2024కు కొన్ని నెలల ముందు ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. ఈ సీజన్లో తొలి రెండు మ్యాచ్‌ల్లో ఆడని ధోనీ.. ఢిల్లీపై చెలరేగాడు. ఈ క్రమంలోనే గాయం తిరగబెట్టినట్లుగా తెలుస్తోంది. ఒకవేళ విశ్రాంతి ఇవ్వకపోతే గాయం తీవ్రత ఎక్కువై లీగ్ మధ్యలో వైదొలగే అవకాశాలు ఉండడంతో.. ధోనీకి ఇప్పుడే విశ్రాంతి ఇవ్వాలని భావిస్తున్నారట. అయితే ఈవిషయంపై సీఎస్‌కే మేనేజ్మెంట్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

హార్దిక్ పాండ్యా ఖాతాలో చెత్త రికార్డ్

రాజస్థాన్ రాయల్స్‌పై ఓటమితో హార్దిక్ పాండ్యా చెత్త రికార్డ్ నమోదు చేశాడు. ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా వరుసగా మూడో మ్యాచ్‌లో ఓడిపోయిన తర్వాత, హార్దిక్ గతంలో హర్భజన్ సింగ్ పేరిట ఉన్న అవాంఛిత రికార్డును సమం చేశాడు. మార్చి 24న అహ్మదాబాద్‌లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై కెప్టెన్‌గా హార్దిక్ ఆరు పరుగుల తేడాతో ఓడిపోయాడు. మార్చి 27న హైదరాబాద్‌లో జరిగిన రెండో మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 31 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌పై విజయం సాధించింది. ఐపీఎల్ 2024 మ్యాచ్ సం. 2014లో ముంబై ఇండియన్స్ రాజస్థాన్ రాయల్స్‌తో తలపడింది. సొంతగడ్డపై జరిగిన తొలి మ్యాచ్‌లో ముంబై ఆరు వికెట్ల తేడాతో ఓడిపోయింది. దీంతో ఈ టోర్నీలో హార్దిక్ పాండ్యా జట్టు హ్యాట్రిక్ ఓటమి చవిచూసింది. ఈ ఓటమితో హార్దిక్ పాండ్యా చెత్త రికార్డును లిఖించాడు. ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా వరుసగా మూడో మ్యాచ్‌లో ఓడిపోయిన హార్దిక్.. గతంలో హర్భజన్ సింగ్ పేరిట ఉన్న అవాంఛిత రికార్డును సమం చేశాడు. 17 ఏళ్ల ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌కు తొలి మూడు మ్యాచ్‌ల్లో ఓడిన రెండో కెప్టెన్‌గా నిలిచాడు.మార్చి 24న అహ్మదాబాద్‌లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై కెప్టెన్‌గా హార్దిక్ ఆరు పరుగుల తేడాతో ఓడిపోయాడు. మార్చి 27న హైదరాబాద్‌లో జరిగిన రెండో మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 31 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌పై విజయం సాధించింది.అంతకుముందు 2008లో ప్రారంభమైన ఐపీఎల్‌లో హర్భజన్ సింగ్ మొదటి మూడు మ్యాచ్‌లలో ముంబై ఇండియన్స్‌కు నాయకత్వం వహించాడు. ఆ సమయంలో పై ఐదు వికెట్ల తేడాతో, చెన్నై సూపర్ కింగ్స్‌పై ఆరు పరుగులతో, పంజాబ్ కింగ్స్‌పై 66 పరుగుల తేడాతో ఓడిపోయింది.హర్భజన్ సింగ్ 2008లో ముంబై ఇండియన్స్‌కు మొదటి కెప్టెన్. ఆ తర్వాత ముంబై జట్టుకు షాన్ పొలాక్, సచిన్ టెండూల్కర్, డ్వేన్ బ్రావో, రికీ పాంటింగ్, రోహిత్ శర్మ, కీరన్ పొలార్డ్, సూర్యకుమార్ యాదవ్ నాయకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం హార్దిక్ కెప్టెన్‌గా ఉన్నాడు.సోమవారం జరిగిన మ్యాచ్‌లో ముంబై జట్టు 125 పరుగులు మాత్రమే చేయగలిగింది. లక్ష్యాన్ని ఛేదించిన రాజస్థాన్ తొలుత 48 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి క్రీజులో నిలిచిన రియాన్ పరాగ్ 39 బంతుల్లో అజేయంగా 54 పరుగులు చేసి రాజస్థాన్‌కు విజయాన్ని అందించాడు.

ప్రాంతీయ రవాణా శాఖలో ఎంవీఐ వసూళ్ల దందా

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):

ఖమ్మం ప్రాంతీయ రవాణా శాఖలో ఇటీవల ప్రభుత్వం పెద్ద ఎత్తున అధికారులను బదిలీ చేసింది. ఇందులో భాగంగా అశ్వరావుపేట లో పని చేస్తున్న మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఖమ్మానికి బదిలీపై వచ్చారు. గతంలో ఖమ్మంలో ఇద్దరు ఎంవీఐలు పనిచేసేవారు. గత నాలుగేళ్లుగా ఒక్క ఎం.వి.ఐ తోనే కార్యాలయం నడుస్తోంది. ఇటీవల అశ్వరావుపేట నుంచి బదిలీపై వచ్చిన కొత్త ఇన్స్పెక్టర్ వాహనదారులకు చుక్కలు చూపిస్తున్నాడు. వాహనాని కి సంబంధించిన వాహనానికి సంబంధించిన పేపర్లు వాహనానికి సంబం ధించిన డాక్యుమెంట్లు సక్రమంగా ఉన్నా, ఏదో ఒక కొర్రి పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. వాహన యజమానులను అగౌరవపరుస్తూ తాను ఒక అధికారిని అనే విషయాన్ని కూడా మర్చిపోయాడు. సిబ్బందితోను దురుసుగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. తనది ఖమ్మం నగరమేనని, తనకు పెద్ద స్థాయిలో పెద్ద స్థాయిలో రాజకీయ పరిచయాలు ఉన్నాయని చెబుతూ దందా సాగిస్తున్నాడు.

ఎం.వి.ఐ పై వచ్చిన ఆరోపణలకు సంబంధించి జనం సాక్షి ప్రతినిధి వివరణ కోరగా.. తాము ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు ఆదాయం సమకూరుస్తున్నా తమకు మాత్రం కార్యాలయంలో కనీస సదుపాయాలు కల్పించడం లేదన్నారు. రేకుల షెడ్డులో కుర్చీ కూడా సరిగా లేకుండా విధులు నిర్వహిస్తున్నానని చెప్పారు. తాను కూర్చున్న కుర్చీ సైతం సొంత డబ్బులతో కొనుగోలు చేసి ఇక్కడ కూర్చున్నానని చెప్పడం కోసమెరుపు.

జర్నలిస్టులు ప్రజాస్వామ్య విలువలు కాపాడాలి

- ఎన్నికలవేళ జరుగుతున్న అవినీతిని వెలికితీసేందుకు కృషి చేయాలి
- మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి

కాప్రా, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :

జర్నలిస్టులు ప్రజాస్వామ్య విలువలు కాపాడుతూ ఎన్నికల్లో జరుగుతున్న అవినీతిని వెలికితీసేందుకు కృషి చేయాలని మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూ-ఐజేయూ), మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ ఏ.ఎస్.రావు నగర్‌లోని "హెూమీ.జే. బాబా కమ్యూనిటీ హాలులో" ప్రజాస్వామ్యంలో ఎన్నికలు - ఓటు హక్కు" అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఆయనతో పాటు ఈ సదస్సుకు గౌరవ అతిథిగా తెలుగు రాష్ట్రాల ఎన్నికల నిఘా వేదిక కన్వీనర్ వి.వి.రావు, ఆత్మీయ అతిథిగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విరాహత్ అలీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోతె వెంకట్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రవీందర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డమీద బాలరాజు, దొంతుల వెంకట్రామ్ రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు, మేడ్చల్ జిల్లా జర్నలిస్టులు పాల్గొన్నారు. ప్రజా స్వామ్యానికి మూలమైన స్వేచ్ఛను ముందుకు తీసుకెళ్లేందుకు జర్నలిస్టుల చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. స్వాతంత్రం సిద్ధించి ఇన్ని సంవత్సరాలైనా ఎన్నికల కమిషన్ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిపే ప్రక్రియ లేకపోవడం దారుణమన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఇచ్చిన అమలు చేసిన హామీలు, యూటర్న్ తీసుకున్న అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేది జర్నలిస్టులు మాత్రమే అన్నారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. స్వతంత్ర భారత దేశంలో అమెరికా కంటే ముందే భారతదేశం ప్రజలకు ఓటు హక్కును కల్పించిందన్నారు. ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తున్నారని అన్నివర్గాల ప్రజల నుండి అభిప్రాయం వస్తుందన్నారు. ఈ సందర్భంగా కె. విరాహత్ అలీ మాట్లాడు తూ.. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమానికి ఆనాటి ఏపీయూడ బ్ల్యూజే ఈనాటి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) దశాబ్దాలుగా పోరాడుతుందని తెలిపారు. నేడు పుట్టగొడుగుల్లా జర్నలిస్టు సంఘాలు పుట్టుకొస్తున్నా జర్నలిస్టుల కోసం పోరాడే విశ్వసనీయ సంఘం టీయూ డబ్ల్యూజే (ఐజేయూ) మాత్రమేనన్నారు. జర్నలిస్టులకు, ఇళ్ల స్థలాలు, హెల్త్ ఇన్సూరెన్స్, అక్రిడిటేషన్ కార్డులు సాధించిన ఘనత టీయూడబ్ల్యూజే (ఐజేయూ)కు దక్కుతుందన్నారు.

ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జర్నలిస్టుల మీడియా డైరీని ఆవిష్కరించారు. నూతనంగా మీడియా అకాడమీ చైర్మన్‌గా భాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రెడ్డిని మేడ్చల్ జిల్లా జర్నలిస్టులు సత్కరించుకున్నారు. అనంతరం మేడ్చల్ జిల్లా జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లాకు చెందిన జర్నలిస్టులు పాల్గొన్నారు.

మోసం తెలిసాకనే ప్రశ్నిస్తున్నా..

- ఒకరిని ఒక్కసారే మోసగించగలరు
- ఎక్కడైనా చర్చకు రావడానికి నేను సిద్ధం
- మా ఆనన్నను చంపిన వారిని కాపాడడం దారుణం
- వైఎస్ వివేకా కూతురు సునీత వ్యాఖ్యలు

అమరావతి, ఏప్రిల్ 2 (జనంసాక్షి): ఎవరినైనా ఒకసారి మోసం చేయవచ్చని.. పదేపదే చేయలేరనే విషయాన్ని గ్రహించాలని మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీత నర్రెడ్డి అన్నారు. వైఎస్ షర్మిల, తాను ఎవరి ప్రభావంతోనో మాట్లాడుతున్నట్లు ఆరోపణలు చేస్తున్నారని సీఎం జగన్, వైకాపా నేతలను ఉద్దేశించి ఆవేదన వ్యక్తం చేశారు. వివేకా హత్య జరిగాక తనతో తోలుబొమ్మలాట ఆడుకున్నారని వ్యాఖ్యానించారు. గతంలో మిమ్మల్ని గుడ్డిగా నమ్మి చెప్పినట్లు చేయాల్సి వచ్చిందన్నారు. తప్పును గ్రహించానని.. దాన్ని సరిదిద్దుకునే సమయం వచ్చిందని చెప్పారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో సునీత మాట్లాడారు. ప్రజలంతా గ్రహిస్తున్నారని.. వాస్తవాలేంటో వారికి తెలుసన్నారు. హైదరాబాద్, కడపలో తాను అడిగిన ప్రశ్నలకు అన్నగా కాకపోయినా.. సీఎంగానైనా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జగన్‌కు సునీత మరికొన్ని ప్రశ్నలు సంధించారు. ఎమోషన్ మాటలతో ప్రతిసారీ అందర్నీ మోసం చేయలేరన్నారు. వివేకాను చంపిందెవరో దేవుడు, కడప జిల్లా ప్రజలకు తెలుసని అన్నారు. ఆ జిల్లా ప్రజలంటే అందులో మీరు కూడా ఒకరు కదా! అలాంటప్పుడు హత్య ఎవరు చేశారో.. ఎవరు చేయించారో మీకూ తెలిసినట్లే కదా! అది ఎందుకు బయటపెట్టడం లేదు. చెప్పాల్సిన బాధ్యత సీఎంగా మీపై ఉంది. అవినాష్‌రెడ్డిని ఎందుకు కాపాడుతున్నారో సమాధానం చెప్పాలి. ఈ కేసులో ఆయన ప్రమేయం గురించి తెలిస్తే.. ఇంకేమైనా బయటకు వస్తాయని భయపడుతున్నారా? అంతభయం దేనికి? నేరుగా మాట్లాడాలంటే చెప్పండి. నాకు అభ్యంతరం లేదు.. మీ సాక్షి ఛానల్‌కి వస్తా.. డిబేట్ చేద్దాం. నిజానిజాలు బయటకు వస్తాయి. ఎవరేం చెప్తున్నారో ప్రజలే అర్థం చేసుకుంటారు' అని సునీత వ్యాఖ్యానించారు. కడప ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయనున్న వైఎస్ షర్మిలకు సునీత అభినందనలు తెలిపారు. ఆమెను ఎంపీగా పోటీ చేయించాలని తన తండ్రి శాయశక్తులా ప్రయత్నించారని.. ఈ క్రమంలోనే హత్యకు గురయ్యారని చెప్పారు. 2012లో జగన్ జైలుకు వెళితే 15 ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ గెలిచేలా షర్మిల కృషి చేశారన్నారు. మరో ప్రజాప్రస్థానం పేరుతో పాదయాత్ర చేసినట్లు గుర్తుచేశారు. అంత కష్టపడి వైకాపాను నిలబెట్టిన తర్వాత తను ఇంకా పవర్‌ఫుల్ అవుతుందని భయపడి జగన్ ఆమెను పక్కన పెట్టారన్నారు. ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న షర్మిలకు మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు.

ప్రజా సమస్యల పరిష్కారమే నా లక్ష్యం..

- ఇచ్చిన ప్రతి హామీ అమలు పరుస్తా..
- పశ్చిమ ఎమ్మెల్యే నాయినీ..

వరంగల్, ఏప్రిల్ 2 (జనంసాక్షి):

నాపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తాను శాయసక్తుల కృషి చేస్తున్నట్లు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజక వర్గం ఐదవ డివిజన్ లోని దాసరి వాడ ప్రాంతంలో డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా మాటలు చెప్పడం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నదని తెలిపారు. నియోజకవర్గ సమస్యలను త్వరితగతిన తీర్చేందుకు కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎపిలో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా విడుదల

- కడప నుంచి షర్మిల పోటీ ఖాయం
- కాకినాడలో పల్లం రాజు..రాజండ్రిలో రుద్రరాజు
- బాపట్ల నుంచి మాజీ ఎంపి జెడి శీలం
- 5 పార్లమెంట్, 114 అసెంబ్లీ స్థానాల ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (జనంసాక్షి):

ఏపీలో 5 పార్లమెంటు, 114 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ ప్రకటించింది. లోక్‌సభ బరిలో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఉండనున్నారు. కడప పార్లమెంటు స్థానం నుంచి పోటీలో షర్మిల పోటీ చేస్తారు. కాకినాడ స్థానం నుంచి కేంద్ర మాజీ మంత్రి ఎంఎం పల్లం రాజు, రాజమండ్రి స్థానం నుంచి పిసిసి మాజీ చీఫ్ గిడుగు రుద్రరాజు, బాపట్ల స్థానం నుంచి కేంద్ర మాజీ మంత్రి జెడి శీలం, కర్నూలు నుంచి రాంపుల్లయ్య యాదవ్ అభ్యర్థిత్వాలు ఖరారయ్యాయి. అలాగే 114 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటించారు. వైసీపీ ఎమ్మెల్యేలు ఆర్థర్ నంది కొట్కూరు నుంచి..ఎలీజా చింతలపూడి నుంచి సిట్టింగ్ స్థానాల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేయనున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థుల్లో ఎక్కువ మంది కొత్త వారే ఉన్నారు. కాంగ్రెస్ పార్టీని అంటి పెట్టుకుని ఉన్న నేతలకు ప్రాధాన్యం ఇచ్చారు. కొన్ని చోట్ల ప్రముఖ నేతలు ఎవరైనా పోటీ చేయాడానికి ఆసక్తి చూపిస్తే వారికి అవకాశం కల్పించారు. కొత్తంగా 175స్థానాలకు గాను 114 నియోజక వర్గాలకు అభ్యర్థులను ఖరారు చేశారు. శక్తివంచన లేకుండా ప్రయత్నించే వారికే టిక్కెట్లు దక్కినట్లుగా తెలుస్తోంది. ఏపీలో కాంగ్రెస్ పార్టీ బలహీనపడిన తర్వాత ఆ పార్టీ పోటీ చేస్తుందా లేదా అన్నదానిపై పెద్దగా ఎవరు ఆసక్తి చూపించలేదు.కానీ ఈ సారి షర్మిల ఏపీ పీసీసీ చీఫ్ గా బాధ్యతలు తీసుకోవడంతో పాటు రాష్ట్రం మొత్తం విస్తృతంగా పర్యటించడంతో.. మంచి ఓటు బ్యాంక్ సాధిస్తుందన్న నమ్మకంతో కాంగ్రెస్ శ్రేణుల యాక్టివ్ అవుతున్నాయి. షర్మిల స్వయంగా లోక్‌సభకు పోటీ చేస్తున్నారు. పులివెందుల అసెంబ్లీ స్థానం నుంచి ఎవరు పోటీ చేస్తారన్న దానిపై స్పష్టత లేదు.

తొలి జాబితాలో పులివెందులకు ఎవరి పేరూ ఖరారు చేయలేదు. వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె లేకపోతే ఆమె తల్లి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది. కానీ ఇంత వరకు ఖరారు కాలేదు., వారు నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. వైఎస్ సునీత పోటీకి అంగీకరిస్తే ఆమె పోటీ చేసే అవకాశం ఉంది. అయితే తమ టార్గెట్ అవినాష్‌రెడ్డి అని.. ఆయనను ఓడించడమే లక్ష్యమని సునీతారెడ్డి ప్రకటించారు. ఈ క్రమంలో పులివెందులలో పోటీ చేస్తారా లేదా అన్నదానిపై స్పష్టతలేదు. అయితే లోక్ సభకు షర్మిల పోటీ చేస్తున్నందున.. పులివెందుల నుంచి కూడా వైఎస్ కుటుంబం నుంచ

నమ్మి ఓట్లేస్తే నట్టేట ముంచుతరా?

- రైతు భరోసా ఎకరాకు రూ.15 వేలు ఎందుకు ఇవ్వడం లేదు?
- రూ.2 లక్షల రుణమాఫీ ఎప్పుడు అమలు చేస్తారు?
- అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకునేదెన్నడు?
- కరీంనగర్ రైతు దీక్ష ప్రారంభంలో బండి సంజయ్ వ్యాఖ్యలు

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 02 (జనంసాక్షి) : కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ఓట్లేసిన రైతులను నట్టేట ముంచారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. వంద రోజుల్లో రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు ఎకరాకు రూ.15 వేలు ఇస్తానన్న హామీని ఎందుకు అమలు చేయడం లేదని రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు అమలు చేయలేదని, పంట నష్టపోయిన రైతులకు పరిహారంలో జాప్యమెందుకని నిలదీశారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ఎండగట్టడంతో రైతులకు భరోసా ఇచ్చేందుకే రైతు దీక్ష చేపట్టినట్లు చెప్పారు. మంగళవారం రోజు కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో రైతులతో కలిసి బండి సంజయ్ రైతు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, జిల్లా అధ్యక్షులు గంగడి క్రిష్ణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమాదేవి తదితరులతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నమ్మి ఓటేసి రైతులు మోసపోయారని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని చేతులెత్తేసిందని కోట్లాది రూపాయల ప్రకటనలతో 6 గ్యారంటీలను అమలు చేసినట్లుగా ప్రచారం చేశారన్నారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 వేలు ఎందుకు ఇవ్వడం లేదు?. రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు అమలు చేయడం లేదు?. వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామన్న హామీ ఏమైంది? అని వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనయ్ వెంటనే బోనస్ ప్రకటించండని తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లన్నీ ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సమగ్ర పంటల బీమా పథకాన్ని ఎందుకు తీసుకురాలేదు?, అకాల వర్షాలతో పంట నష్టపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని, చేతికందిన పంట నీళ్లపాలైందనానరు. సాగునీరు లేక పంట ఎండిపోయి రైతులు నష్టపోతున్నా ప్రభుత్వం ఎందుకు స్పందించలేదన్నారు. తక్షణమే ఎకరాకు రూ.10 వేల సాయం ప్రకటించిన ప్రభుత్వం ఇవ్వకుండా ఎందుకు జాప్యం చేస్తోందని రైతులు కష్టాల్లో ఉన్నారు, రూ.10 వేల సాయం సరిపోదని తక్షణమే ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాల్సిందే అని అట్లాగే రైతు భరోసా పేరుతో రైతులకు, కౌలు రైతులకు రూ.15 వేలు చెల్లించాల్సిందే అని రైతు కూలీలకు సైతం ఏటా రూ.12 వేల ఇవ్వాల్సిందే, కేంద్రం ఫసల్ బీమా యోజన పథకం అమలు చేయరని పంటల బీమాను అమలు చేయరు రైతులెలా బతకాలన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా తక్షణమే వడ్ల కొనుగోలు చేయాల్సిందేనని కాంగ్రెస్ మోసాలను ఎండగట్టి రైతులకు భరోసా కల్పించేందుకే రైతు దీక్ష చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, రైతులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

శామీర్‌పేట్, ఏప్రిల్ 2 (జనంసాక్షి) : గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలతో సీఎం రేవంత్ రెడ్డి గెలిచాడని బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంగళ వారం లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మేడ్చల్ నియోజకవర్గం లోని అలియాబాద్ ఎక్స్ రోడ్డులోని సీఎంఆర్ కాన్వెంషన్‌లో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యేమల్లారెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాబోయే ఎంపీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఈటెల, కాంగ్రెస్ అభ్యర్థి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. మోడి మల్కాజ్గిరి నియోజకవర్గంకు ఒక్క నయాపైసా పనికూడా చెయ్యలేదన్నారు. మల్కాజ్గిరి ఎంపీగా గెలిచినా రేవంత్ రెడ్డి ప్రజల సమస్యలను పట్టించుకోలేదని మండి పడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఎలక్షన్లో డమ్మీ అభ్యర్థి ని పెట్టిందని బి ఆర్ఎస్ కు బీజేపీకే పోటీ ఉంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు అయినా ఒక్క హామీని కూడ సరిగా నెరవేర్చలేదని గ్రామాలల్లో తిరిగితే నీలాదీయ్యాలని బి ఆర్ ఎస్ శ్రేణులకు పిలుపు నిచ్చారు.ఏ మొఖం పెట్టుకొని గ్రామాలల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుగుతారని హేళన చేశారు.బి ఆర్ ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను చూపించి ఓటు అడగాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన పొర పాట్లను పునరావృతం కాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. అనంతరం ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మల్లారెడ్డి లు మాట్లాడుతూ.. ఎంపీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీకీ సైనికులుగా కృషి చేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంబి పూర్ రాజు, రాష్ట్ర కార్యదర్శి జహంగీర్, నాయకులు భాస్కర్ యాదవ్, మధుకర్ రెడ్డి, సుదర్శన్,ప్రణిత, కావ్య,వెంకటేష్, జడ్పీటీసీ అనిత, ఎంపీపీ ఎల్లు భాయి, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి, మున్సిపల్ మేయర్లు, మున్సిపల్ చైర్మన్, కార్పొరేటర్లు, కౌన్సి లర్లు, ఎంపీపీ, జడ్పీటీసీలు, ఎంపీటీసీ లు, సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, తదితరులు పాల్గొన్నారు.

సదానందంకు ప్రతిభా పురస్కారం

(ప్రత్యేక ప్రతినిధి -జనంసాక్షి)

మందమర్రి కి చెందిన తెలంగాణ ఉద్యమం లో కీలక పాత్ర పోషించిన డాక్టర్ భీమనాదుని సదానందం కు శిఖర ఆర్ట్స్ ప్రతిభా పురస్కారం లభించింది. సదానందం సేవా కార్యక్రమాలు మందమర్రి నుంచి హైదరాబాద్ వరకు కొనసాగుతూనే ఉన్నాయి. పేదల పెన్నిధిగా ఆయనకు పేరు ఉన్నది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో సోమవారం రాత్రి జరిగిన ఒక కార్యక్రమంలో పురస్కారం, శాలువాతో సదానందంను సత్కరించారు. సదానందంకు సీనియర్ జర్నలిస్ట్ ఎండి. మునీర్ తదితరులు అభినందించారు. ఆపదలో ఉన్నవారికి తనున్నాననే భరోసా సదానందం అని మునీర్ పేర్కొన్నారు.

తరతరాలకు స్ఫూర్తి సర్వాయి పాపన్న

- బిసి వెల్ఫేర్ కమిషనర్ బాల మాయదేవి

హైదరాబాద్, ఏప్రిల్ 2 (జనంసాక్షి) : తెలంగాణ ప్రాంతంలో మొట్టమొదటి బహుజన చక్రవర్తి గా పేరుగాంచిన సర్వాయి పాపన్న కీర్తి ప్రతిష్టలు ప్రజల్లో చిరస్మరణీయమని బిసి సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయదేవి అన్నారు. బహుజన నాయకుడు అయినా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా మంగళవారం సంక్షేమ శాఖ భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ప్రజల నుంచి నాయకుడిగా ఎదిగిన సర్వాయి పాపన్న చరిత్ర ఎంతో గొప్పదని ఆమె కొనియాడారు. తెలంగాణ నాయకుడైన పాపన్న చరిత్ర దేశవిదేశాల్లో అక్షరీకరించారన్నారు. విక్టోరియా అండ్ ఆల్బర్ట్ మ్యూజియంలో సర్దార్ పాపన్న శాశ్వత శిలావిగ్రహం ఏర్పాటు చేయడం ఆయన ప్రజల కోసం చేసిన పోరాటానికి నిదర్శనమని ఆమె ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతిబా పూలే బిసి గురుకుల విద్యాలయాల సొసైటీ కార్యదర్శి బి. సైదులు, ఎఎఫ్ఎస్, ఎంబిసి సిఇవో అలోక్ కుమార్, బిసి సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ చంద్రశేఖర్, బిసి సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'తంబోలా' విజేతలకు బహుమతులు అందజేత

- రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త

హైదరాబాద్, ఏప్రిల్ 2 (జనంసాక్షి) : హైదరాబాద్‌లోని ముషీరాబాద్ వైశ్య హాస్టల్‌లో శ్రీ వాసవి మహిళా సంఘం చిక్కడపల్లి ఆధ్వర్యంలో తంబోలా' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జరిగిన పోటీల్లో, గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ శ్రీ ఉప్పల శ్రీనివాస్ గుప్త విచ్చేసి, పోటీలలో గెలుపొందిన వారికి ఫస్ట్ ప్రయిజ్,సెకండ్ ప్రయిజ్, థర్డ్ ప్రయిజ్ బహుమతులుగా అందజేశారు. పోటీల్లో పాల్గొన్న వారికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. తదనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా వారిని శాలువాతో సన్మానించడం జరిగింది తదనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వాసవి మహిళా సంఘం, చిక్కడపల్లి సభ్యుల సహాయ, సహకారాలతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని వారి సేవలు అభినందనియం అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీరామ్ విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గోలి మాలతి, కోశాధికారి ఎస్. వసంత మరియు కార్యవర్గ సభ్యులు, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల భూమిక కీలకం

- అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి

నర్సంపేట, ఏప్రిల్ 2 (జనంసాక్షి) : ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల భూమిక కీలకమని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి అన్నారు. మంగళవారం నర్సంపేట ఆర్డీఓ కృష్ణవేణి తొ కలసి నర్సంపేట బిట్స్ కళాశాలలో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లోని నర్సంపేట అసంబ్లీ సెగ్మెంట్ ప్రిసైడింగ్ (పి. ఓ),అసిస్టెంట్ ప్రిసైడింగ్ (ఏ.పి.ఓ)అధికారులకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోకసభ ఎన్నికలల్లో విధులు నిర్వహించే సిబ్బంది ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవాలని చెప్పారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల శిక్షణలో భాగంగా తొలి విడత ట్రైనింగ్ ను అందజేయడం జరుగుతుందని, బ్యాలెట్, కంట్రోలింగ్ యూనిట్, వి.వి ప్యాట్ ల అమరిక తదితర అంశాల గురించి అధికారులు సంపూర్ణ అవగాహన ఏర్పరచుకోవాలని, బాధ్యత యుతంగా, సమర్థవంతంగా విధులు నిర్వహించాలని, 2వ, 3వ దఫా లలో శిక్షణ నిర్వ నిర్వహిస్తామని అన్నారు. పీఓలకు సెక్టార్ ఆఫీసర్స్ పూర్తి సహకారం అందజేస్తారని తెలిపారు. ఎన్నికల లో విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు ఖచ్చితంగా వినియోగించుకోవాలని అన్నారు. తొలిరోజు పిఓలు, ఏపిఓలు శిక్షణ పొందారని, మరో 2 రోజులు శిక్షణ కొనసాగనున్నట్లు తెలిపారు.

ఖమ్మం బరికి బీఆర్ఎస్ గురి

- ఎంపీ అభ్యర్థి నామ గెలుపే లక్ష్యం

ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 2 (జనంసాక్షి) : ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలకు బీఆర్ఎస్ సిద్ధమైంది. సిట్టింగ్ ఎంపీ, బీఆర్ఎస్ లోక్‌సభ పక్షనేత నామ నాగేశ్వరరావు గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ ఎన్నికల రణక్షేత్రంలోకి అడుగుపెట్టింది. ఖమ్మం పార్లమెంటు పరిధిలో అన్ని రాజకీయ పార్టీలకన్నా ముందుగా తమ ఎంపీ నామ నాగేశ్వరరావు అని మాజీ సీఎం, తెలంగాణ ఉద్యమనేత కేసీఆర్ సుస్పష్టంగా ప్రకటించడంతో పాటు ఖమ్మం పార్లమెంటు బరిలో తమ గెలుపు గుర్రం నామ అని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే వచ్చే నెలలో జరుగనున్న పార్లమెంటు ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ ముందుకు సాగుతోంది. ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ నేతృత్వంలో ఇప్పటికే బీఆర్ఎస్ తన ఎన్నికల కార్యాచరణకు అడుగులు వేసింది. సెంటిమెంట్‌గా దేశానికి అన్నం పెట్టే అన్నదాతకు మద్దతుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీరు లేక పంటలు ఎండిపోయి దీనస్థితిలో ఉన్న కర్షకుల వద్దకు బీఆర్ఎస్ ప్రతినిధి బృందం తాతా మధు ఆధ్వర్యంలో సందర్శించింది. ప్రధానంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అన్నపూర్ణగా వెలుగొందాల్సిన పాలేరు రిజర్వాయర్ అడుగంటి పోయి రైతుల పంటలు ఎండిపోయి ఇబ్బందుల్లో ఉన్నవారిని కలుసుకున్నారు. రైతులను కలుసుకోవాలన్న సదాశయంతో ఆదివారం ఖమ్మం జిల్లాలోని పాలేరు రిజర్వాయర్ పరిధిలోని కూసుమంచి, నేలకొండపల్లి తదితర మండలాల్లో రైతుల పొలాలను పరిశీలించారు.

నామదే ఆల్‌టైం రికార్డు

ఇప్పటి వరకూ ఖమ్మం పార్లమెంటుకు 17 సార్లు జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ నామ నాగేశ్వరరావుదే అత్యుత్తమ విజయం. 2019 శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే లు ఉమ్మడి జిల్లాలో పదికి గాను తొమ్మిందింట ఓటమి చెందగా ఒక్క పువ్వాడ అజయ్‌కుమార్ మాత్రమే విజయం సాధించారు. అనంతరం బీఆర్ఎస్ ఎంపీగా బరిలో దిగిన నామ నాగేశ్వరావు ఏకంగా 1,68,062 ఓట్ల భారీ మెజారిటీతో తన సమీప ప్రత్యర్థి రేణుకా చౌదరిపై విజయం సాధించారు. అనంతరం యావత్ తెలంగాణలోని బీఆర్ఎస్ ఎంపీల ప్రతినిధిగా లోక్‌సభలో ఫ్లోర్ లీడర్‌గా పనిచేశారు.

ఐక్యంగా ముందుకు అడుగులు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ శ్రేణులు, ముఖ్యంగా కీలక నేతలు అంతా ఐక్యంగా పనిచేసి ఎంపీ నామ విజయం కోసం కృషిచేద్దామని అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే మంగళవారం అశ్వారావుపేటలో జరిగే ముఖ్యనేతల సమావేశంతో ఎంపీ ఎన్నికల కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. అదే రోజు సాయంత్రం చింతకాని మండలంలోని పొద్దుటూరు గ్రామంలోమండల స్థాయి బీఆర్ఎస్ ముఖ్యనేతల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశాలకు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, మాజీ ఎమ్మెల్యేలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, తదితర ముఖ్యనేతలు పాల్గొంటు న్నారు. పార్లమెంటులో సీనియర్ నాయకునిగా ముద్ర పడిన నామ నాగేశ్వరరావు గెలుపు అంత పెద్ద కష్టమేమీ కాదన్నట్టుగా బీఆర్ఎస్ భావిస్తోంది. ఎట్టి పరిస్థితుల్లోనూ నామ విజయమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తొలి ఓటు వేసిన నామదే విజయం అంటున్నారు.ప్రస్తుతం ఖమ్మం పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో పరిస్థితులను గుర్తుచేసుకుంటే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏడు నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్, దాని మిత్రపక్షమైన సీపీఐ గెలుచుకున్నాయి. కానీ గడిచిన ఎన్నికల్లోనూ ఎంపీ అభ్యర్థికి జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఓటమి చెంది ఉన్నప్పటికీ 2019లో నామ పార్లమెంటు చరిత్రలోనే అత్యధిక రికార్డు విజయాన్ని నమోదు చేసుకున్నారు. ముగ్గురు మంత్రులు తుమ్మల, పొంగులేటి, భట్టి విక్రమార్కకు దీటుగా బీఆర్ఎస్ తన ఎన్నికల కార్యాచరణను అమలు చేసేందుకు యుద్ధానికి సిద్ధం అవుతోంది.

రాష్ట్రంలో వచ్చిన మార్పుతో ప్రజలకు కష్టాలు

- నీళ్లు ఇవ్వకుండా పంటలు ఎండ బెట్టిన పాపం కాంగ్రెస్ ప్రభుత్వానిదే
- చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించుకుందాం
- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి

చేవెళ్ల, ఏప్రిల్ 2 (జనంసాక్షి) : ఆచరణ సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతలకు ప్రజలు కోరుకున్న మార్పును తేలేక పాలనను గాలికివదిలేసి కేసీఆర్ కుటుంబాన్ని బద్నాం చేయడమే ఏకైక లక్ష్యంగా పెట్టుకున్నారని మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. పదేళ్ల బీఆర్ ఎస్ పాలనలో సంతోషంగా ఉన్న రాష్ట్ర ప్రజలు 110 రోజుల కాంగ్రెస్ కష్టాల, కన్నీళ్ల పాలన మాకొద్దని.. మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి గా రావాలని కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనకు ఆదిలోనే ముకుతాడు వేసేందుకు పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎంపీ అభ్యర్థి కాసాని గెలుపు కోసం చేవెళ్లలో బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ బహిరంగ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ప్రజలకు సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఈ నెల 13వ తేదీన చేవెళ్లలో నిర్వహించే కేసిఆర్ బహిరంగ సభ కోసం మంగళవారం చేవెళ్లలోని ఫరా ఇంజనీరింగ్ కళాశాలలో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, ప్రకాష్ గౌడ్, అరికెపూడి గాంధీ, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర యువనేత పట్లోల్ల కార్తీక్ రెడ్డి తో కలిసి సబితా రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలతో చర్చించి ముందస్తు ఏర్పాట్లపై ముఖ్య నేతలకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణలో కేసీఆర్ ఆయాంలో రైతులకు 24 గంటలు కరెంటు ఇచ్చారని, ప్రస్తుత ప్రభుత్వం కరెంట్ ఏవిధంగా ఇస్తుందో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతి రైతన్నకు తెలుసునని చెప్పారు. వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య వస్తుందని, మేనేజ్ చేయడం రాక ప్రభుత్వంలో ఉన్నవాళ్లు పాలనను గాలికి వదిలేసి, కేసిఆర్ గురించి మాట్లాడడం తప్ప పాలన సక్రమంగా చేరడం లేదని మండిపడ్డారు.

పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఖాళీ

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

పాలకుర్తి, ఏప్రిల్ 2 (జనంసాక్షి) : పాలకుర్తి నియోజక వర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుచున్నామని, అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి భారీగా చేరుతున్నారని, పాలకుర్తి నియోజకవర్గం లో బిఆర్ఎస్ ఖాళీ అవుతుందని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని పాలకుర్తి, ముత్తారం, గుడికుంట తండా, కొండాపురం గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్ లు కమ్మగాని ఆంజనేయులు గౌడ్, మారం శ్రీనివాస్, లావుడియా మల్లు నాయక్, బానోతు మూర్తి, కూనూరు కృష్ణమూర్తిల ఆధ్వర్యంలో సుమారు 200 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, సమక్షంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ ఆధ్వర్యంలో హైదరాబాదులో గల గాంధీ భవన్ లో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ చేరికల కమిటీ రాష్ట్ర కన్వీనర్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి లు కలిసి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు మాట్లాడుతూ 2023 నవంబర్జ లో రిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో ప్రజలు పాలకుర్తి నియోజకవర్గం లో నియంత పాలనకు చరమగీతం పాడారని తెలిపారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105